

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 82, పేజీలు : 12 వెల : 8.00


**మూడు ప్రాంతాల్లో మోడీ సుడిగాలి పర్యటన**

**గుజరాత్‌లో ఆప్‌నేత యువరాజ్ సింగ్ అరెస్టు**

## రాష్ట్రంలోని గ్రామాలలో
# కొత్త సాంకేతిక విప్లవం

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతనిధి:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికి నూతన సాంకేతిక సమాచార వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.పట్టణ,నగర ప్రాంతాల్లో అంతర్జాలం ద్వారా లభించే సేవలన్నింటిని పూర్తి స్థాయిలో గ్రామాలకు తీసుకుని వస్తోంది.ఇందులో భాగంగానే డిజిటల్ లైబ్రరీ వ్యవస్థను బలోపేతం చేస్తోంది.వీటి ద్వారా పల్లెల్లోనే ఆధునిక సాంకేతిక సమాచార వ్యవస్థను అందుబాటులో తీసుకుని వస్తోంది.అంతర్జాతీయ స్థాయిలో ఎక్కడ ఏ పరిణామం చోటు చేసుకున్నా క్షణాల్లో గ్రామాలకు అందే దిశలో ఈ సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. ఇంతటి ప్రయోజనమున్న డిజిటల్ లైబ్రరీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సీఎంజగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఆధునిక పరిజ్ఞా ≫2



12,279 పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు
వాటిలో పూర్తిస్థాయిలో కంప్యూటర్లు, ప్రింటర్లు
నిర్విరామంగా ఇంటర్నెట్: సిఎం జగన్



శనివారం శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్తున్న పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్

## సింగపూర్ ఉపగ్రహాలతో నింగిలోకి
# పిఎస్‌ఎల్‌వి సి-55
### ఇక షార్ నుంచి వందలాది రాకెట్ ప్రయోగాలు: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి/ శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్‌ఎల్‌వి) సిరీస్‌లో మరో గ'ఘన' విజయాన్ని సొంతం చేసుకున్నారు. షార్‌లో తొలిసారి రెండుచోట్ల రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న ఈ రాకెట్ తొలి ప్రయత్నంలోనే విజయం సాధించింది. శ్రీహరికోటలో నూతనంగా పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) అనే అధునాతన భవన సౌకర్యం ఈ ప్రయోగం ద్వారా ఇస్రోకు అందుబాటులోకి వచ్చింది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ≫2

## ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం లేదు..
### ట్రస్టు అధికారులు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి వస్తున్న సమాచారంలో వాస్తవం లేదని ఆ ట్రస్టు అధికారులు ప్రకటించారు.ఆరోగ్యశ్రీ సేవలను మే1వ తేదినుంచి నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలిపివేస్తున్నట్లు ప్రసార,ప్రచురణ మాధ్యమాల్లో కీలకంగా వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు స్పందించింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రులకు ట్రస్ట్ రూ. 2000కోట్లు బకాయి పడలేదని వివరించింది. మే1 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే ప్రస్తక్తే లేదన్నారు.ఎప్పటి మాదిరిగానే ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆరోగ్యశ్రీ సేవలు యథాతథంగా కొనసాగుతాయన్నారు.అందువలన పేదలు,అరు ్హలైన వారు ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చునన్నారు. ఆసుపత్రిలోని ఆరోగ్యమిత్రాలను సంప్రదించి యథా విధంగా సేవలు పొందవలసిందిగా ఆరోగ్యశ్రీ ≫2



2లో

**ప్రముఖ సాహితీవేత్త**
## రవ్వా శ్రీహరి ఇక లేరు

### గోవిందుని దర్శన టిక్కెట్ల మార్ఫింగ్‌పై
# విజిలెన్స్ ప్రత్యేక దృష్టి!
**ఎమ్మెల్సీ గుట్టురట్టుతో మరికొందరిపై అభియోగాలు?**
**సంచలనం రేకెత్తిస్తున్న ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అక్రమాలు**



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో విఐపి బ్రేక్ దర్శనాలకు ప్రత్యేకతఉంది. ఈ విఐపి బ్రేక్‌లో భక్తులు ప్రోటో కాల్ బ్రేక్ దర్శనాలకు ఆనందనిలయంలో ఆలయంలోపల కులశేఖరపడి వరకు (స్వామివారి మూలవిరాట్టుకు కొంతదగ్గరగా)వెళ్ళి ప్రశాంతంగా దివ్య మంగళరూపాన్ని దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ రాములవారి ≫9

## త్వరలో డిఎస్సీ
# నోటిఫికేషన్



### ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు
### విధాన నిర్ణయం తీసుకొన్న సిఎం: మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నవారికి ఏపీ ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.విశాఖలో కార్యనిర్వాహక రాజధానిని ఏర్పాటు చేయాలన్నది తమ పాలసీ అన్నారు. ఈ విషయానికి కట్టుబడి ≫2

# ఘనంగా రంజాన్
### ఈద్గాల వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పల్లె నుంచి నగరం వరకు ఈద్‌గాల వద్ద ముస్లింసోదరులు సంప్రదాయ సిద్దంగా సాముహిక ప్రార్ధనలు (నమాజ్)నిర్వహించారు. ఇస్లాం సంప్రదాయక పద్దతుల్లో ≫2






శనివారం శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న వీక్షకులు

# షార్‌కు హ్యాట్రిక్

## మూడు నెలల్లో మూడు రకాల రాకెట్ ప్రయోగాలు

## అన్నింటిలోనూ కమర్షియల్ లాభాలు

## ఇక ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్ల ప్రయోగాలతో మరింత బిజీ

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటకు హ్యాట్రిక్ దక్కింది. ఈ ఏడాది ఇస్రో శాస్త్రవేత్తలకు అంతా కలిసొస్తోంది. వివిధ ప్రయోగాలు, పరిశోధనలు విజయవంతంగా చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ప్రయోగ విజయంతో మూడు నెలల్లో మూడు విజయాలను శాస్త్రవేత్తలు సొంతం చేసుకున్నారు. అవి కూడా విభిన్న రాకెట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఎస్ఎస్ఎల్వి డి-2 అనే ఫోటో భాయ్‌గా పిలిచే రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ నింగిలోకి చేర్చింది. ఆ తర్వాత మార్చి 25న బాహుబలిగా పేరుగాంచిన ఎల్వీఎం3 రాకెట్ 36 వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణిని కక్ష్యలోకి చేర్చింది. శనివారం ఏప్రిల్ 22న భారత శాస్త్రవేత్తల గుప్పిట్లోని తీసుకొచ్చిన పిఎస్ఎల్వి సిరీస్‌లో 57వ రాకెట్ పిఎస్ఎల్వి సి-55 ప్రయోగం విజయవంతమైంది. రెండు సింగపూర్ ఉపగ్రహాలతో పాటు నాలుగవ దశలో అమర్చిన ఏడు ఉపకరణాలతో ఈ రాకెట్ ఘనంగా గగనం వైపు దూసుకెళ్లింది. ఈ మూడు ప్రయోగాల విజయం తర్వాత ఇంకో సిరీస్‌లోని జిఎస్ఎల్వి రాకెట్‌ను వచ్చే నెలలోనే ప్రయోగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చి మనదేశంలోని ప్రయాణికులకు మార్గదర్శి కానున్నారు. ఇక గ్రహాల పరిశోధనలకు గగన యానానికి కూడా అన్నీ సిద్ధం చేశారు. శ్రీహరికోటకు దక్కుతున్న ఈ వరుస విజయాలతో ఇస్రోకు వాణిజ్య లాభాలే కాకుండా అంతర్జాతీయ కీర్తిప్రతిష్టలు దక్కుతున్నాయి. ఇప్పటికే పలు ప్రైవేటు స్టార్టప్‌లు మన శ్రీహరికోట నుంచి వారి రాకెట్లను ప్రయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. గతఏడాది ఒక రాకెట్ ఇదే విధంగా ఇక్కడి నుంచి విజయవంతంగా అంతరిక్షానికి దూసుకెళ్లింది. శనివారం శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ అనంతరం శాస్త్రవేత్తలు హుషారుగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ క్రిక్కిరిసిపోయింది. సందర్శకులు ఎండను సైతం లెక్కచేయకుండా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. శ్రీహరికోటకు మరిన్ని మంచిరోజులు వస్తాయని, భారీ ప్రయోగాలతో పాటు సరికొత్త ప్రాజెక్టులు మంజూరవుతాయని స్థానికులు కూడా నమ్ముతున్నారు. రాకెట్ ప్రయోగం కోసం ఎల్లప్పులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న శ్రీహరికోట, సమీప పల్లెలు, పట్టణాల ప్రజలు ఎర్రటి ఎండలోనూ ఈరాకెట్ ప్రయోగాన్ని వీక్షించి ప్రయోగ విజయం సంగతి తెలుసుకొని మురిసిపోయారు.

**పిఎస్ఎల్విలో నాలుగవ దశ ఏమైంది ?:** శనివారం మధ్యాహ్నం ప్రయోగించిన పిఎస్ఎల్వి సి-55 రాకెట్‌లోని నాలుగో దశ ఏమైంది అన్నది సాయంత్రం వరకు ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి రెండు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చిన అనంతరం రాకెట్‌లోని శీర్షభాగాన ఉన్న నాలుగవ దశ కూడా ముగుస్తుంది. అయితే ఈ సారి ఈ నాలుగో దశలో కీలక ఉపకరణాలను ఉంచి ప్రయోగించారు. అక్కడే ఉన్న రెండు సింగపూర్ ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరినప్పటికీ ఈ ఏడు ఉపకరణాలు మాత్రం నాలుగవ దశలోనే ఉండిపోయాయి. ఇటువంటి ప్రయోగాలు గత పదేళ్లలో పలుసార్లు జరిగాయి. నాలుగో దశతోనే ఉండి అవి పనిచేస్తాయి. ఈ సారి ఈ దశకు సోలార్ ప్యానళ్లు అమర్చడం వల్ల వాటి ద్వారా సౌరశక్తిని తీసుకొని ఎక్కువరోజులు ఉపకరణాలు పనిచేసే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. దీనికితోడు ఏడు ఉపకరణాలలో ప్రైవేటు వారి కీలకఉపకరణాలు కూడా ఇందులో ప్రవేశపెట్టారని, అవి సక్రమంగా పనిచేస్తే అంతరిక్షం నుంచి విలువైన సంకేతాలు భూకేంద్రాలకు అందుతాయని చెప్తున్నారు. ఇవి నాలుగో దశ నుంచి విడిచిపెట్టకపోవడం వల్ల ఆ ఉపకరణాలు ఏమయ్యాయన్న సందేహం పలువురిలో ఉంది. అవి అక్కడి నుంచే పనిచేస్తాయన్న నిజాన్ని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

# పిఎస్ఎల్వి సి-55

≫ ఉపగ్రహాలను పిఎస్ఎల్వి సి-55 రాకెట్ గురితప్పకుండా అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. శనివారం మిట్టమధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతున్న వేళ సరిగ్గా 2.20 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్) మొదటి ప్రయోగ వేదిక నుంచి నిప్పులు చెరుగుతూ ఈ రాకెట్ గగనతలానికి దూసుకెళ్లింది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లుగానే కౌంట్‌డౌన్ 19 నిమిషాల 51 సెకన్లకు సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. నాలుగు దశల ఈ రాకెట్ వడివడిగా గగన యానం చేసి తొలి ఉపగ్రహాన్ని విడిచిపెట్టడంతో అది కూడా 99.99 శాతం నిర్దేశిత కక్ష్యకు చేరడంతో శాస్త్రవేత్తలు ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్‌తో పాటు పలువురు మాజీ ఛైర్మన్లు, దేశంలోని వివిధ కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్ అధికారులు, సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. తొలి ఉపగ్రహం టెలియోస్-2 రాకెట్ నుంచి అంతరిక్షంలో విడిపోయిన దృశ్యాలు డిజిటల్ తెరలపై స్పష్టంగా కనిపించాయి. అనంతరం సరిగ్గా ఒక్క నిమిషంలోనే లూమ్‌లైట్-4 అనే ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. దీనితో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్లు కరచాలనాలు, కౌగిలింతలు ఉక్కిరి బిక్కిరి చేశాయి. పిఎస్ఎల్వి రాకెట్లు విజయవంతం కొత్త కాకపోయినప్పటికీ ఈసారి ఒక ప్రత్యేకతగా ఈ రాకెట్‌లోని దశలను అనుసంధానం చేసి గురితప్పకుండా రాకెట్ ప్రయాణించడం శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచింది. పిఎస్ఎల్వి సిరీస్‌లో 57వ ప్రయోగం కాగా, తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లడానికి రూపొందించే ఈ తరహా రాకెట్లలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా నిర్మించడం ఇది 16వ సారి. 44.4 మీటర్లు ఎత్తు, ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న ఈ ఉపగ్రహంలో నాలుగవ దశ అత్యంత కీలకంగా మారింది. ఈ దశలో భారత శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా ఏడు పేలోడ్లను అమర్చారు. ఇవి అంతరిక్షం నుంచి కొన్ని కీలక పరిశోధనలకు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే ప్రకటించారు. నాలుగో దశలో పైభాగాన సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఆ దశ లోపలున్న పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2ను ప్రయోగించారు. ఇలా చేయడం ఇస్రోకు ఇది మూడవసారి. గతంలో ఎక్విప్‌మెంట్ డేగా తీసే విధానం, అనంతరం పిఓఇఎంగా మారింది. ఈ ఏడు ఉపకరణాలు అంతరిక్షంలో పనిచేస్తున్నట్లు నాలుగవ దశలోనే ఇది ఇమిడి ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. వీటి పనితీరు గురించి మీడియా వారు ప్రశ్నించగా, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రత్యేకంగా స్పందించారు. అవి రోజుల పాటు గాని, నెలలపాటు గాని తమకు సేవలు అందించగలవని ఆయన చెప్పారు. ఒకవేళ ఆరునెలలు అవి పనిచేస్తే తాము మరింత సంతోషిస్తామని, మరిన్ని సేవలు అందుకుంటామని కూడా ఆయన అన్నారు. మొత్తంమీద ఈ ప్రయోగంలో రెండు కమర్షియల్ శాటిలైట్లతో పాటు ఏడు ఉపకరణాలు ప్రయోగించినట్లయింది. సింగపూర్ శాటిలైట్ టెలియోస్-2 బరువు 741 కిలోలు కాగా, లూమ్‌లైట్-4 ఉపగ్రహం బరువు 16 కిలోలుగా ఉంది. భూమికి 586 కిలోమీటర్ల ఎత్తులో రాకెట్ వీటిని విడిచిపెట్టింది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇది 5వ రాకెట్ ప్రయోగం కాగా, పిఎస్ఎల్వి రాకెట్ల ద్వారా పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించడం కూడా ఇది 5వ సారి. ఇప్పటికి 400కు పైగా వివిధ దేశాలకు చెందిన ఉపగ్రహాలను మన పిఎస్ఎల్వి రాకెట్లు అంతరిక్షంలోకి చేర్చి భారత్‌కు లాభాల పంట పండించాయి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగ అనంతరం మాట్లాడుతూ తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పిఎస్ఎల్వి రాకెట్ల నిర్మాణం అందుబాటులోకి వచ్చిన కారణంగా ఇకపై వందలాది రాకెట్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించుకునే అవకాశం లభించిందని ఇనుమడించిన ఉత్సాహంతో చెప్పారు. అందులో ఎక్కువగా కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# రవ్వా శ్రీహరి ఇక లేరు

**హైదరాబాద్ / నల్లగొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సాహితీవేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య రవ్వా శ్రీహరి అస్వస్థతతో శుక్రవారం రాత్రి కన్నుమూసారు. రవ్వా శ్రీహరి మృతి పట్ల పలువురు సాహితీవేత్తలు, రచయితలు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఆయన మరణం సంస్కృతాంధ్ర భాషలకు తీరనిలోటని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమా రులు ఉన్నారు. నల్గొండ జిల్లా వెల్వర్తి గ్రామంలో సెప్టెంబర్ 12, 1943లో జన్మించిన శ్రీహరి యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి సంస్కృత అధ్యయన కేంద్రంలో విద్య అభ్యసించారు. ఆయన హైదరాబాద్‌లోని సీతారాంబాగ్‌లో కల సంస్కృత కళాశాలలో డిఓఎల్. బిఓఎల్ వ్యారణం చదివారు. శరకోప రామానుజాచార్యులు, ఖండవల్లి నరసింహశాస్త్రి, అమ రవాది కృష్ణమాచార్యుల వద్ద మహాభాష్యాంతం వ్యాకరణం చదువుకున్నారు. బిఓఎల్ వ్యాకరణంలో పాసైన వెంటనే వివేకవర్ధిని కళాశాలలో తెలుగు పండితులుగాచేశాడు. క్రమంగా బిఏ,తెలుగు పం డిత శిక్షణ చేశాక, ఎం.ఏ తెలుగు సంస్కృతం చేసి ఆంధ్ర సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం చేసి,ఆంధ్రసారసత్వపరిషత్తులో లెక్చరర్‌గా 1967 లో పనిచేశారు. సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం, తెలుగూరెండూ బోధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో 1973లో ఉద్యోగంలో చేరడంతో ఆచార్యబిరుదురాజు రామరాజు సలహాతో తెలుగులో భాస్కర రామాయణం మీద పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టాపొందారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పదిహేడు సంవత్సరాలు బోధన, పరిశోధనల్ని నిర్వహించి శ్రీహరి ద్రావిడవిశ్వవిద్యాలయానికి 2002లో ఉపాధ్యక్షులుగా నియమితుడయ్యారు. 2011లో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణల విభాగానికి ఎడిటర్ ఇన్ ఇంచార్జిగా పనిచేశాడు. అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందారు.తెలుగులో అలబ్ధవాఙ్మయం, తెలంగాణ మాండలికాలు కావ్యప్రయోగాలు, నల్లగొండ జిల్లా ప్రజలభాష,వ్యాకరణ గ్రంథాలు, సిద్దాన్త కౌముది, అష్టాద్యాయీవ్యాఖ్యానం తదితర గ్రంథాలు రచించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 884148
2nd Prize Rs.7000/- 47982
3rd Prize Rs.3500/-
04037 12616 27854 40970 63636
65312 72020 80939 81334 96824
4th Prize Rs.200/-
1159 1943 2367 2532 3261 5128 6077
7521 9225 9307
5th Prize Rs.100/-
0484 0549 0700 0992 1011 2539 2952
2971 3238 7352
6th Prize Rs.50/-
0010 1055 1844 2907 4536 6020 8405
0019 1248 1895 2961 4611 6073 8408
0027 1303 2018 3056 4615 6625 8779
0133 1385 2100 3377 4711 6838 8815
0255 1421 2102 3378 4731 7098 8838
0377 1429 2238 3404 4966 7138 9025
0380 1490 2284 3453 5041 7242 9255
0470 1492 2286 3561 5045 7419 9514
0472 1515 2442 3593 5181 7535 9547
0514 1525 2480 3617 5614 7585 9858
0599 1593 2543 4015 5643 7588
0713 1630 2680 4247 5659 7868
0761 1697 2712 4252 5705 7919
0802 1741 2751 4292 5873 8002
0890 1807 2855 4337 5948 8024

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 435124
2nd Prize Rs.7000/- 75765
3rd Prize Rs.3500/-
12049 51349 58974 59924 61108
74079 81740 91955 94176 98756
4th Prize Rs.200/-
0369 2133 2491 2773 5636 5731 8730
9538 9583 9705
5th Prize Rs.100/-
1708 2521 4297 4594 4846 5200 5596
6977 7694 9347
6th Prize Rs.50/-
0106 1666 3203 4909 6182 8326 9226
0129 1761 3204 5122 6210 8406 9251
0196 1881 3243 5309 6305 8471 9441
0499 1909 3253 5382 6425 8592 9485
0544 2359 3339 5387 6466 8701 9507
0665 2383 3371 5432 6564 8707 9543
0736 2489 3449 5642 6621 8721 9556
0774 2711 3500 5817 7039 8728 9593
0779 2718 3594 5825 7210 8734 9603
1128 2771 3612 5902 7456 8768 9779
1198 2851 3780 5966 7615 8892
1217 2889 3859 5981 7641 8952
1239 2994 3990 6010 7749 8999
1261 3003 4275 6013 7922 9030
1533 3021 4557 6049 7970 9203

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 776836
2nd Prize Rs.7000/- 67541
3rd Prize Rs.3500/-
08379 10407 17424 18700 27918
39309 55234 66692 67048 95446
4th Prize Rs.200/-
0103 0357 1032 2672 3681 4387 4833
5215 7563 7686
5th Prize Rs.100/-
0086 0832 1555 2081 4617 5996 6519
7613 7970 8805
6th Prize Rs.50/-
0165 1921 3063 4881 6425 7264 8935
0209 2019 3199 4999 6606 7281 9063
0320 2095 3282 5063 6682 7503 9322
0363 2114 3395 5064 6715 7697 9487
0472 2294 3654 5202 6722 7886 9695
0538 2326 3750 5269 6738 7933 9714
0546 2413 3926 5270 6753 8034 9763
0571 2473 3934 5276 6817 8240 9808
1173 2493 3977 5581 6822 8259 9884
1380 2556 4050 5599 6837 8467 9936
1383 2703 4202 5679 6840 8494
1511 2809 4259 5735 6917 8537
1580 2879 4579 6133 6979 8562
1634 3013 4696 6140 7045 8637
1763 3046 4732 6289 7181 8823

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 528179
2nd Prize Rs.7000/- 46502
3rd Prize Rs.3500/-
02221 11944 16231 16312 18333
27756 38476 46125 78938 98216
4th Prize Rs.200/-
0784 1876 3187 4650 5210 6320 6597
6874 8155 9119
5th Prize Rs.100/-
1383 1984 4533 4841 5043 6403 7247
8351 8583 8661
6th Prize Rs.50/-
0083 1799 3299 4569 5856 7380 8911
0106 1860 3424 4613 5882 7571 8981
0114 1913 3579 4680 5908 7699 9242
0239 1948 3608 4781 6015 7783 9277
0334 1971 3677 4810 6189 7833 9670
0349 2235 3682 5032 6419 8153 9692
0411 2308 3739 5074 6447 8227 9731
0427 2421 3908 5196 6492 8454 9790
0507 2424 3924 5435 6495 8522 9812
0837 2565 4010 5488 6626 8652 9884
1009 2576 4147 5528 6897 8746
1333 2651 4304 5623 6909 8773
1428 2668 4363 5666 6976 8789
1626 3175 4399 5738 6983 8820
1683 3190 4463 5785 7038 8884

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 694985
2nd Prize Rs.7000/- 21909
3rd Prize Rs.3500/-
00516 14505 14606 16260 63044
65656 78498 81974 86686 89071
4th Prize Rs.200/-
0762 1053 2475 4117 4236 4966 5878
6248 9039 9447
5th Prize Rs.100/-
0084 0971 1777 2675 3919 6822 7306
7739 8003 8681
6th Prize Rs.50/-
0172 1955 3168 5019 6410 7523 8867
0204 1992 3217 5097 6429 7728 8975
0223 2024 3309 5125 6593 7900 8990
0269 2151 3383 5213 6642 7936 9087
0400 2188 3443 5235 6685 7997 9094
0533 2189 3559 5749 6746 8154 9096
0728 2431 3718 5874 6880 8165 9160
1071 2479 3852 5962 6953 8182 9691
1212 2544 3899 5971 7105 8221 9848
1281 2762 3917 6004 7115 8239 9850
1445 2965 4327 6033 7116 8247
1459 3006 4413 6281 7190 8294
1690 3052 4424 6288 7292 8333
1733 3157 4680 6346 7334 8494
1935 3163 5016 6407 7402 8862

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 133323
2nd Prize Rs.7000/- 44645
3rd Prize Rs.3500/-
05622 06147 18638 18699 34089
68444 78864 81437 81778 94365
4th Prize Rs.200/-
0010 1183 1399 1860 2015 2079 2191
4400 7846 9112
5th Prize Rs.100/-
1341 1590 2120 2319 3286 3591 6416
7321 7687 9704
6th Prize Rs.50/-
0017 0906 1919 3526 6103 7711 9085
0176 0931 1920 3831 6182 7724 9313
0224 0942 2023 3833 6239 7728 9707
0341 0988 2304 3876 6516 7788 9778
0361 1328 2537 4235 6536 7943 9787
0455 1397 2676 4377 6587 7949 9811
0558 1460 2680 4447 6696 8124 9828
0563 1528 2681 4601 6753 8240 9842
0575 1548 2852 4637 7056 8311 9929
0607 1628 3185 4713 7205 8609 9987
0662 1641 3209 5073 7258 8626
0747 1692 3215 5130 7539 8691
0819 1786 3380 5479 7543 8732
0872 1790 3434 5523 7602 8827
0895 1852 3514 5995 7693 9046

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 356558
2nd Prize Rs.7000/- 11021
3rd Prize Rs.3500/-
08374 17684 42095 53773 57539
58908 60054 66606 82454 82883
4th Prize Rs.200/-
0096 0127 1208 1622 3108 3528 5152
6770 7404 7432
5th Prize Rs.100/-
0797 1598 1891 2636 2786 3872 3975
5121 5228 8690
6th Prize Rs.50/-
0216 1326 3086 4914 6421 7528 9035
0349 1420 3164 4946 6462 7674 9309
0392 1501 3172 5018 6559 7750 9361
0403 1926 3192 5401 6589 7866 9493
0442 2061 3378 5487 6656 7887 9511
0453 2067 3443 5757 6695 8024 9646
0466 2093 3661 5796 6744 8061 9692
0474 2197 3711 5907 6961 8167 9735
0642 2219 3876 5974 7027 8216 9794
0703 2221 3891 6138 7047 8272 9853
0847 2496 4052 6161 7148 8385
0851 2654 4169 6261 7309 8423
1086 2743 4360 6372 7310 8629
1149 2913 4765 6406 7403 8793
1255 2935 4793 6407 7490 9030

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 538825
2nd Prize Rs.7000/- 83871
3rd Prize Rs.3500/-
04522 30453 44309 48798 57083
61748 74838 77756 85421 92007
4th Prize Rs.200/-
1865 2362 3438 5105 5651 5713 6916
7446 7512 9239
5th Prize Rs.100/-
0349 0403 1323 1693 2658 3119 3299
5620 8716 9923
6th Prize Rs.50/-
0006 1474 2765 4166 5311 6559 8391
0100 1525 2785 4218 5318 6655 8568
0243 1657 2803 4262 5396 6865 8918
0248 1740 2828 4330 5405 6946 8976
0317 1764 2912 4389 5504 7343 9074
0449 1936 2917 4394 5597 7492 9102
0457 2024 3008 4480 5673 7501 9131
0577 2135 3074 4521 5712 7785 9182
0578 2275 3153 4644 5714 7960 9342
0943 2289 3284 4705 5778 8139 9833
0948 2382 3294 4729 5868 8155
1107 2454 3500 4768 6169 8217
1149 2615 3512 5031 6335 8252
1267 2724 3671 5129 6466 8341
1328 2753 3898 5212 6484 8347

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 826313
2nd Prize Rs.7000/- 73720
3rd Prize Rs.3500/-
20389 21849 42602 43776 50108
68112 68983 79341 84065 99846
4th Prize Rs.200/-
0791 1683 2410 2431 5464 6439 7211
8735 9236 9962
5th Prize Rs.100/-
0181 0195 2692 3241 4385 4411 4693
6653 9245 9571
6th Prize Rs.50/-
0081 1525 3026 4331 6278 7664 9139
0102 1644 3111 4365 6432 7703 9159
0114 1753 3161 4666 6488 7806 9443
0308 1756 3189 4687 6756 7825 9536
0441 1802 3487 4816 6919 7835 9640
0487 1804 3501 4924 6925 7993 9681
0549 1826 3557 4973 7176 8106 9707
0552 2261 3733 5042 7190 8214 9722
0716 2472 3788 5292 7240 8217 9782
0981 2572 3802 5319 7288 8432 9890
1143 2580 3820 5427 7304 8724
1197 2631 4089 5753 7367 8756
1299 2709 4136 5898 7438 8794
1388 2728 4230 5967 7522 8884
1524 2920 4285 6082 7653 9024

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 335675
2nd Prize Rs.7000/- 47839
3rd Prize Rs.3500/-
05407 22607 26062 29144 35936
43931 50741 69034 77280 78972
4th Prize Rs.200/-
0166 0777 0853 1749 2783 4789 5512
5630 6379 7385
5th Prize Rs.100/-
1723 3489 4913 5059 6295 7116 8464
9068 9624 9810
6th Prize Rs.50/-
0056 1132 3202 4959 6139 7818 9166
0097 1139 3205 4970 6303 7868 9279
0133 1271 3316 5071 6381 8094 9542
0187 1312 3322 5111 6383 8129 9627
0264 1364 3492 5261 6979 8132 9700
0350 1954 3510 5389 7006 8162 9704
0518 2134 3592 5415 7016 8207 9746
0523 2307 3626 5462 7184 8424 9786
0544 2439 3682 5498 7193 8522 9924
0581 2475 3735 5506 7236 8603 9960
0610 2674 3736 5562 7326 8663
0864 2738 3935 5713 7488 8724
0876 3027 4220 5797 7515 8823
0917 3079 4510 5818 7531 8912
1098 3103 4956 6121 7674 9098

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 948645
2nd Prize Rs.7000/- 72300
3rd Prize Rs.3500/-
15504 26440 37617 37930 48138
59301 61234 72743 83625 94532
4th Prize Rs.200/-
0118 1847 2359 2608 2893 2960 3972
5785 5893 9805
5th Prize Rs.100/-
0263 0730 2776 3620 4264 5434 6039
6270 7293 9467
6th Prize Rs.50/-
0042 1670 3253 4684 6236 7811 9256
0171 1842 3466 4696 6335 7916 9304
0247 1898 3641 4774 6399 8063 9305
0306 2034 3697 4902 6447 8069 9399
0309 2152 3714 4976 6573 8123 9461
0328 2164 3860 5129 6582 8152 9714
0512 2256 3968 5178 6603 8159 9729
0599 2439 4077 5192 6655 8394 9799
0619 2605 4116 5378 6657 8723 9866
0773 2685 4152 5421 6689 8987 9918
0957 2998 4355 5651 6851 9028
0968 3032 4392 5854 6927 9067
1165 3033 4541 6062 6936 9137
1224 3148 4563 6072 7221 9201
1325 3174 4683 6235 7720 9211

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 725999
2nd Prize Rs.7000/- 93991
3rd Prize Rs.3500/-
14743 25109 25586 36603 47204
58368 69767 71711 82645 82966
4th Prize Rs.200/-
0380 1983 2889 3482 4173 4386 4826
5650 8168 9068
5th Prize Rs.100/-
0427 1433 2535 3717 4624 4673 6595
6983 7429 8013
6th Prize Rs.50/-
0076 1102 3341 5189 6234 7531 9180
0156 1128 3606 5240 6310 7648 9201
0245 1475 3772 5266 6355 7747 9285
0274 1596 3821 5349 6626 7937 9408
0287 1680 3849 5480 6669 7983 9478
0362 1889 4121 5500 6828 8094 9493
0394 2294 4236 5501 6909 8172 9781
0445 2312 4357 5539 7067 8174 9856
0550 2414 4358 5554 7108 8451 9918
0621 2482 4381 5569 7192 8584 9953
0647 2933 4395 5644 7207 8746
0728 3034 4586 5675 7330 8841
0812 3074 4628 5757 7343 8888
0923 3171 5131 6189 7411 9052
1023 3282 5147 6228 7419 9133



శనివారం న్యూఢిల్లీలో 4జి మొబైల్ టవర్స్‌పై మీడియాకు వివరిస్తున్న రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్

# కొత్త సాంకేతిక విప్లవం

≫ నాన్ని అను గుణంగా డిజిటల్ లైబ్రరీల్లో అన్ని సదుపాయాలు కల్పిం చాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందని సీఎం జగన్ ఎప్పటికప్పుడు పునరు ద్ఘాటిస్తున్నారు. గ్రామాల్లో అవసరమైన చోట్ల డిజిటల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు. వైఎస్సా ఆర్ డిజిట ల్ లైబ్రరీలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సమాచా రశాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి ఈ అంశంపై ఆయా సందర్భాల్లో సీఎం జగన్మోహనరెడ్డి అధికా రులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నామన్నారు. తొలివిడుతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని అందు బాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు డిజిటలక్ష లైబ్రరీల నిర్మాణ పనుల్లో పురోగతిని సీఎం అధికారులకు వివరించారు. ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టవిటీ పూర్తి కావొచ్చిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలి పారు. ఈ యేడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహన రెడ్డి ఆదేశించారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్కటాప్. యూపీఎస్, ఇంటరె ్నట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్, సిస్టం చెయిర్స్, ఫ్యాన్లు ,ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు,.. గ్రామాల్లో వర్క్ ఫ్ర ం హోం కాన్సెప్టలె భాగంగా ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల నుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు విలేజీ లైబ్రరీలు ఉపయోగపడాలన్నారు. వీటిని సక్ర మంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణం పూర్తయితే ఫేజ్-1లో కం ప్యూటర్, ప్రింటర్లు, కంప్యూటర్లు ఇతర పరికరాలతో కూడిన పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీలు అందు బాటులోకి వస్తాయన్నారు. అలా దశలవారిగా జూన్ నాటికి డిజిటల్ లైబ్రరీల నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ అన్‌ఇంటరెప్టెడ్(అవరోధాలులేని) బ్యాండ్ విడ్త్‌తో కూడిన ఇంటర్నెట్ (అంతర్జాల) సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు, గ్రామీణ ప్రాంతాలతో పాటుగా నగరాలు, పట్టణాల్లో డివిజన్, వార్డు స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టిందివిలేజీ డిజిటల్ లైబ్రరీకి బ్యాండ్ విడ్త్ ఇంటర్నెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన తాజా వస్తున్న టెక్నాలాజీని వినియోగించవచ్చునన్నారు. అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచనలు చేసారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. లైబ్రరీలు పూర్తయ్యే సమయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానరులతో పాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి డిజిటల్‌లైబ్రరీలో డెస్కటాప్ కంప్యూటర్ పరికరాలతోను, సిస్టం, ప్లాస్టిక్ చైర్లు. ఫ్యాన్లు, ట్యూబులైట్లు, ఐరన్ రాక్స్, పుస్తకాలు, మేగజైన్లు తప్పని సరి అంశంగా ఉండాలన్నారు. డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా గ్రామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతంశాలను ప్రజలకు చెరువకు తీసుకుని వెళ్తారు.. పల్లెల ప్రగతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాని ్న అర్హులకు కచ్చితంగా అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్న విషయాన్ని వివరిస్తారు.. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు, వాటి ఫలితాలు, లబ్ధి తదితరంశాలపై సీఎం జగన్ తీసుకుంటున్న శ్రద్ద తదితరంశాలలు ప్రజలకు వివరిస్తారు. ఇందుకు అనుగుణంగా. ఆయా విభాగాల వారిగా డిజిటల్ లైబ్రరీలకు సమాచార వ్యవస్థ ద్వారా అనుసంధానం చేస్తారు.. డిజిటల్ లైబ్రరీలకు తోడుగా గ్రామాల్లో ప్రతి ప్రభుత్వపాఠశాలల్లో డిజిటల్ తరగతులు స్థాయిని బట్టి అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి విద్యార్ధికి కంప్యూటర్ పరిజ్ఞానం, అంతర్జాల ప్రయోజనంపై అవగాహన కల్పిస్తారన్నారు. గ్రామాల్లో సాంకేతిక విప్లవం తీసుకుని వస్తున్నామని సీఎం జగన్ స్పష్టం చేసారు. డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ, అంతర్జాలం అందుబాటులోకి తీసుకుని రావడంతో గ్రామాలు అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామా లపైన అవగాహనను ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి పంచాయతీ పరిధిలోను డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అం దుబాటులో ఉంటుంది. సీఎం జగన్ ఆశించినట్లుగా గ్రామస్థాయి నుంచే విద్యార్థులు, నిరుద్యోగులు వైజ్ఞా నికంశాలపై అవగాహనకు వీలులభిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా డిజిటల్ లైబ్రరీ వ్యవస్దను అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

## వారం - వర్జ్యం

23-4-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
తదియ ఉ.08-04; రోహిణి రా.12-46
వర్జ్యం సా.04-26 ల 06-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

# ఘనంగా రంజాన్

≫ముస్లిము సోదరులు ప్రార్దన స్దలాలు. మసీదుల్లో పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. ప్రార్దనల అనంతరం ముస్లిం సోదరులకు ఇతర మతాల వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ అబ్దుల్ నశీర్ రంజాను పర్వదినం అందరికి సర్వశుభాలు కలుగజేయాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ సందర్భంగా ముస్లిమ్‌సోదరులకు అభినందనలు తెలిపారు. అల్లాహ్ రక్షణ, కరుణ, పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహిస్తూ. బీద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఉన్నదానిలో ఎంతో కొంత దాన ధర్మాలు చేస్తూ సేవా దృక్పదానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రంజాన్ సందర్భంగా ముస్లిములకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని పలు మసీదులు దగ్గర బీదసాదలకు రంజాన్ సందర్భంగా అన్న, వస్త్ర, వస్తుదానాలను నిర్వహించారు.

# త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్

≫ ఉంటామన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పోస్టులు ఎక్కడిక్కడ భర్తీ చేస్తామన్నారు. సంపన్నులకు మాత్రమే పరిమితమైన విద్యను పూర్వ ప్రాథమిక స్దాయి నుంచి ఉన్నత విద్య వరకు అందిస్తున్నామన్నారు. నాడు, నేడు కింద పాఠశాలలను అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దారు. సీఎం జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా 1998డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్దులకు ఉద్యోగాలను ఇచ్చారన్నారు. ఇక తాజాగా డీఎస్సీని కుడా నిర్వహిస్తామని స్పష్టం చేసారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీపై సమీక్షించినట్లు తెలిపారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాలలోని అంశాలను కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. విశాఖపట్టణం పరిపాలన రాజధానికి ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ విధానం అన్నారు. ఇందుకు ప్రజామోదం కుడా ఉందని, స్దానిక సంస్దల ఫలితాలు తెలిపాయన్నారు. చంద్రబాబు అమరావతిలో రాజధానిని కాపురం కోసం పెట్టాడా? అని ప్రశ్నించారు. అమరావతి రాజధాని అయితే చంద్రబాబు కాపురం హైదరాబాద్‌లో ఎందుకు పెట్టారన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో బాధ్యతారాహిత్యంగా కొందరు మాట్లాడారు. ఈ రోజు బిడ్డింగ్‌తో ఆ విషయం స్పష్టమైందన్నారు. మేము ఈ విషయంపై చాలా స్పష్టంగా మాట్లా డామన్నారు. స్టీల్‌ప్లాంట్ కేంద్రం ఆధీనంలోనే ఉండాలని చెప్తున్నామన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తానని కలలు కంటున్నాడన్నారు. అదిజరిగే పనికాదన్నారు. విద్యార్దులకు రాగి జావా నిలిపివేసామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం యథా తథంగా జరుగుతుందన్నారు. ఇప్పుడు ఒంటిపూట బడులు, పరీక్షలు జరుగు తున్నందున రాగిజావ బదులుగా టిక్కిలు ఇస్తున్నామన్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం కాగానే యథావిధిగా రాగిజావ ఇస్తామన్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం లేదు..

≫ ట్రస్టు అధికారులు ప్రకటించారు, ఆరోగ య్రశ్రీ పరిధిలో అన్ని సంక్లిష్టవ్యాధులకు ఉచితంగా సేవలు అందుతాయన్నారు, ఇందుకు సంబంధించి నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని ట్రస్టు ప్రకటించింది. క్యాన్సర్‌తో సహా అన్ని సంక్లిష్ట వ్యాధులకు అవసరాన్ని అనుసరించి అపరిమిత సేవలుంటాయని తెలిపింది. ఆరోగ్యశ్రీ సేవలు విషయంలో ఎవ్వరు ఎటువంటి అపోహాలు పెట్టుకోవాల్సి న పనిలేదన్నారు. ఆరోగ్యశ్రీసేవలను నిలిపివేస్తున్నట్లు నెట్‌వర్క్ ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యం ట్రస్టుకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని అధికారులు తెలిపారు. మీడియాను కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుద్రోవ పట్టించారని ట్రస్టు అభిప్రాయపడింది. ఆరోగ్యశ్రీసేవల విషయంలో ఆరోగ్య మిత్రలు అన్ని విధాలుగా సహకారం అందిస్తారని తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** కుటుంబ సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** పనివత్తిడి ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. చర్చలు వాయిదా.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగంలో ఒడిదుడుకులుంటాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. ఓర్పుతో ఉండండి.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** హోల్‌సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# చంద్రబాబు దళితజాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు దళితజాతి మొత్తానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని శాసనమండలి సభ్యుడు,వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ పూర్వపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొండి తోక అరుణ్‌కుమార్ డిమాండ్ చేసారు.దళితులను హింసించిన,అవమానపర్చిన దుర్మార్గుడైన నేత చంద్రబాబు అన్నారు.ఆయనకు దళితుల పేరు ఉచ్చరించే కనీస అర్హతలేదన్నారు.శనివారం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీలుగా పుట్టాలని ఎవ్వరైనాకోరుకుంటారా అంటూ వ్యాఖ్యానించిన కుసంస్కారి చంద్రబాబు అన్నారు.యర్రగొండపాలెంలో కావాలనే చంద్రబాబు ప్రజలను తన మాటలతో రెచ్చగొట్టారన్నారు. నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తాము శాంతియుతంగా ఆందోళన చేస్తే తమపై దాడి చేయించారన్నారు.చంద్రబాబు దళిత జాతిని అనేక విధాలుగా మోసం చేసారన్నారు.వివిధ రకాలు దళిత నేతలను అవమానపరిచారన్నారు. ఇప్పుడు సిగ్గులేకుండా దళితులపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నాడన్నారు. దళితులకు ఆయన చేసిన ప్రయోజనం ఏమిటో చెప్పాలన్నారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపికీ భారీగా సీట్లు వస్తాయని సర్వేలో తేలిందన్నారు.దీంతో చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలకు తెర తీసారన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు కనీస ఇంగితం సంస్కారం లేవన్నారు.ఆయన మాటలు అత్యంత దిగజారుడు తనానికి నిదర్శనంగా ఉన్నాయన్నారు.ఆయన ముఖ్యమంత్రిని ఉద్దేశించి మాట్లాడుతున్న అంశాలకు అత్యంత తీవ్రస్థాయిలో బదులిస్తామన్నారు.సీఎం జగన్ కుటుంబ సభ్యుల గురించి మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు.సీఎం జగన్ దెబ్బకు తండ్రి చంద్రబాబు,కొడుకు లోకేష్ రాష్ట్రంలో చెరోచోటా తిరగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కర్రలు,రాళ్ళతో దాడి చేసింది టీడీపీ నేతలేనన్నారు.ప్రజలందరూ చూస్తుండగానే టీడీపీ నేతలు దాడులు చేసారన్నారు. చంద్రబాబు దళితులకు క్షమాపణ చెప్పి ఎక్కడైనా తిరగొచ్చు అన్నారు. సురేష్ బాబు శాంతియుతంగా నిరసన చేస్తే రాళ్ళదాడి చేస్తారా ? అన్నారు.రాష్ట్రానికి పట్టిన శని చంద్రబాబు అంటూ ధ్వజమెత్తారు.వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు,ఆయన కుమారుడికి తీవ్ర పరాభవం తప్పదన్నారు.గెలిచే దమ్ములేదనే చంద్రబాబు,లోకేష్ చేరో పక్క దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు.చంద్రబాబు ప్రోత్సాహంతో టీడీపీ కిరాయి నాయకులు రెచ్చిపోయి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.ఆ పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి అడ్డు,అదుపులేకుండా వాగుతున్నాడన్నారు.అతని పళ్ళు రాలగొడతామన్నారు. పట్టాబి స్దాయి అత్యంత నికృష్టమైందన్నారు.అటువంటి నేతలతో చంద్రబాబు ఎన్ని తప్పుడు మాటలు మాట్లాడిస్తే ఆ స్దాయిలో బుద్దిచెబుతామన్నారు.పట్టాబి ఇక ఒళ్ళు దగ్గర పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయన్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ లక్ష్యం 175కి 175 అన్నారు.ప్రజలకు సీఎం జగన్ పట్ల అత్యంత విశ్వాసం ఉందన్నారు.ఆయనకు ప్రజలంటే అంత నమ్మకమన్నారు.



శనివారం మీడియతో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్



## 5న కపిలేశ్వర ఆలయంలో పత్రపుష్పయాగం

**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా తిరుపతిలో ఉన్న కపిలేశ్వరస్వామి ఆలయంలో మేనెల 5వతేదీ శుక్రవారం పత్రపుష్పయాగం నిర్వహించనున్నారు. ఈ యాగానికి ముందు 4వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ శాస్త్రోక్తంగా జరగనుంది. లోకక్షేమం కొరకు కపిలేశ్వరుని ఆలయంలో అర్చక పరిచారకులవల్ల,అధికారులు, అనధికారులు,భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. మే 5న ఉదయం 7.30 గంటల నుండి 9.30గంటల వరకు కపిలేశ్వరస్వామి,కామాక్షి అమ్మవారి ఉత్సవర్లకు కలశస్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరుకురసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. 5వతేదఈ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పత్రపుష్పయాగమహోత్సవం వేడుకగా నిర్వ హిస్తారు. చామంతి, గన్నేరు,మొగలి, సంపంగి,జాజి, రోజా,తామర, మల్లి, వృక్షి, కనకాంబరంలతో పాటు బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్రపుష్పయాగ మహోత్సవం నిర్వహిస్తారు.

# కొండపై నిబంధనలు హుష్!



## షాపింగ్‌కాంప్లెక్స్‌ప్రాంతంలో యధేచ్ఛగా ఆక్రమణలు నడచివెళ్లేందుకు భక్తుల ఇబ్బందులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించుకోవాలని...లైసెన్స్‌లో కేటాయించిన మేరకు నిర్ణీత స్థలంలోనే దుకాణాలు ఉండాలని....అతిక్రమిస్తే దుకాణాల లైసెన్స్‌లు రద్దుచేస్తామని టిటిడి రెవెన్యూ,పంచాయతి,విజిలెన్స్ విభాగాలు హెచ్చరించినా తిరుమలకొండపై వ్యాపారులు ఇవేమీ ఖాతరుచేయడంలేదు. దుకాణాల ముందు ఖాళీ స్థలాల్లో తమ ఇష్టమొచ్చినట్లు రకరకాల వస్తువులు ఉంచి నిర్భయంగా వ్యాపారాలు సాగిస్తామని, భక్తులు నడిచివెళ్ళే దారిలోనే ఇరువైపులా ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నా అడిగే వాడేలేకపోతున్నాడు.ఇదీ తిరుమలలోని ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, డిఎంబిరోడ్డు, టెలిఫోన్‌ఎక్స్చేంజి, కల్యాణకట్ట ప్రాంతాల్లో వ్యాపారులు తమకుకేటాయించిన స్థలాల్లో గాక ఎక్కువగా ముందుకు ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. తిరుమలకు వస్తున్న భక్తులు తమ యాత్రలో భాగంగా ఉన్నంతలో ఏదో ఒక వస్తువు గుర్తుగా కొనుగోలుచేయడానికి ఇష్టపడుతుంటారు. ఇలా భక్తులపై ఆధారపడి వ్యాపారాలు చేస్తున్న కొండపై దుకాణాలు వదలి బయట స్థలాన్ని ఆక్రమించుకుంటుండటంతో భక్తులు ఆలయం వద్దకు, కల్యాణకట్టకు, ప్రధాన ఆర్టీసి బస్టాండుకు నడచివెళ్ళాలన్నా ఇబ్బందిపడుతున్నారు. గతంలో మూడునెలల క్రిందట దుకాణాల ముందు స్థలాలను ఆక్రమించుకుని హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, టీ,పండ్ల దుకాణాల వ్యాపారాలు చేస్తున్న వారిపై టిటిడి రెవెన్యూపంచాయతి విభాగం, విజిలెన్స్ విభాగాలు సంయుక్తంగా మెరుపుదాడి చేశారు. ఈ దాడుల్లో ఆక్రమించుకుని ఉన్న వివిధ రకాల వస్తువులు, గ్యాస్‌సిలిండర్లు, స్టౌలు, ఫ్రిడ్జ్‌లు ,కుర్చీలు, టేబుళ్ళు వంటివాటిని సీజ్ చేశారు. ఈవస్తువులను తీసుకెళ్ళి రెవెన్యూ కార్యాలయం గోడౌన్‌లో ఉంచారు. శ్రీవారికానుక పేరుతో జరిమానా చెల్లించి తిరిగి వస్తువులను తెచ్చుకున్నారు. అప్పట్లోనే నియమిత స్థలంలో గాక నిబంధనలు అతిక్రమిస్తే దుకాణాల లైసెన్స్‌లు రద్దుచేస్తామని టిటిడి హెచ్చరించింది. అయితే మళ్ళీ కొంతకాలంగా పాతవిధానంలోనే దుకాణాల ముందు స్థలాలను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతం భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, వేసవిసెలవులు రావడంతో భక్తులు తిరుమలలో లేపాక్షి కూడలి, సిఆర్‌ఓ, ఆర్టీసి బస్టాండు ప్రాంతాలనుంచి కల్యాణకట్ట, ఆలయానికి చేరుకునేందుకు డిఎంబిరోడ్డు ప్రధానంగా మారింది. ఈ మార్గంలో ఇరువైపులా దుకాణాలు ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో రెండు అంతస్థులు కలిపి వెయ్యివరకు దుకాణాలు ఉన్నాయి.

గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న దుకాణాల వ్యాపారులు నిబంధనలకు విరుద్దంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు ఉన్నంతలో ఏదో ఒక వస్తువు కొనుగోలుచేసి గుర్తుగా తీసుకెళ్ళేందుకు సుముఖత చూపుతుంటారు. లోపల వ్యాపారాలు నడుపుకుంటే తమకు భక్తులు రావడంలేదని, బయటకు వచ్చి ఇలా చేసుకోవాల్సివస్తుందని వ్యాపారుల వాదన. నిబంధనలు అతిక్రమించి నడిచివెళ్ళే మార్గాలను ఆక్రమించుకున్న వ్యాపారులపై టిటిడి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే.



# 1నుంచి వెంకన్న ఆలయంలో సామవేద(కౌతమ) పారాయణం

**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కరోనా మహమ్మారి నుండి మానవాళిని రక్షించాలని దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్ధిస్తూ నిర్వహిస్తున్న పారాయణాల్లో భాగంగా మేనెల 1వతేదీ నుండి ఆలయంలో సామవేద(కౌతమ)పారాయణం జరగనుంది. ఆలయంలో జరుగుతున్న చతుర్వేద పారాయణయజ్ఞంలో భాగంగా జూన్ 30వ తేదీ వరకు ఈ పారాయణం జరుగుతుంది. ఒక్కో బృందంలో 13మంది లెక్కన మొత్తం ఆరుబృందాల్లో పండితులు పారాయణం చేస్తారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో ప్రతిరోజూ ఉదయం 9గంటలనుంచి 10గంటల వరకు పారాయణం చేస్తారు. 2020 ఏప్రిల్‌నుంచి ఆరంభమైన చతుర్వేదపారాయణంలో 2022 సెప్టెంబర్ 4నుండి 2023 జనవరి 31వరకు కృష్ణయజుర్వేద పారాయణం చేపట్టారు. ఫిబ్రవరి 1నుండి ఏప్రిల్ 31వరకు రుగ్వేదపారాయణం జరుగుతోంది.

## ఓటమి భయంతో జగన్‌రెడ్డిలో ఫ్రస్టేషన్

### చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్లదాడి జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం రాష్ట్రంలో ఎసిబి,జెసిబి,పిసిబి పాలన: యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ళదాడి జగన్‌రెడ్డి రౌడీ రాజకీయానికి పరాకాష్ట.చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాస్పందన చూసి జగన్‌రెడ్డిలో ఫ్రస్టేషన్ పెరిగిపోయి ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. యథా లీడర్ తథా క్యాడర్ అన్నట్లు జగన్‌రెడ్డినే ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు ఎంతకైనా బరితెగించి నీచ రాజకీయాలు చేస్తున్నారు.చంద్రబాబు పర్యటనలో దాడి జరిగే అవకాశం ఉంది, భద్రత పెంచమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు,పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపికి,ప్రకాశం జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వక లేఖలు రాసినా కూడా ఎందుకు పట్టించుకోలేదు అని నిలదీశారు. ప్రతిపక్షనేతకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై లేదా? ఒక జాతీయ పార్టీ అధ్యక్షునిపై దాడి చేస్తుంటే పోలీసులు చోద్యం చూడ్డమేంటి అని ప్రశ్నించారు.మంత్రి ఆదిమూలపు సురేష్ అర్ధనగ్న ప్రదర్శన చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుందన్నారు.జగన్‌రెడ్డి మెప్పుకోసం మరీ ఇంతలా దిగజారాలా? తాడేపల్లి ప్యాలెస్,ఐ ప్యాక్ చెప్పిన దానికల్లా తలూపుతున్న ఆదిమూలపు యావత్ దళితులకు తలవంపులు తెచ్చారని అన్నారు.నలుగురికీ మంచి,చెడు చెప్పాల్సిన మంత్రే నడిరోడ్డుపై బట్టలూడతీసుకొని రచ్చ చేయడం దేనికి సంకేతం? చెప్పాలన్నారు.మీ చదువు మీకు నేర్పింది ఇదేనా సురేష్ జగన్‌రెడ్డి పాలనలో నాలుగేళ్ళుగా దళితులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని ఆదిమూలపు..అదే దళితుల హక్కుల కోసం పోరాడుతున్న చంద్రబాబుపై విషం చిమ్మడం దుర్మార్గపు చర్య అన్నారు.జగన్‌రెడ్డి రౌడీ రాజకీయాలతో మమ్మల్ని భయపెట్టాలనుకుంటే అదే పగటి కలే అవుతుందని చెప్పారు.జగన్‌రెడ్డి కోడికత్తి డ్రామాలకు భయపడేవాళ్ళు ఇక్కడేవరూ లేరని..ప్రజాస్వామ్యంలో నియంతల ఆగడాలు సాగవు,జగన్‌రెడ్డిలా ఎగిరెగిరి పడిన ఎంతోమంది కాలగర్భంలో కలసిపోయారని చెప్పుకొచ్చారు.జగన్‌రెడ్డి అరాచకపాలనపై ప్రజలు కూడా ఆలోచన చేయాలి,చంద్రబాబు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.ప్రజల మద్దతుతో రాక్షసపాలనకు చరమగీతం పలుకుతాం అని యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో ప్రైవేటు సంస్థల ద్వారా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు

### ఏపీ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్



**విజయవాడ,ఏప్రిల్22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ సేవల్లో నూతనంగా పలు మార్పులు తీసుకుని వస్తున్నామని ఏపీ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,సీసీఎల్ఏ సాయిప్రసాద్ వెల్లడించారు.ప్రజలు కోరితే రిజిస్ట్రేషన్ పత్రాలను పోస్టుద్వారా పంపే సేవలను కుడా ప్రవేశపెడతామని తెలిపారు.ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలకు మరింత చేరువగా తీసుకుని వచ్చేందుకు వీలుగా నూతన విధానాలు ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.పాస్‌పోర్టు సేవా కేంద్రాలు మాదిరిగానే ప్రైవేటు సంస్థలు ఈ కేంద్రాలను నిర్వహిస్తాయని వివరించారు.సాయిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్స్‌కు ముందు నిర్వహించాల్సిన అన్ని సేవలు, రిజిస్ట్రేషన్ పత్రాలు సిద్ధం చేయడం ఈ కేంద్రాల్లో జరుగాయన్నారు.వీటితో పాటు ఎలక్ట్రానిక్ స్టాంపింగ్ కుడా పూర్తి చేసిన తరువాత వాటిని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపేవరకు సేవా కేంద్రాలు ప్రజలకు సేవలందిస్తాయన్నారు. రాష్ట్రంలోని 295 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను కొనసాగిస్తూనే సేవా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.వీటి ఏర్పాటుకు టెండర్లు పిలుస్తామని చెప్పారు.దీంతో ప్రస్తుతమున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల స్దాయి తగ్గించినట్లు కాదన్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను తొలిగించే ఆలోచన లేదన్నారు.ప్రజలు రిజిస్ట్రేషన్ కోసమే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్తే సరిపోతుందన్నారు.ప్రజలే నేరుగా స్టాంపు డ్యూటీ, రిజి స్ట్రేషన్ ఫీజులు చెల్లించే విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇ-సా ్టంపింగ్ విధానంలో ప్రజలే దస్తావేజులు తయారు చేసుకుని సులభతరంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం ఆవిష్కృతమైందన్నారు.ఈ విధానం సురక్షితమైందన్నారు.భద్రతతో పాటుగా సాంకేతిక సమస్యలు లేకుండా అందుబాటులో ఉంటుందన్నారు.వెబ్‌సైట్‌లో ఇ- స్టాంపింగ్ మొబైల్ యాప్ దా ్వరా ఇ- స్టాంపులు ఆన్‌లైన్‌లో ధృవీకరించుకోవచ్చునన్నారు. నగదు, చెక్కు,ఆన్‌లైన్,నెఫ్ట్,ఆర్టీజీఎస్, పీవోఎస్,యూపీఐ ద్వారా సులభ చెల్లింపులు చేయవచ్చు.ఎస్‌బిఐ.ఆప్కాబ్, యూనియన్ బ్యాంకులకు చెందిన ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, సీఎస్‌సీ కేంద్రాలు, స్టాంప్ అమ్మకందారులు,స్టాక్ హోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400కు పైగా కేంద్రాల వద్ద ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.మరో 1000కిపైగా కేంద్రాల వద్ద త్వరలో ఈసేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.ఇప్పుడు ఏపీలో క్రయవిక్రయాలు నిర్వహించే పౌరులందరు 1400కుపైగా ఎంపిక చేసిన కేంద్రాల వద్ద ఇ- స్టాంపింగ్ ద్వారా స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి సులభంగా స్టాంప్ డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలను చెల్లించవచ్చునన్నారు. స్టాంప్,రిజిస్ట్రేషన్ శాఖ సెంట్రల్ రికార్డు నిర్వహించే ఏజెన్సీ స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏపీ ప్రభుత్వం అందిస్తున్న మరొక ప్రజా హితమైన కార్యక్రమం అన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంపింగ్ వ్యవస్థలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలను తీసుకుందని తెలిపారు. ఏ రంగంలోనైనా అవినీ తిలేని పారదర్శక విధానాలు అమలు కావాలన్నదే ప్రభుత్వ దృఢ సంకల్ప మన్నారు.ఆ దిశలోనే రిజిస్ట్రేషన్స్, స్టాంపింగ్ రంగంలో వినూత్న విధా నాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.

## ఆచార్య రవ్వా శ్రీహరి మృతి పట్ల సిఎం జగన్ సంతాపం

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సాహితీవేత్త ఆచార్య రవ్వా శ్రీహరి మృతిపట్ల సీఎం జగన్ తీవ్ర సంతాపాన్ని తెలి పారు.ఆధునీక తెలుగు సాహిత్యచరిత్రలో సం ప్రదాయక రీతుల్లో రవ్వా చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలుగు, సంస్కృతభాషల్లో పండితుడైన రవ్వా శ్రీహరి మరణం తెలుగు వారికి తీరని లోటన్నారు. సాహితీవేత్తగా ,భాషా పరిశోధకునిగా ఆయన సాగించిన వ్యాసంగం మరువలేనిదన్నారు,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలు పుతూ సీఎంవో నుంచి సీఎం జగన్ ఒక ప్రకటన విడుదల చేసారు.రవ్వా శ్రీహరి అంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలియని భాషా, సాహిత్యవేత్తలు ఉం డరు.ఆయన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో పూర్వ విభాగాధి పతిగాను,ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపసంచాలకులుగా సని చేసారు. టీటీడీ లోను కొంత కాలం పనిచేసారు.తిరుమల తిరుపతి దేవస్దానం ప్రచురణల విభా గానికి సంపాదక బాధ్యతలు నిర్వహించారు.రవ్వా మృతికి ఏపీ అధికారభాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, తెలుగు,సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి.నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యద ర్శులు గుత్తికొండ సుబ్బారావు,డాక్టర్ జీవీ పూర్ణచంద్ సంతాపం ప్రకటించారు.



ఆచార్య రవ్వా శ్రీహరి(ఫైల్)

## సమస్యలు వింటూ.. పరిష్కారం చూపుతూ 'గడపగడపకు మన ప్రభుత్వం'

**పామూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా పామూరు మండలం మోపాడు పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ, మెయిన్ ప్రధాన వీధి, కొండారెడ్డిపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మహిళలు, హారతులు, పలు చోట్ల పూలజల్లులతో స్వాగతం పలుకుతూ టీటీడీ పాలకమండలి సభ్యులు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ టీమ్‌కు ఘన స్వాగతం లభించింది. ఇచ్చిన మాటను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన తెలిపారు. జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మోపాడు సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, పార్టీ సీనియర్ కల్లూరి రామిరెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, యువనేత చప్పిడి అజయ్, దొరబాబు, బొట్ట కృష్ణయ్య, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో మోపాడు పంచాయతీ పరిధిలో 10గంటల వరకు నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తెలుగుదేశం నాయకులు చేస్తున్న ఆరోపణలను మేము నమ్మవంటూ పలువురు ప్రజలు గడపగడపకు వచ్చిన నాయకులకు తేల్చి చెప్పారు. మా నమ్మకం జగనేనంటూ, మా కుటుంబాల్లో వెలుగులు నింపిన మా ఇంటి పెద్దదిక్కును తిరిగి గెలుపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని పలువురు వాగ్ధానం చేశారు. ప్రతి ఇంటికి వెళ్ళి వచ్చిన సంక్షేమ ఫలాలు, అందిన లబ్ధి గురించి వివరించారు. ప్రతి ఇంటికి అనేక పథకాలు అందడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామని పలువురు మహిళలు, వృద్దులు మహిళలు తెలిపారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రతి నెల 1వ తేదీ తెల్లవారు జామునే ఇంటి తలుపు తట్టి మరి పింఛన్ అందచేయడం తాము ఎలా మరచిపోతామని తెలిపారు. దళితులను, అట్టడుగు వర్గాలనుమోసం చేసిన 40 ఇండస్ట్రీ చంద్రబాబుకు ఏ మద్దతిస్తామని వారు బహిరంగంగా తేల్చారు. ప్రతి ఒక్కరికి సమసమానత్వమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైఎస్సార్‌సీపీని తిరిగి నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ శ్రేణులు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మరో 20 ఏళ్ల పాటు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి మంజూరైన రూ.20లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈనాడు ఇంటి ముందుకే వైద్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వంగా వైసీపీని కొనియాడారు. నిత్యం ప్రజాసంక్షేమం తప్ప వేరే ధ్యాస లేని ఇటువంటి ప్రభుత్వాన్ని తిరిగి నిలబెట్టుకోవాల్సిన అవసరంఉందని అన్నారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మాజీముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తాడో లేదో తేల్చి చెప్పాలని ఆయన కోరారు. అధికార దాహంతో తమ అనుయులు అయిన విషప్రచారాలు ప్రజల్లోకితీసుకెళ్లే ఛానెళ్లు, పత్రికలను ప్రజలు విశ్వసించరని బుర్రా తెలిపారు.రాష్ట్ర ప్రగతి ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి సాధించిన నాడే కనిపిస్తుందని, దానికి ఒక్కజగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరినప్పటికి ప్రజలకు ఇచ్చిన మాటను నిల బెట్టుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చిజాబ్ క్యాలెండర్‌ను ఖచ్చితంగా అమలుచేసి ప్రజల ముఖ్యమంత్రిగా జగన్ నిలిచిపోతారని అన్నారు. జనం గుండెల్లో జగన్‌చిరస్థాయిగా నిలిచిపోతున్నందున వారిని సుదీర్ఘ కాలంపాటు ముఖ్యమంత్రిగా చేసుకొని, 2024లో తనను ఎమ్మెల్యేగా గెలుపించుకుంటే కనిగిరి అభివృద్దే ధ్యేయంగా కృష చేస్తానని బుర్రా తెలిపారు.



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధు సూదన్‌యాదవ్

## మైనారిటీ ముస్లింలను అన్ని విధాల ఆదుకునేది జగనన్న ప్రభుత్వమే!

### అయ్యలనాడు చెరువులో షాదిమహల్‌ను రూ.40లక్షలతో నిర్మిస్తా!

#### రంజాన్ రోజు ఎంఎల్‌ఏ వరాలజల్లు


**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని మైనారిటి ముస్లింలతో తనకు ఎడతెగని స్నేహబంధం ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శనివారం ఇక్కడ మూడు చోట్ల ఈదుల్ ఫితర్ ప్రార్థనలు జరుపుకున్నారు. ఈసందర్భంగా హాజరైన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వరాల జల్లులు కురిపించారు. ఇక్కడ షాదిమహల్ మొదటి అంతస్తును 'ఎసి' గదిని నిర్మించి ఇస్తామన్నారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నాను. మీలో ఒక్కడిగా ఉన్నాను. మీసమస్యలను నా సమస్యగా తీర్చగలనన్నారు. రంజాన్ మాసంలో మైనారిటి ముస్లిం మహిళలకు ఇఫ్తార్ విందు అందిస్తున్నామని వివరించారు.ఈసందర్భంగా ఎంఎల్‌ఏను మసీదు కమిటి అధ్యక్షుడు అక్రం సాహెబ్ దుశ్శాలువతో సత్కరించారు. ముఫ్తినయిం సాహెబ్ ఆశీర్వదించారు.కాగా మైనారిటినాయకుడు గోరా,బాబు తదితరులు ఎంఎల్‌ఏను సత్కరించారు. శ్రీకాళహస్తిలోని అయ్యలనాడు చెరువు వద్ద ఉన్న ఈద్‌గాహాలో రూ.40లక్షలతో కొత్తగా షాదిమహల్‌ను నిర్మించి ఇస్తామన్నారు.ఈ మేరకు రూ.2లక్షలు నగదును మసీదు కమిటి అధ్యక్షుడు ఆబీద్‌కు అందించారు.రంజాన్ పర్వదినాన విరాళం అందించిన ఎంఎల్‌ఏ పెద్ద మనసును గురించి మత పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్ సారధ్యంలో అభినందించారు.ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డితోపాటు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్‌బాషా, పిండిమిల్లు ఖాదర్‌బాషా,ఆర్‌కె భాయ్, ఎంఐఎం అన్వర్‌హుసేన్, మసీదు కమిటి అధ్యక్షుడు అబీద్, పఠాన్ ఫరీద్‌ఖాన్,ఫజల్,అమీర్, నిశారహమద్, బషీర్,జిమ్ కరీముల్లా మరియు ఈద్ గాహ్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రంలో శనివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ నమాజును ఆచరించారు. ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తి నయిం సాహెబ్ రంజాన్ ప్రాధాన్యతను వివరిస్తూ,అల్లాహ్ మనకు ఇచ్చిన మహోన్నత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.మనం నెల రోజుల పాటు ఆచరించిన ఉపవాస దీక్షలకు,చదివిన తరావీహ్ నమాజులకు సంబంధించి రంజాన్ పర్వదినాన అల్లాహ్ ప్రతిఫలం ఇచ్చేరోజు అయితే మనం జనం మెప్పుకోసం,జనం చూడటం కోసం ప్రార్థిస్తున్నాము తప్ప అల్లాహ్‌నుంచి వరాలు పొందటానికి ప్రయత్నించటం లేదన్నారు. మనం ఇక్కడి లాభాలనే పరిగణలోకి తీసుకుంటున్నాము తప్ప పరలోక ఫలితాల గురించి పట్టించుకోవటం లేదన్నారు.ఈ సందర్భంగా ఆయన ఫజాయిల్ ఆమాల్‌కు సంబంధించి వివరిస్తూ నేడు మనం కన్నీరు మున్నీరుగా అల్లాహ్ వద్ద మన తప్పిదాలను,తప్పులను క్షమించమని కోరితే దయాళువు కరుణించి క్షమించే పవిత్ర రోజు రంజాన్ అన్నారు. శనివారం మూడు చోట్ల ఈదుల్ ఫితర్ ప్రార్థనలు జరిపారు.రాజీవ్‌నగర్‌లో మౌలానా మహబూబ్‌బాషాసాహెబ్, ఈదుల గుంటలో ముఫ్తినయింసాహెబ్, అయ్యల నాడుచెరువులో హాఫీజే ఖుర్ అన్ ఈదుల్ ఫితర్ ప్రార్థనలు జరిపారు. కాగా అయ్యల నాడు చెరువులో షాదిమహల్ నిర్మాణానికి రూ.40లక్షలతో చేపట్టగలమని అడ్వాన్సుగా రూ.2లక్షల రూపాయలను మసీదునిర్వాహకులు అధ్యక్షుడు ఆబీద్‌కు నగదు రూపంలో అందించారు.మూడేళ్ళపాటు కరోనా భయంతో పరిమితంగా హాజరైన భక్తులు శనివారం భారీసంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల నుంచికూడా భక్తులు హాజరై ప్రార్థనలు జరిపారు.ఎంఎల్‌ఏతో పాటు మైనారిటి నాయకులు గోరా, సిరాజ్ తదితరులుండగా సుధీర్‌రెడ్డితో పాటు షాకిర్ అలి,ఖాదర్‌బాషా, జీలాని తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కాన్వాయిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఎస్‌పికి ఫిర్యాదు చేసిన ఉమ్మడి ప్రకాశం ఎమ్మెల్యేలు, టిడిపి నేతలు**

**అద్దంకి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** యర్రగొండపాలెంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సం దర్భంగా చంద్రబాబు నాయుడు కాన్వాయిపై వైసిపి రౌడి మూకలు దాడిని ఖండిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకాశంజిల్లా ఎస్‌పి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేసారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో గొట్టిపాటి రవికుమార్, దామచర్ల జనార్ధన్, డివివి స్వామి, దివి శివ రాం, ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, తది తరులు వున్నారు.



అయ్యలనాడు చెరువు ఈద్‌గాహ్ వద్ద షాదిమహల్‌కు రూ.2లక్షలు నగదు అందిస్తున్న ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన రెడ్డి

దేశంలో విచిత్ర వాతావరణం నెలకొంది. ఓ వైపు మండిపోతున్న ఎండలు, వేడిగాలులు, మరోవైపు విపరీతమైన మంచు కురుస్తుండడం, ఇంకోవైపు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులతో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. సాధారణం కంటే మించి 45 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్,ఒడిశా,సిక్కిం,జార్ఖండ్, పంజాబ్, హరియాణా,ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలుక్రమేపీ పెరిగిఎండలు ఠారెత్తిస్తున్నాయి. ప్రజలు 10గంటలకు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు.ఉష్ణోగ్రతల్లో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి.వడదెబ్బకు పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.కానీ ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన మంచుకురుస్తోంది. బద్రీనాథ్ ఆలయ పరిసరాలన్నీ మంచుతో కప్పబడ్డాయి.బద్రీనాథ్ దేవాలయం దగ్గరమంచు దుప్పటివిపరుచుకుంది.ఇక్కడ ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీలసెల్సియస్‌కు పడిపోవడం విశేషం.అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పగలువిపరీతమైన ఎండలు కాస్తుండగా, సాయంత్రం అయ్యేసరికి మబ్బులు పట్టి అకాలవర్షాలు కురుస్తున్నాయి.ఇటువంటి విభిన్నమైనవాతావరణ పరిస్థితులమధ్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.దక్షిణభారతంలోనిఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో భానుడిప్రతాపం కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలోవరుసగా సాధారణంకంటే కనీసం5డిగ్రీలు ఎక్కువగాఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఇది ఇలాఉండగా, తూర్పు, వాయువ్య భారతదేశంలో వచ్చే నాలుగురోజుల్లోన వడగాలులు వీచేఅవకాశాలున్నట్లు వాతావరణ విభాగం ప్రకటించింది.భారత్‌లో ఈనెల చివరివారం, మే,జూన్ నెలల్లో ఎండలు తీవ్ర స్థాయిలో ఉండనున్నాయి.పోనుపోను వడగాల్పులు ఎక్కువరోజులు విరుచుకుపడతాయని, దానివల్ల నగరాలు ఉష్ణద్వీపాలుగా మారనున్నాయని వాతావరణశాఖ ప్రకటించింది.

# వచ్చే రోజుల్లో తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

పసిఫిక్ మహాసముద్రంలో లానినా ప్రభావం తగ్గి ఎల్‌నినో మొదలుకావడంతో ఈ ఏడాది వేసవి ప్రతాపం మరింత తీవ్రం కానుంది. తూర్పు, మధ్య రాష్ట్రాల్లో అధిక వేడిగాలులు రోజులు ఎక్కువగా ఉంటాయి. ఇందువల్ల అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ స్పష్టం చేసింది. దక్షిణ,వాయువ్య,ఉత్తర, తూర్పు భారత్‌ల్లో నూ సాధారణ స్థాయిని మించి ఉష్ణోగ్రతలు రికార్డుకానున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటికే అగ్నిగుండాల్ని తలపిస్తున్నాయి. గత 122 సంవత్సరాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన నెలగా ఈ ఏడాది నిలిచింది. 2030నాటికి దేశంలో 16 కోట్ల నుండి 20కోట్ల మంది ప్రజలు ఏటా అధిక వేడిగాలులబారిన పడతారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడిస్తోంది.దేశవ్యాప్తంగా 1990నుండి 2023 ఈనెల మొదటివారం నాటికి దాదాపు 30వేల మంది వడగాల్పుల కారణంగా మృత్యువాత పడ్డారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరిగింది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 40నుండి 45 డిగ్రీల వరకు రికార్డవుతున్నాయి. దీంతో మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వారం రోజుల పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవ్రతతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. పశ్చిమ బెంగాల్ బీహార్ రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు వేడి గాలులు వీయనున్నాయి. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర తదితర ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను వారం రోజుల పాటు మూతవేశారు. ఢిల్లీలోనూ హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. వాతావరణ శాఖ ప్రకారం ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కనీసం ఐదారు డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40.6డిగ్రీలుగా నమోదవుతోంది.పంజాబ్, హర్యానాలో కూడా వేడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. హర్యానాలో 41.5 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి గాలులు వీస్తున్నాయి. రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చండీఘడ్‌లో వేడితీవ్రత అత్యధికంగా 40 డిగ్రీలు రికార్డవుతోంది. రాజస్థాన్‌లోని చురులో అత్యధికంగా 42.2 డిగ్రీలు, బన్స్వారాలో 42.1 డిగ్రీలు, కరౌలీలో 41.4డిగ్రీలు, అల్వార్‌లో 41.9డిగ్రీలు,కోటాలో 41.3 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి.మరోపక్క హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. మంచు వర్షాలు, శీతల గాలులు వీస్తున్నాయి. చమోలి జిల్లాలోని బద్రీనాథ్‌లో మంచు భారీగా కురుస్తోంది.



దీంతో ఆయా ప్రాంతాలన్నీ గడ్డకట్టిపోతున్నాయి. చమోలి జిల్లాతోపాటు, జోషిమట్‌లోని ఎత్తైన పర్వతశ్రేణులు, బద్రీనాథ్ ఆలయ ప్రాంతాలు మంచు దుప్పటితో కప్పబడ్డాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పర్వతశిఖరాల్లోనూ మంచు విపరీతంగా కురుస్తోంది.అయితే దిగువప్రాంతాల్లో అడపాదడపా కురుస్తున్న వర్షాలు రాబోయే చార్‌ధామ్ యాత్ర సన్నాహాలకు అడ్డంకిగా మారాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాలున్న చమోలి, రుద్ర ప్రయాగ్ జిల్లాల్లో మంచుగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఈ నెల 25న భక్తుల కోసం తెరుచుకోనున్న ట్రెక్ మార్గం కూడా ప్రస్తుతం హిమపాతంతో నిండిపోయింది. ఆయా ప్రాంతాల్లో కొన్ని గంటల్లోనే రెండు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. గంగోత్రి దగ్గర శీతల వాతావరణం నెలకొంది. అటు హిమాచల్‌ప్రదేశ్‌లోని లహోల్ స్పితి జిల్లాలో నాలుగు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. మంచు దుప్పటి కప్పేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈపరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగేఅవకాశంఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం చోటు చేసుకుంటోంది.ఉదయం నుండి విపరీతంగా ఎండకాస్తే సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి మబ్బులుపట్టేసి జోరున వర్షం కురుస్తుంది. తెలంగాణలో వాతావరణం ఏ క్షణాన ఎలా మారుతోందనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు. మొన్నటి దాకా ఎండలు పెరుగుతూ ఉండగా,రెండు రోజులనుండి వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉన్నట్టుండి వాతావరణం చల్లబడి వర్షం కురుస్తున్నది. నాలుగైదు రోజులుగా ఇదే పరిస్థితి. ఇదే సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువ నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 41 నుండి 45 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత వల్ల ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 4గంటల మధ్య బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. రంగారెడ్డి,వికారాబాద్, మెదక్, సిద్ధిపేట్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లోన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కొన్ని చోట్ల వడగళ్ల వానలు కురుస్తున్నాయి.హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల వడగళ్లు పడ్డాయి. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో అత్యధికంగా 2 సెంటీమీటర్లు, మంచిర్యాలలో ఒక సెంటీమీటరు, హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లిలో గరిష్టంగా 1.8 సెంటీమీటర్లు,బహదూర్‌పురలో 1.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాత్రి సమయాల్లో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇదే సమయంలో గరిష్టంగా భూపాలపల్లి జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. నిర్మల్, ఖమ్మం, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట్‌లో 43.9డిగ్రీలు, జగిత్యాలజిల్లా రాఘవ పేట్‌లో 43.8 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా కొమ్మురలో 43.3డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిటిలో 43.2 డిగ్రీలు, భోరజ్‌లో 43.1డిగ్రీలు, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 43.1డిగ్రీలు, హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్‌లో 39.8 డిగ్రీలు ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.కాగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు సాధారణం కన్నా 3 నుండి 5డిగ్రీలవరకూ అధికంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశంఉందని మేనెలలో అయితే 44 నుండి 47 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా ఎండలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.ఉదయం 9 గంటలకే సూర్యుడు భగభగమంటూ మండిపోతున్నాడు. ఎండలు విపరీతం అయ్యి, వేడి గాలులు వీస్తున్నాయి. ఈ మధ్య అత్యధికంగా ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఒక్కప్రకాశం జిల్లానేకాదుకోస్తాంధ్ర వ్యాప్తంగా,రాయలసీమ జిల్లాలతో పాటుగా, తూర్పు తెలంగాణలో వేడి బాగా పెరిగింది. చాలాచోట్ల 43డిగ్రీలకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతోంది. ఇది ఇలాఉండగా, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం దట్టంగా మంచుఅలుముకుంటోంది. దీంతో ఇది శీతాకాలమా లేక వేసవి కాలమా అన్న డైలమాలో పడ్డారు. మంచు కమ్మేయడంతో నరసాపురం-సఖినేటిపల్లి రేవు మధ్యరాకపోకలు తరచూ నిలిచిపోతున్నాయి. జాతీయ రహదారిపై కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం 5.30 నుండి 8 గంటల వరకూ మంచుతో నిండిపోతుంది. లైట్లువేసుకుని వాహనదారులు ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే ప్రాంతంలో 10 గంటలు దాటిన తర్వాతనుండి భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.వేడిగాలులు వీయడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. దీనికి తగినట్లుగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దాని దక్షిణకోస్తా ప్రాంతాల్లో వేడిగాలులువీచే అవకాశంఉందని వాతావరణశాఖ తెలిపింది.ముఖ్యంగాశ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా,ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు,పల్నాడు జిల్లాలకు హీట్‌వేవ్ హెచ్చరికలను ఐఎండీ జారీచేసింది.ఇదేసమయంలో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలో 38 నుండి 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ●

మహారాష్ట్ర

# మరో 'మహా' డ్రామా!

**ఎ.వి.వి ప్రసాద్**

మహారాష్ట్రలో తుఫాను ముందటి ప్రశాంతత నెలకొని ఉన్నదా? తాజా పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇదే అనుమానం కలుగుతుంది. ఎన్‌సిపిలో కీలకనేత అయిన అజిత్ పవార్ బిజెపిలో చేరబోతున్నారనీ, ఆయన నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడానికి సన్నాహాలు జరుగుతున్నాయనీ ఇటీవల వ్యాపించిన కొన్ని ఊహాగానాలు మహారాష్ట్రలోనేగాక దేశ రాజకీయాలలో సైతం పెనుసంచలనమే సృష్టించినా, హఠాత్తుగా చల్లబడ్డాయి. అయితే అనుకోకుండా సమాచారం బహిర్గతం కావడం, వ్యూహాలు బయటకు పొక్కడంతో తాత్కాలికంగా ఆ ప్రయత్నాలు వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఎన్‌సిపి అధినేత, మరాఠా యోధుడైన శరద్‌పవార్ ఈ వ్యవహారంలో అంత 'సీరియస్'గా కనిపించకపోవడం కూడా అందరిలో అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది. అజిత్ బిజెపిలోకి వస్తారనే సమాచారం వ్యాపించిన వెంటనే ముఖ్యమంత్రి షిండే కూడా కొంచెం తడబడినట్లు కనిపించింది. తాను ముఖ్యమంత్రి కావడానికి శివసేనలోనే చీలికతెచ్చిన నేతగా షిండే కొంత అపఖ్యాతి గతంలోనే మూటకట్టుకున్నారు. అయినా కానీ ముఖ్యమంత్రి పదవిదక్కింది, అదేచాలు అనుకొని సంతృప్తిగా ఉన్న సమయంలో అజిత్ రూపంలో ముంచుకొస్తున్న తుఫాను ఆయన్ని మరింతగా కలవరపరచింది. అందుకే ఆ తడబాటు. అజిత్ నిజంగా బిజెపిలో చేరితే ముఖ్యమంత్రి పదవి తన నుంచి జారిపోయి ఆయన ఒడిలోపడుతుంది. అది అందరికి తెలిసిన విషయమే.ఆ కారణంగానే షిండేలో అంత తడబాటు. శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి, ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన ఏక్‌నాథ్ షిండే, మరో 15మంది ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడనున్నదనీ, సుప్రీంకోర్టు తీర్పు రేపో,మాపో రానున్నదనీ తెలిసిన నేపథ్యంలో ప్రభుత్వం పడిపోకుండా ఉండేందుకు బిజెపి ఎన్సీపీకి గాలం వేసిందనీ, పవార్ పార్టీలోని ఒక వర్గం దాని కోసమే ఎదురు చూస్తున్నదనీ ప్రచారమైంది. బిజెపి వేస్తున్న ఎర విషయం శరద్‌పవార్‌కు తెలుసుననీ, అజిత్‌కు ఆయన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయనీ కొందరు భావిస్తున్నారు. అదే నిజమైతే, శివసేన-బిజెపి ప్రభుత్వం స్థానంలో ఎన్సీపి-బిజెపి ప్రభుత్వంఏర్పడుతుంది. థాకరేతో కలిసి కూటమిలో ఉండడం కంటె బిజెపితో చేతులు కలిపితే ఉండే ప్రయోజనం ఎక్కువే గనుక అలా జరిగినా ఆశ్చర్యపోనక్కరలేదు. అజిత్ సహా ఎన్సీపిలోని పలువురు సీనియర్ నేతలపై ఈ మధ్య సిబిఐ, ఇడి కన్ను కూడాపడింది. దేశంలో ఇప్పు దున్న పరిస్థితుల్లో ఇడి,సిబిఐ కన్నుపడిందంటే వారికి మూడినట్లే భావించాలి.అందుకే ఆ సమస్య రాకుండా పలువురు ఎన్సీపి నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. కానీ పూర్తిగా బిజెపిలో చేరడం కంటె ఒక చీలిక వర్గంగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇస్తే ప్రభుత్వం పడిపోకుండా ఉంటుందనీ, అలా తమకు కూడా ప్రయోజనం కలుగుతుందనీ ఎన్సీపి నేతలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. బిజెపికి ఎన్సీపి మద్దతు అవసరమూ ఉంది, ఎన్సీపికి బిజెపి సహకారమూ అవసరముంది. ఉభయులు పరస్పరం ఆధారపడ్డారు గనుక ఇక చేతులు కలపడం ఒక్కటే మిగిలి ఉంది. అది ఎప్పుడు ఎలా జరుగుతుందన్నది కొద్దిరోజుల్లోనే తేలవచ్చు. శరద్‌పవార్ కూడా బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారనే వార్తలు కూడా ఈమధ్య వ్యాపించాయి. దానికి కారణం కూడా దర్యాప్తు సంస్థలే. మహారాష్ట్రలో ప్రతిపక్షాన్ని మరింత బలహీనం చేయడానికి కంకణం కట్టుకొన్న బిజెపి సందర్భానుగుణంగా ప్రయోగించే అస్త్రాలు ఏ పార్టీవారికైనా కలవరాన్నే కలిగిస్తాయి. ఇప్పుడు ఆవంతు ఎన్సీపికి రావడంతో ఆ పార్టీ నుంచి ఎవరు ఎప్పుడు జంప్ అయినా ఆశ్చర్య పోనక్కరలేదు. అది శరద్‌పవార్ అయినా, అజిత్ పవార్ అయినా ఒక్కటే. అజిత్‌పవార్ బిజెపితో చేతులు కలిపితే తాము ప్రభుత్వంలో ఉండబోమని శివసేన షిండేవర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్ ప్రకటన చేశారు గానీ దానిని ఎవరూ అంతగా పట్టించుకొన్నట్లులేదు. ప్రభుత్వంలో గాని, కూటమిలోగాని షిండే వర్గం లేకపోతే నిజానికి బిజెపికి వచ్చిన నష్టం ఏమీ లేదు. ఏదైనా నష్టం ఉంటే అది షిండేవర్గానికే. ప్రభుత్వంలో లేనిపక్షంలో షిండే పరిస్థితి చాలా బలహీనమవుతుంది. వెంటనే దర్యాప్తు సంస్థల దృష్టి కూడా పడుతుంది. దానికంటె పడుతూ లేస్తూనైనా ప్రభుత్వంలో కొనసాగడమే మంచిదనుకుంటారు. అలా అవసరం షిండేకే ఎక్కువ గనుక, ఆయన వర్గం చేసే ప్రకటనలు అంతగా ప్రభావం చూపవనే చెప్పాలి. అదానీ-మోడీ వ్యవహారంలో విపక్షాల వాదనతో శరద్‌పవార్ ఇటీవల విభేదించడం కూడా అనుమానాలకు తావిస్తోంది. అజిత్ వర్గం ఈ నెల8న కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో జరిపిన కీలక భేటీకి శరద్‌పవార్ ఆశీస్సులు ఉన్నాయనీ,ఆయన అనుమతి లేకుండా అజిత్ ఒక్కఅడుగు కూడా ముందుకు వేయరనీ పరిశీలకులు భావిస్తున్నారు. షిండే శివసేన కంటె అజిత్ ఎన్సీపి గ్రూపువల్లే బిజెపికి ఎక్కువ లాభం గనుక పావులు అటువైపే చురుకుగా కదులుతున్నాయని కూడా తెలుస్తోంది. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు బిజెపికి కీలకం గనుక,అవి పూర్తి కాగానే మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు సంభవించవచ్చని అంతా భావిస్తున్నారు. కానీ సుప్రీం కోర్టు తీర్పు ఈ లోగానే వచ్చేట్లయితే ముందుగానే ఆ పరిణామాలు కూడా సంభవించవచ్చు. ఏదిఏమైనా బిజెపి,ఎన్సీపీ పొత్తు ఖాయమనే గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వం నిలబడాలంటే అంతకంటె మార్గం లేదు. అజిత్ వర్గం బిజెపికి మద్దతు ప్రకటిస్తే మరికొన్ని రాజకీయ పరిణామాలు కూడా సంభవిస్తాయి.లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండగా, ఈ మార్పులు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తున్నాయో చూడాలి. ●



అజిత్‌పవార్

సూడాన్

# అంతర్గత ఆధిపత్యపోరు!

**గన్ని మోహన్**

ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఇపుడు తిరుగుబాటు జ్వాలలు రగిలిపోతున్నాయి. ప్రభుత్వంపై నిరసన జ్వాలలు పెల్లుబికిపోతున్నాయి.ఈనెల 15వ తేదీ నుంచి రగులుతున్న హింసాకాండలో 400మందికిపైగా పౌరులు మృతిచెందారు.ఈ యుద్ధకాండతో భయపడుతున్న ప్రజలు భద్రతకోసం సమీపదేశాలకు తరలిపోతున్నారు. కొందరైతే సురక్షిత స్థావరాలకు పరుగులు తీస్తున్నారు. ఉత్తరాన ఈజిప్టు, ఈశాన్యంవైపు ఎర్రసముద్రం, తూర్పువైపున ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న సూడాన్ దేశంలో దక్షిణాన దక్షిణ సూడాన్‌కూడా ఉంది. సైనిక నాయకత్వంలో ఉన్న ఈ ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతోంది.సూడాన్ రాజధాని ఖర్టూమ్‌తో సహా దేశవ్యాప్తంగా ఇపుడు ఈహింసాకాండ చెలరేగిపోయింది. చకీలక ప్రాంతాల్లో పారామిలిటరీఫోర్స్ అయిన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ సభ్యులు, సూడాన్ సైన్యం మధ్య ఈఘర్షణలు తారాస్థాయికి చేరాయి. 2021వ సంవత్సరంలో జరిగిన తిరుగుబాటునుంచి కౌన్సిల్ ఆఫ్ జనరల్స్ పాలనలో ఉన్న సూడాన్‌లో ఇద్దరు మిలిటరీనేతల కేంద్రంగా వివాదం ప్రారంభం అయింది.వీరు సూడాన్‌ప్రస్తుత అధ్యక్షుడు ఆర్మీచీఫ్ జనరల్ అబ్దెల్ పత్తా అల్ బుర్హాన్ అయితే ఉప అధ్యక్షుడు ఆర్‌ఎస్‌ఎఫ్ చీఫ్‌జనరల్ మహ్మద్ హమ్దాన్‌డగాలో. వీరిద్దరిమధ్యనే ఇపుడు ఈ ఆధిపత్యపోరు నడుస్తోంది. డగాలోను ఆయన సన్నిహితులు హెమెడ్తీగా కూడా పిలుచుకుంటారు. సూడాన్‌లో ప్రజాప్రభుత్వ ఏర్పాటుప్రతిపాదనలపై ఇద్దరునేతలు విభేదించడమే ఇపుడు ఈ హింసాకాండకు నిదర్శనం. లక్షమందితో బలంగా ఉన్న ఆర్‌ఎస్‌ఎఫ్‌ను సైన్యంలో విలీనం చేయాలనే ప్రతిపాదన తర్వాత సైన్యాధ్యక్షుడిగా ఎవరు ఉండాలనేది కూడా ఇపుడు ఈ హింసాకాండకు మూలమైంది. దేశవ్యాప్తంగా ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్‌ను మోహరించడం ఎప్పటికైనా సైన్యానికి ముప్పేనని భావించిన అధ్యక్షుడు ఈ విభాగాన్ని ముందు సైన్యంలో విలీనంచేసే ప్రక్రియకు మద్దతుపలికారు అనుకున్నదే తడవుగా తన విశేష అధికారాలతో ఆర్‌ఎస్‌ఎఫ్ విలీనానికి కసరత్తులు మొదలవడంతోనే ఒక్కసారిగా హింసాకాండ చెలరేగింది. శక్తివంతంగా మారుతున్న ఆర్‌ఎస్‌ఎఫ్ మరింత శక్తివంతం కావడం ప్రస్తుత అధ్యక్షుడికి ఎంతమాత్రం ఇష్టంలేదు. 2013లో ఆవిర్భవించిన ఈవిభాగం డార్ఫర్‌లో తిరుగుబాటుదారులతో క్రూరంగాపోరాడి అప్రతిష్టపాలైన జాంజవీద్ మిలీషియా మూలాలు ఆర్‌ఎస్‌ఎఫ్‌లో ఉన్నాయని ఇప్పటికీ ప్రస్తుత సైనిక అధికారులు విశ్వసిస్తారు. ఆర్‌ఎస్‌ఎఫ్‌ను శక్తిగా మార్చడంలో జనరల్ డగాలో విశేషకృషిచేసారు. యెమెన్, లిబియా వివాదాల్లోను జోక్యంచేసుకోవడం, సూడాన్‌లోని కొన్ని బంగారుగనులపై ఆధిపత్యం సాధించడంతో ఇపుడు ఆర్‌ఎస్‌ఎఫ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అయితే సంస్థపై మానవ హక్కుల ఉల్లంఘనకు కూడా పాల్పడుతున్నదన్న ఆరోపణలున్నాయి. 2019లో 120మంది ఆందోళనకారులను సామూహికంగా హత్యచేసిందన్న అభియోగాలు ఈ ఆరెస్సెఫ్ ఎదుర్కొంటోంది. ఈ విభాగం సైన్యంలో విలీనమైతే తప్ప దేశరక్షణ, జాతీయభద్రతకు ముప్పు తప్పదని అక్కడి ప్రభుత్వపాలకులు పేర్కొంటున్నారు. సూడాన్‌కు సుదీర్ఘకాలంపాటు అధ్యక్షుడిగాపనిచేసిన ఒమర్ అల్ బషీర్ పదవినుంచి వైదొలిగిన తర్వాత ఈ ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి.బషీర్‌ను పదవి నుంచి దించేసేందుకు ఆనాడు సూడాన్‌లో సైన్యం తిరుగుబాటుచేసింది.ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూడాన్‌ప్రజలు డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. అత్యంత పాశవికంగా ఉద్యమకారులను అణిచివేస్తున్నారు. ఓవైపు సైన్యం,మరోవైపు ఈ ఆరెస్సెఫ్ రెండూ కూడా తమవంతు కృషిచేసాయి. ఇపుడు ఆధిపత్యం కోసం ఈ రెండు విభాగాలమధ్య ఏర్పడిన అగాథంతో వచ్చిన హింసాకాండ ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.తిరుగుబాటుతో 2021 అక్టోబరులో వచ్చిన ప్రభుత్వం తిరుగుబాటుతో కుప్పకూలింది. ఆ తర్వాతనుంచి జనరల్‌బుర్హాన్,జనరల్ డగాలోల మధ్య ఆధిపత్యపోరు తీవ్రతరమైంది. ఇద్దరిమధ్య సయోధ్య కుదర్చాలన్న ప్రయత్నాలకుకూడా గండిపడింది.సయోధ్యకు యత్నించిన దౌత్యవేత్తలే అయోమయంలో పడిపోయారు.పైగా ఇపుడుతాజాఘర్షణల్లో 400 మంది చనిపోగా మరో 3500మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు.సూడాన్‌లో జరుగుతున్న యుద్ధంగల్ఫ్ దేశాలతోపాటు ఇతర ఆఫ్రికాదేశాలకుసైతం ముప్పుగా అంతర్జాతీయ రాజకీయ పరిశీలకులుపేర్కొంటున్నారు. ఇపుడు ఆర్‌ఎస్‌ఎఫ్ కీలకమా? లేక సూడాన్ మిలిటరీ ముఖ్యమా అన్నఅంశాన్ని పక్కనపెడితే 4.57 కోట్ల జనాభా ఉన్న ఈదేశం ఇపుడు రాజకీయ అస్థిరతకే కాకుండా ఆర్థికసుస్థిరతను కూడా కోల్పోతోంది. మధ్య ఆఫ్రికా రిబిప్లక్,ఛాద్, ఈజిప్టు, ఎరిత్రియా,ఇథియోపియా, లిబియా దేశాల సరిహద్దు తోఉన్న ఈదేశం ఇపుడుపూర్తిగా అస్థిరతకు లోనుకావడం పొరుగుదేశాలపై ఎక్కువప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు.వీటికితోడు హెమిడ్తిపై అనేకఅవినీతి ఆరోపణలుకూడా ఉన్నాయి. సూడాన్‌లో ఉన్న బంగారపు గనులనుంచి భారీమొత్తంలో అక్రమపద్ధతుల్లో బంగారం ఎగుమతులుచేసుకుని భారీసంపదను కూడబెట్టారన్న ఆరోపణలున్నాయి.అధికారిక డిప్యూటీగా సుదీర్ఘకాలంకొనసాగుతున్న ఈతడుసూడాన్ పాలనామండలి అధ్యక్షుడిగా రావాలన్న ధృఢసంకల్పంకూడా తోడవడంతో ప్రస్తుత అధ్యక్ష, డిప్యూటీల మధ్యపోరునడుస్తోంది.ఈపోరులో దేశప్రజలు సమిధల వుతుండటం ఆందోళనకలిగించే అంశం.ఈపోరుపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయసంస్థలు తక్షణ జోక్యంచేసుకోవాలి.పరిస్థితిని పునఃసమీక్షచేసిఇరువర్గాల మధ్యసయోధ్య కుదర్చని పక్షంలో రాజకీయంగాను మరింత సంక్షోభం ఎదుర్కొనడంతోపాటు దేశంలోవిధ్వంసకాండ మరింత పెరిగిపోతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



సూడాన్

# వర్గ ఉద్యమాలే కులవివక్షకు అడ్డుకట్ట!

**బొల్లిముంత సాంబశివరావు**

కుల సమస్యపై అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ వైఖరిపై అనేక అవాస్తవమైన విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో కులవ్యవస్థ పునాది కమిటీ, కులవ్యవస్థకు అడ్డుకట్ట ఎలా జరుగుతుంది అన్నది అవగాహన చేసుకుందాం. కులవివక్షత, అంటరానితనం,కుల అణచివేత ఇప్పుడే కనుగొన్నట్లు కొందరు భావిస్తున్నారు. కులసమస్య పరిష్కారం కాకుండా దేశంలో సమస్యలు పరిష్కారం కావని, ముందుగా కుల వ్యతిరేకత పోరాటాలు చేయాలని, ఆ తర్వాత మాత్రమే వర్గపోరాటాలు చేయాలని కొందరు మార్క్సిజానికి, అంబేద్కరిజాన్ని జోడిస్తేనే నేటి వ్యవస్థ మార్పు సాధ్యమవుతుందని మరికొందరు, దానికి అనుగుణంగానే లాల్, నీల్ జెండాలు ఐక్యం కావాలని చెబుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు ఆర్థిక అసమానతలు ఎలా దోహదం చేశాయి అన్న విషయాలను గుర్తించడంలో కొన్ని కమ్యూనిస్టు శ్రేణులు, కులపోరాటవాదులు విఫలమవుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు దారితీసిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు ఏమిటన్నది పరిశీలన చేయడం చాలాఅవసరం. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత సమాజంలో కులం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. అదిమ సమాజం చివరి దశ ముందువర్గాలు, వర్ణాలు, కులాలు లేని పరిస్థితుల్లో వర్ణవిభజన, కుల విభజనకు దారితీసిన పరిస్థితులు ఏమిటి?ఆ కాలంలో ఆర్యులు సింధు నది పరివాహక ప్రాంతమైన పంజాబ్‌లో ప్రవేశించి తూర్పు గంగానది మైదాన ప్రాంతపు వైపు వచ్చారు. మొదట వీరు దేశదిమ్మర్లుగా ఉన్నారు.అప్పటికే ఆ ప్రాంతంలో ద్రవిడ తెగలున్నాయి. భూప్రాంతాల ఆధిపత్యం కొరకు ఆర్యులు,ద్రావిడుల మధ్య యుద్ధాలు జరిగాయి.యుద్ధాలలో గెలిచిన తెగ ఓడిపోయిన తెగప్రజలను మొదట చంపివేశారు.ఆ తర్వాత యుద్ధంలో ఓడిపోయిన ద్రావిడులను బానిసలుగా చేసుకున్న ఆర్యులు వారిని ఊరికి దూరంగా ఉంచారు. వారిని అంటరానివారిగా చూశారు. నిప్పు కనిపెట్టడం, వ్యవసాయం నేర్చుకోవడంతో తమ బానిసలుగా ఉన్నవారి చేత వ్యవసాయం చేయించి ఆర్యులు అదనపు ఉత్పత్తిని పొందారు. ఆవిధంగా శ్రమదోపిడీ ప్రారంభమై బానిస యజమానిగా, బానిస సమాజానికి పునాది ఏర్పడింది.వ్యవసాయం స్థిరమైన వృత్తిగా ఏర్పడటం, ఉత్పత్తిపెరగడంతో తెగలమధ్య యుద్ధాలు తీవ్రమైనాయి.సమాజం యుద్ధం చేసేవాళ్లుగా విభజింపబడింది. గణపతి యుద్ధ నాయకుడు అయ్యాడు.గణవ్యవస్థ విచ్ఛిన్న దశలో తనకు తాను రాజుగా గణపతి ప్రకటించుకున్నాడు. క్రమంగా బానిస సమాజం ఏర్పడింది. బానిస సమాజ ఏర్పాటుకు భూమి కోసం యుద్ధాలు కారణం అయ్యాయి. బానిస సమాజంలో వర్ణవిభజన జరిగింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా సమాజం విభజించబడింది. హిమాలయ పర్వతప్రాంతంలో అనేక తెగలకు చెందిన పర్వత ప్రాంతవాసులను నిషాదులుగా పిలిచేవారు. వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవీరిని, వీరి ప్రాంతాలను కూడా ఆర్యులు ఆక్రమించుకుని తమ సేవకులుగా చేసుకుని పంచములుగాస్థానం కల్పించారు. సమాజంలో తమస్థానాలను సుస్థిరం చేసుకోవడానికి పురోహితవర్గం, యుద్ధవీరుల వర్గం ఐక్యం అయ్యారు. రాజుని దేవుడుగా పురోహితవర్గం అభివర్ణిస్తే, పురోహితున్ని పవిత్రుడిగా రాజు పేర్కొన్నారు. వర్ణ విభజనకు ఆర్థిక అంశాలే పునాదిగా ఉన్నాయి. రాజు భూమికి అధిపతిగా ఉన్నారు. బ్రాహ్మణుడు సమాజం చేత గౌరవం పొంది అన్నిటినీ పొందాడు. వైశ్యుడు వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించాడు. సమాజానికి అవసరం అయిన ఉత్పత్తులు సృష్టించే శూద్రులకు మాత్రం వాటిపై హక్కు ఉండదు.ఆర్థికంగా సంపన్నులై,అపార పశుసంపద కలిగిన వారికి మాత్రం వైశ్యులలో స్థానం కల్పించారు. దీన్ని గమనిస్తే ఆర్థిక అవసరాల ప్రాముఖ్యంగా ఏర్పడినదే వర్ణవ్యవస్థ. వర్ణవిభజన వ్యవస్థను పరిరక్షించడానికి కట్టుదిట్టమైన అణచివేత, మతపరమైన విధానాలు ప్రవేశపెట్టారు. వర్ణవిభజనను వ్యతిరేకిస్తే కఠినమైన శిక్షలు తప్పవని, మరో జన్మలో కూడా నీచంగా జన్మిస్తారని నరకం తప్పదని శూద్రవర్గాన్ని భయపెట్టారు. బానిస సమాజంలో ఏర్పడిన వర్ణవిభజన దాని నుంచి వృత్తిపరమైన విభజన జరగగా, ఆ వ్యవస్థ చివరి దశలో శూద్ర వర్ణానికి చెందిన కొన్ని శాఖలు ఫ్యూడల్ సమాజంలో భూమి కాపలాదారులుగా, అజమాయిషీదారులుగా మారారు. ఈ వృత్తిదారుల నుంచే కాపు, కమ్మ, రెడ్డి, రాజు,ఎస్సీ కులాలుగా ఏర్పడ్డాయి.కుల విభజనను ఫ్యూడల్



వర్గం ఆమోదించింది.కమ్మ,రెడ్డి, కాపు, క్షత్రియ కులాలుక్రమంగా భూమిని, ఉత్పత్తి పరికరాలను తమ ఆధీనంలోకి తెచ్చుకుని ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెంది శూద్రవర్గంలో అగ్రకులాలుగా మారారు. నేడు అగ్రవర్ణాల కన్నా ఈ కులాలకు చెందిన వారు ఆర్థికంగా,రాజకీయంగా పట్టుసాధించి రాష్ట్రంలో పాలక వర్గాలుగా మారారు. ఈ అగ్రకులాల్లో కూడా కమ్మ,రెడ్డి, కులాల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. ఇందుకు ఆర్థిక సంబంధాలేకారణం. ఈ పరిణామక్రమాన్ని గమనిస్తే వర్ణవిభజన నుంచి ఫ్యూడల్ సమాజంలో కులవ్యవస్థ ఏర్పాటు జరిగిందనే వాస్తవం వెల్లడవుతున్నది. అగ్రవర్ణాలు, శూద్రవర్ణ ప్రజలను ఊరికి దూరంగా పెట్టినట్టే ఎస్సీ కులాలను అగ్రకులాల వారు ఊరికి దూరంగా ఉంచారు. కొంతభూమి, పశువులు, వృత్తిపరికరాలు కలిగిన యాదవ, గౌడ,చాకలి, మంగలి కులాలను గ్రామంలోనే ఉండనిచ్చారు. కుల దొంతరను ఫ్యూడల్ వర్గం ప్రోత్సహిస్తూ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఉన్నది. కులవ్యవస్థకు, కుల అణచివేతకు చారిత్రక కారణాలను విస్మరించి భూస్వామ్య వర్గ, పాలకవర్గాల ప్రయోజనాలకు అనుకూలమైన విధంగా కుల సమస్యపై ప్రచారం చేస్తూ భారత కమ్యూనిస్టు ఉద్యమంపై కొందరు విషపూరిత ప్రచారం చేస్తున్నారు. కుల వ్యతిరేక పోరాట అవగాహనలో అంబేద్కర్ ఆలోచనకు, ఉమ్మడికమ్యూనిస్టు పార్టీ ఆలోచన, మధ్య కుదరని అంశాలు చాలాఉన్నాయి. అంబేద్కర్‌ల కుల వ్యత్యాసాలకు, కులవివక్షకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. దాన్ని అందరూ అంగీకరిస్తారు.ఈ విషయంలో విభేదాలు లేవు. కుల వివక్ష,కుల అణచివేత ఎలా తొలుగుతుంది అన్ని విషయంలో కమ్యూనిస్టులకు అంబేద్కర్‌కు మధ్య విభేదం ఉంది. కులవ్యవస్థ ఫ్యూడల్ సమాజం సృష్టిని, కుల అణచివేతకు అదే కారణమని, ఫ్యూడల్ వ్యవస్థను కూలద్రోయడం ద్వారానే కుల వివక్షపోతుందని అంబేద్కర్ గుర్తించలేదు అందుకే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదు. కుల వివక్ష వ్యతిరేక పోరాటాలకే ఆయన పరిమితమైనారు. కమ్యూనిస్టు పార్టీ అర్థఫ్యూడల్ వ్యవస్థే. కులాల ఏర్పాటుకు కారణమని, ఆ వ్యవస్థను కూలద్రోయటం ద్వారానే కుల అణచివేతను, వివక్షను ఆపగలమని చెప్పి,అందుకు భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాలు చేపట్టింది. తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో కులాలను విస్మరించి గ్రామీణపేదలు అందరూ ఐక్యమై నైజాం నవాబుకి, జమీందార్లకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి, పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసుకుని ఫ్యూడల్ వర్గాలు పట్నాలకు పరుగులు పెట్టేలా చేసి, అన్నివర్గాల పేదలు తలఎత్తుకు తిరిగేలా చేసిన వర్గ పోరాటాల ద్వారానే కులసమస్యకు పరిష్కారంఉందనే వాస్తవం వెల్లడించింది. ఇలాంటిపోరాటాలు జరిగిన ప్రాంతాలో పేదల మధ్య కులఅంతరాలు తగ్గాయి. కొన్ని ప్రాంతాల్లో దళితుల్లో ఏర్పడిన రాజకీయ చైతన్యం వర్గ ఉద్యమాల ద్వారా వచ్చిందే. భారత సామాజిక వ్యవస్థ అర్థవలస, అర్థఫ్యూడల్ వ్యవస్థ గ్రామీణప్రాంతంలో నేటికీ ఫ్యూడల్ సంబంధాలు బలంగా ఉన్నాయి.వివక్షకు ఎక్కువగా గురవుతున్నది ఇక్కడే. పాలకవర్గాలు కుల వైరుధ్యాలను పెంచుతూ నేటి వ్యవస్థను కాపాడుతూ వస్తున్నారు. అందువలన అర్థఫ్యూడల్ వ్యవస్థను కూలదోసి దున్నేవానికే భూమి సాధించుకున్నప్పుడే కుల వివక్షత ఆగుతుంది. అంబేద్కర్‌వాదులుగా ప్రచారం చేసుకునే కొందరు కుల పోరాటాన్ని ముందుకు తెస్తున్నారు. దీని అర్థం అగ్రకులాల, దళిత కులాల మధ్య జరిగే పోరాటంలో ఎవరో ఒకరు విజయం సాధించాలి. ఇది పరస్పర మారణకాండకు దారితీస్తుంది. ఇది కుల సమస్యకు పరిష్కారమే కాదు.అంబేద్కర్ ఇలాంటి కుల పోరాటం చేయాలని చెప్పలేదు.లాల్, నీల్ జెండాలు ఐక్యంకావాలనే నినాదం కొందరు ముందుకు తెచ్చారు. ఇందులో సిపిఐ, సిపియం పార్టీలు గొంతు కలపటమే ఆశ్చర్యంగా ఉంది.కుల సమస్యతోపాటు దేశ సమస్యలు పరిష్కారం కావాలంటే మార్క్సిజానికి,అంబేద్కరిజాన్ని జత చేయాలని,అందుకు లాల్,నీల్ శక్తులు ఐక్యం కావాలంటున్నారు. మార్క్సిజం, అంబేద్కరిజం పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు. భావపరంగా వీటి మధ్య ఐక్యత సాధ్యంకాదు. వ్యవస్థ వ్యతిరేక పోరాటంలో కలిసివచ్చే శక్తులతో కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటన నిర్మిస్తుంది.ఇందులో నీల్‌శక్తులు కూడా భాగస్వామ్యం కావచ్చు. ఐక్యతకు,ఐక్యకార్యాచరణకు మధ్య తేడాఇది. దీనికి సిపిఐ, సిపిఐ(యం) పార్టీ ఏమి చెబుతాయి. లాల్, నీల్ ఐక్యత అంటే మార్క్సిజం సిద్ధాంతం ఒక్కటే.దేశ సమస్యలకు, కుల సమస్యకు పరిష్కారం కాదనిచెప్పటమే కదా! అంటే మార్క్సిజం సిద్ధాంతంపై సిపిఐ, సిపియం పార్టీలకు పూర్తివిశ్వాసం లేకపోవటమే కదా. సరైనదిశలో వర్గపోరాటాలు జరిగినప్పుడు కులసమస్యపై మార్క్సిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు రాలేదు.వర్గపోరాటాల నుండి కమ్యూనిస్టు పార్టీ దూరంకావడం వలనే కుల సమస్యపై కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు వస్తున్నాయి.ఈ ధోరణులకు అడ్డుకట్ట వేయాలంటే వర్గఉద్యమ నిర్మాణం జరగాలి. ●

అధికారంలో ఉండగా ప్రజలకు మీరేం చేశారో

# సమాధానం చెప్పాలి

## చంద్రబాబుకు మంత్రి విడదల రజనీ సూటి ప్రశ్న

చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త: అధికారంలోఉండగా రాష్ట్ర ప్రజలకు మీరేం చేశారో సమాధానం చెప్పాలని చంద్రబాబు, లోకేష్‌లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రశ్నించారు. శనివారం రాత్రి మురికిపూడి గ్రామంలో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అక్కడ విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో రైతులను, డ్వాక్రా మహిళలను చంద్రబాబు మోసం చేశారని మంత్రి ఆరోపించారు. ఓటమి భయంతోనే ప్రభుత్వంపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రజలు మరోసారి చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు. టిడిపి అధికారంలో ఉండగా వారి స్వంత ప్రయోజనాల




కోసమే పథకాలు అమలు చేశారని ఆమె విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. టిడిపి హయంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసిలు, మైనారిటీలు ఇలా అన్ని వర్గాల ప్రజలు దగా పడ్డారని మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. నాలుగు సంవత్సరాల కాలంలో 99 శాతం హామీలు అమలుచేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి తెలిపారు. ఈ కారణంగానే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేయగలుగుతున్నామని అన్నారు. ప్రతి కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో లబ్ది చేకూరిందని ఆమె తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టేలాగా టైమ్స్‌నౌ సర్వేకూడా ఉందని పేర్కొన్నారు. తాజాగా ఈ సంస్ధ ప్రకటించిన సర్వే ఫలితాలు జగనన్నకు పూర్తి స్ధాయిలో మద్దతుగా ఉండటాన్ని చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేక పోతున్నారని మండి పడ్డారు. రానున్న ఎన్నికలలో మొత ం సీట్లు వైసిపి గెలుచుకునే పరిస్థితులు ఉన్నాయని ఆ సంస్ధ సర్వేలో తెలిపినట్లు ఆమె ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యమంత్రి జగనన్నపై అవాకులు, చవాలకులు పేలితే సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్ధానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజధానిలో టీడీపీ నేత దౌర్జన్యం



తుళ్లూరు, ఏప్రిల్22, ప్రభాతవార్తః రాజధానిలో టీడీపీ నేత గడ్డం వెంకటేశ్వరరావు వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్‌పై దాడికి యత్నించాడు. శనివారం తుళ్లూరు మండల కేంద్రంలో శృంగారపాటి సందీప్ ఇంటి వద్ద ఉన్న సమయంలో టీడీపీ తుళ్లూరు మండల ప్రచార కార్యదర్శి గడ్డం వెంకటేశ్వరరావు టీడీపీ జెండాలతో వెళ్లి చంద్రబాబుపైనే చెప్పులు విసురుతావా అంటూ హంగామా చేశాడు. గతంలోనూ వైసీపీ నేత సందీప్‌పై పెదపరిమికి చెందిన టీడీపీ నేతలు దాడి చేయడం, ఆయన కారును ధ్వంసం చేసిన ఘటనలు ఉన్నాయి. దీనిపై వైఎస్సార్ సీపీ నేతలు, సందీప్ కలిసి తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ తుళ్లూరు మండలంలో నన్ను తిరనివ్వమంటూ టీడీపీ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. గడ్డం వెంకటేశ్వరరావు నేరుగా ఇంటికి వచ్చి దాడికి యత్నించి దుర్భాషలాడాడని తెలిపారు. గతంలో రాజధానిలోకి వస్తుంటే చంద్రబాబును అడ్డుకున్నామనే అక్కసుతోనే ఇదంతా చేస్తున్నారని తెలిపారు. నాకు, నా కుటుంబానికి ఏమైనా అయితే టీడీపీ అధినేత చంద్రబాబుదే బాధ్యత అని హెచ్చరించారు.

## విజనరీ లీడర్ చంద్రబాబు




ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : వర్సిటీ ముఖద్వారం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు.అనంతరం సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అభిషేక్ మాట్లాడుతూ చంద్రబాబు గొప్ప అనుభవం గల నేత అన్నారు.ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు.టిఎన్‌టియుసి అధ్యక్షులు విష్ణుప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు సొంతపార్టీ అభివృద్ధినిక పక్కనపెట్టి రాష్ట్రాభివృద్ధికి పేద కుటుంబాల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చాడని ప్రజలు చంద్రబాబుని తిరిగి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్,ఎం.జ్యోతి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.కావ్య, ఉపాధ్యాక్షులు వి.శిరీష,అధికార ప్రతినిధులు జే.రిషి,సిగ్నేచర్ ఆర్.గోపిచంద్,కె.భరత్, వి.డి.సతీష్,ఆర్.హరీష్,ఎ .హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ ఓగిరాల సంగీత వైభవం-సోదాహరణ ప్రసంగం


గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా గాయత్రి మహిళా సంగీత సమ్మండలి అధ్యక్షులు,ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయసభాధ్యక్షతన శ్రీభక్త జ్ఞానానంద తీర్థ (శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ) జయంతోత్సవ సభ జరిగింది.ఈ సందర్భంగా సంగీత సాహిత్య వేదప్రవీణ,శృతి వాగ్గేయ కళానిధి,డాక్టర్ యనమండ్ర శ్రీనివాస శర్మ రాజమండ్రి వారికి అతిథులు చేతులమీదుగా సంస్థ




వారిచే శ్రీభక్త జ్ఞానానంద తీర్థ మెమోరియల్ అవార్డు ప్రధానం చేసి కళాకారులను సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ శర్మ శ్రీ ఓగిరాల వారి సంగీత వైభవం-సోదాహరణ ప్రసంగంతో గానం చేసిన విధానం సంగీతాభి మానులను అలరించింది.వీరికి వయోలిన్‌తో పాలపర్తి నాగేశ్వరరావు, విజయవాడ,మృదంగంతో డాక్టర్ అనిల్‌కుమార్, విజయ వాడ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. కార్యక్రమాలను తొలుత సంస్థ అధ్యక్షులు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ,ప్రొఫెసర్ సిబార్ డెంటల్ కాలేజీ డాక్టర్ కె.లలిత ప్రకాష్‌చంద్ర,ముఖ్యఅతిథి పిడియాట్రిషియన్ డాక్టర్ టి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆత్మీయ అతిథి వి శ్రాంత జియోఫిజిస్ట్,ఓగిరాల శ్రీరామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.మాధవపెద్ది విజయలక్ష్మీ, లలితాదేవి, ఎం.మాధవికృష్ణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# విజయవాడ వార్త





రంజాన్ ప్రార్ధనలు చేస్తున్న ముస్లిం సోదరులు

# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలి

## మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:స్వరాజ్య మైదానంలో అద్భుతంగా నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కారిడార్ మొత్తంలో గ్రానైట్ పుట్‌పాత్,ల్యాండ్ స్కేప్,కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఎక్కడ పొరపాట్లు లేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం జరగాలని సూచించారు. ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం సమయం లోపు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం నిర్ణీత గడువు లోపు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, అవసరమైతే అదనంగా పనిచేసే వారిని ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో కూడ పనులు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనుకున్న సమయానికి స్మృతివనం,విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. అంబేద్కర్ స్మృతివనం పరిశీలించిన వారిలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు,ఎపిఐఐసి అధికారులు,కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

## బాబా భక్తులు దాతృత్వంతో పేదలకు చేయూతనందించాలి : మల్లాది

విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: బాబా భక్తులు దాతృత్వంతో పేదలకు చేయూతనందించాలని సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శనివారం లెనిన్ సెంటర్,సిఆర్టీఎ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగమానసాదేవి మందిరంలో మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పేద ముస్లిం మహిళలకు తన చేతుల మీదుగా నిత్యావసరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సాయం అందించడం ద్వారా బాబా కృపకు పా త్రులు కాగలరన్నారు.



కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సుధాస్వామిని ఆయన అభినందించారు.తొలుత ఆయన సాయిబాబాకు ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. నాగమానసాదేవి అమ్మవారికి హారతినిచ్చారు. మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి మాట్లాడుతూ అన్ని మతాల పండుగలకు పేదలకు మందిరంలో సాయం అందించడం జరుగుతోందని,సర్వ మతాల సారాంశం ఒక్కటే అన్న బాబా బోధనలకనుగుణంగా మందిరంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నేతలు వెన్నం రత్నారావు,వడ్డీ శ్రీనివాసులు,అక్బర్,పంచుమర్తి రాజేష్,కాపునాడు నాయకులు యర్రంశెట్టి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారులపై సిపి కొరడా

-నగర బహిష్కరణ చేస్తూ ఆదేశాలు

విజయవాడ క్రైం,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: గంజాయి విక్రయదారులపై సిపి కొరడా ఝుళిపించారు. అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న జొన్నలగడ్డ సారమ్మ అలియాస్ శారదను నగర బహిష్కరణ చేస్తూ సిపి క్రాంతి రాణా టాటా శనివారం ఆదేశాలు జారీ చేశారు. గంజాయిని విక్రయిస్తూ పరోక్షంగా నగరంలో శాంతి భద్రతలకు భంగం కల్గించడానికి కారణమవుతున్న అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన జొన్నలగడ్డ సారమ్మవలన ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కల్గుతున్నందున నగరం నుండి బహిష్కరిస్తున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు. పలుమార్లు అక్రమంగా గంజాయిని విక్రయిస్తూ పట్టుబడి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడ నేర ప్రవృత్తిని మార్చుకోక పోవడం వలన నగర బహిష్కరణ విధించినట్లు ఆయన తెలిపారు.

## మొక్కను నాటి నేల తల్లి రుణం తీర్చుకోండి

విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్త: ఒక మొక్కను నాటి నేల తల్లి రుణం తీర్చుకోవాలని పైలెట్ సర్వీస్ స్టేషన్ మేనేజర్ కాశీబొట్ల వెంకటప్పయ్య పేర్కొన్నారు. ధరిత్రీ దినోత్సవం సందర్భంగా శనివారం బందరు రోడ్డు,విజయకృష్ణ సూపర్‌బజార్ సమీపంలోని ఐఓసిఎల్, పైలెట్ పెట్రోల్ బంకులో మేనేజర్ వెంకటప్పయ్య అధ్వర్యంలో వినియోగదారులకు మొక్కలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలతల్లి రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమన్నారు.వక్తలు మాట్లాడుతూ ఒక మొక్కను నాటి నేల తల్లి ఆయుష్షును పెంచాలని, రుణం తీర్చుకోవాలని పేర్కొన్నారు. ఉదయం రంజాన్ పండుగ సందర్భంగా ఘనంగా వేడులకు నిర్వహించి ముస్లిం సోదర సోదరీమణులకు మిఠాయిలు,పండ్లు,పంచి సంఘీభావాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కె.వరప్రసాద్,సంస్థ అధిపతి మామిడి వీర వెంకట సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రక్షణనిధిని విమర్శించడం హాస్యాస్పదం

ఎ కొండూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధిపై మాజీ ఎమ్మెల్యే ఎన్ స్వామిదాస్ ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్యలు నియోజకవర్గ అభివృద్ధిపై విమర్శించడం తప్ప హాస్యాస్పదంఆ ఉందని తిరువూరు నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు తేళ్లూరి సురేష్, కంభంపాడు-2 సెగ్మెంట్ ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు విమర్శించారు. ఎంపిపి కార్యాలయం వద్ద శనివారం వీరు ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేపై అభివృద్ధిపై వీరు ఏకవచనంలో మాట్లాడటం దళితులైన మీరు దళిత ఎమ్మెల్యేని గౌరవించని మీరు ఎమ్మెల్యేగా పోటీచేస్తే దళితులు ఎలా ఓటువేస్తారని వీరు ప్రశ్నించారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ ఈ నియోజకవర్గంలో గత 9 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి ఏమిటని వీరు ప్రశ్నించారు. ఎ కొండూరు ఎంపిపిగా పనిచేసినపుడు ఎస్సీ కార్పోరేషన్ రుణాలు కారు, అలాగే జన్మభూమి కమిటీల ద్వారా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రతి పనికి కమీషను దండుకున్న నీ అవినీతి భాగోతం ప్రజలు మర్చిపోలేదని ఒక ఆటోడ్రైవర్‌గా పనిచేసిన సమయంలో నోటి దురుసుతో ఎమ్మెల్యేపై అవాకులు, చవాకులు పేల్చడం ద్వారా చంద్రబాబు వద్ద ఎంపి వద్ద ఎమ్మెల్యే టికెట్ కోసం మెహర్బాని కబుర్లు చెప్పడం మానేయాలని లేని పక్షంలో నీ నోటి దురుసుకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో మాకు తెలుసని ఖబడ్దార్ మునియ్య



అంటూ వీరు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ బాధితుల కోసం రూ.38కోట్లతో డయాలసిస్ యూనిట్, పాలిటెక్నిక్ కళాశాల, వినగడప కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణం, ఎ కొండూరులో డయాలసిస్ సెంటర్, కృష్ణా జలాలు పైప్‌లైన్ ద ఆవరా సరఫరాకు చర్యలు, రూ.10వేలు పెన్షన్ మంజూరు ఆర్వో ప్లాంట్లు, ప్రస్తుతం సింటెక్ ట్యాంకుల ద్వారా కృష్ణావాటర్ పైప్‌లైన ద్వారా సరఫరాకు చర్యలు, రూ.10వేలు పెన్షన్ మంజూరు ఆర్వో ప్లాంట్లు, ప్రస్తుతం సింటెక్ ట్యాంకుల ద్వారా కృష్ణావాటర్ సరఫరా చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని, సిఎం జగనన్న ఇటీవల తిరువూరు విద్యాదీవెనకు వచ్చిన సమయాల్లో 10వేల గృహాలు మంజూరుకు హామీ ఇప్పించారని వీరు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో వైసిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవి, ఎంపిటిసి మెంబర్ చిట్టిబాబు, వైసిపి శ్రేణులు పర్వతనేని చంద్రమోహన్‌రావు, జరబల పెద్దబాబు, భూక్యా శ్రీను, దాసరి సతీష్, చిమట రామకృష్ణ, సిద్దం వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కోలా శ్రీను, భూక్యా శ్రీను, డి.శివ, సోలా వెంకట నరసింహారావు, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) తదితరులు పాల్గొన్నారు.

## తులసి రామచంద్రప్రభు సేవలు అభినందనీయం




గుంటూరు విద్య, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్రప్రభు సేవలు నిరూపమానమని బిజెపి జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ,సుధాకర్ యాదవ్,చందు సాంబశివరావులు ప్రశంసించారు.స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామచంద్రప్రభు పేద విద్యార్థిని విద్యార్థులకు సా ్కలర్‌షిప్స్ అందించి ఉన్నత విద్యలకు దోహదపడ్డారని కొనియాడారు.తులసీ సీడ్స్ అధినేతగా సుపరిచితులుగా మనందరికీ తెలిసిన వ్యక్తి బిజెపి దేశానికి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరారని, విత్తనాభివృద్ధి సంస్థలో నూతన ఒరవడులు సృష్టించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఇచ్చే ఉత్పత్తులను తయారు చేసి రైతులకు వెన్నుదన్నుగా తులసీ సీడ్ ్స నిలిచిందన్నారు.వేలాదిమందికి ఉద్యోగ కల్పన సృష్టించి 12సంస్థలను దేశవ్యాప్తంగా నిర్మించారని తెలిపారు. తులసీ రామచంద్రప్రభు మాట్లాడుతూ సర్వమత సారాంశమే మానవాళి, భగవద్గీత, ఖురాన్,బైబిల్ మూడింటిని చదివానని, అన్నింటిలో ఒక్కటే సారాంశం ధర్మరక్షణ కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలన్నదే సారాంశం అని తెలిపారు.నాకు రాజకీయాలు తెలియవు,నేను ఇప్పటివరకు ఒక నెలరోజులు మాత్రమే రాజకీయాల్లో ఉన్నాను.కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం,పార్టీ సిద్దాంతాలు నచ్చి బిజేపిలో చేరారని, బిజేపి ఆహా ్వనం మేరకే పార్టీలోనికి వచ్చాను, అన్ని పార్టీలు నన్ను ఆహ్వానించాయి.నాకు మోడీ పరిపాలన నచ్చిందని తెలిపారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తోట రామకృష్ణ,నూతనంగా చేరిన తులసీ యోగేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫిత్ర్

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ముస్లీం సోదరులు అత్యంత ప్రధానమైన ఈద్ ఉల్ ఫిత్ర్ (రమజాన్)ను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.నెలరోజుల పాటు కఠోర ఉపవాసదీక్షలను కొనసాగించి పండుగ రోజున విరమించారు. శనివారం తెల్లవారు జామునుండి ముస్లీం వాడల్లో పండుగ వాతావరణం కనిపించింది.ప్రత్యేక సా ్నానాలు అనంతరం ఉన్నంతలో నూతన వస్త్రాలను కొని ధరించి నమాజుకు బయలుదేరారు.పొనూ ్నరు



రోడ్డులోని ఆంధ్రాముస్లీం కళాశాల ప్రాంగణం పాతబస్టాండ్ వద్ద ఉన్న ఉర్దూపాఠశాల ప్రాంగణం,నగరంపాలెం రమేష్ హాస్పటల్ సమీపంలోనున్న ఈద్గాలను శుభ్రంగా అలకరించారు.అనంతరం వేలసంఖ్యలో ముస్లీంలు ఆయా ఈద్గాలకు చేరుకున్నారు.నమాజులో పాల్గొన్నారు.ఈమామ్‌ల ప్రసంగాలను భక్తిశ్రద్ధలతో ఆలకించారు.ప్రార్ధన అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్‌లను తెలుపుకొని అభినందనలు తెలుపుకున్నారు. తమకు ఉన్నంతలో పలువురు పేదలకు సాయాన్ని అందించారు.ముస్లీం కళాశాల ప్రాంగణంలో జరిగిన నమాజులో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా పాల్గొన్నారు.ఆయన భక్తులు ఇబ్బందులు పడకుండా మంచినీటి సదుపాయాన్ని కల్పించారు.

## పరుశురామ అవతారం నేటి బ్రాహ్మణ్యానికి ఆదర్శం

తెనాలి, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : పరశురామ అవతారం ద్వారా దుష్ట శిక్షణ, శిష్టరక్షణ జరిగిందని ఆ అవతారం నేటి బ్రాహ్మణ్యానికి ఆదర్శమని బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి



పోతావఝుల పురుషోత్తమశర్మ అన్నారు. శనివారం అక్షయ తృతీయ భగవాన్ పరుశరామ జయంతి కార్యక్రమాలను పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దశావతారాల్లో 6వ అవతరామైన భగవార్ పరుశురామ అవతారం ద్వారా గో బ్రాహ్మణులను కాపాడిన పరుశురాముని శౌర్యాన్ని చాటుతుందన్నారు. ఈ సందర్భంగా బాచి మంచి జయసింహా మూర్తిని సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. ఇదం బ్రాహ్మం, ఇదం క్షాత్రం అన్న పరశురాముడు ప్రస్తుత సమాజానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమశర్మ, త్రిపురాధిభట్ల దత్తాత్రేయశాస్త్రి, చెన్నాప్రగడ శ్రీనివాస్, కావూరి సత్యనారాయణ, లక్కరాజు లక్ష్మణరావు, మన్నేపల్లి ఆదిశేషగిరిరావు, మాగంటి చిన్న శాస్త్రి, ఆనందశర్మ, భాగవతుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ హృదయదారి వజ్రాల రామలింగాచారి

తెనాలి,ఏప్రిల్ 22, ప్రభాత వార్త : గాంధీజీ ఆధ్యాత్మిక సేవలు సమాజంలో శాంతి సౌభాగ్యాలను పెంపొందించేందుకు దోహదమవుతాయని మహాత్మసేవా శాంతి ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ హృదయదారి వజ్రాల రామలింగాచారి అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన మహాత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమంలో



శనివారం మాజీ వైస్ ఛైర్మన్ కన్నెగంటి గోపయ్య మనవరాలు హేరంబ హృదయసాయి జన్మదినోత్సవాన్ని వృద్ధుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ కస్తూరిబా గాంధీజీలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆశ్రమ వృద్ధులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలన్న మహా సంకల్పంతో గాంధీజీ ఆశ్రమం నిర్వాహకులు వృద్ధుల సేవతో పాటు గాంధీజీకి ప్రత్యేక పూజలు నిర్వహించడం ముదావహమన్నారు. ఎంతో మంది విశ్వశాంతిని ఆకాంక్షించే వారు గాంధీ ఆశ్రమం ద్వారా తమ వంతు సేవలు అందించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోటేశ్వరరావు, నాగభూషణం, నోరి నారాయణమూర్తి, దంతాల కిరణ్‌కుమార్, మణికుమార్, అక్కిశెట్టి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రోచితమైన నటనకు ఎన్టీఆర్‌కు సాటి మరెవ్వరూ లేరు

తెనాలి, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : చక్కని హావభావాలతో తాను ఎంచుకున్న పాత్రకు అనువైన నటన కోసం ఆ పాత్రలు పరికాయ ప్రవేశం చేసిన తీరుగా ప్రేక్షకులను రంజింప చేయడంలో నందమూరి తారక రామారావును మించిన వారు మరెవ్వరూ లేరని ఆయన నటించిన చిత్రాల్లో ముస్లింగా నటించిన పాత్రకు సైతం న్యాయం చేశారని మహ్మద్ ఆయాజుద్దీన్ అన్నారు. శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ఎన్టీఆర్ చిత్రాలు, ముస్లిం



పాత్రలు ఆయన నటనా శైలి అనే అంశంపై సమీక్షా సమావేశం డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు సంధాన కర్తగా నిర్వహించారు. డాక్టర్ ఎంబి నాగేశ్వరరావు మహ్మద్ ఆయాజుద్దీన్‌లు తమ సుదర్ఘీఉపన్యాసంలో ఎన్టీఆర్ నటనా శైలిని విశ్లేషించారు. ఇదే సందర్భంగా ప్రముఖ సాంఘీక, నాటక కళాకారుడు వేము రామరాజుకు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. రామరాజు వృత్తి పరంగా ఫోటో గ్రాఫర్ అయినా ప్రవృత్తి పరంగా సాంఘీక నాటక రంగంలో తనదైన పందాలో నటించిన పాత్రలకు న్యాయం చేశారని ఆయనకు ఎన్టీఆర్ పురస్కారం అందించడం సముచితమని వ్యక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, వెనిగళ్ళ శివప్రసాద్, కంచర్ల ఏడుకొండలు, దేవిశెట్టి కృష్ణారావు, చందు సూర్య, కొండమూది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి సిఎం జగన్మోహనరెడ్డే

### టిడిపి దళిత నాయకుల ఆరోపణ

తెనాలి, ఏఫ్రియల్ 22, ప్రభాత వార్త : వైసిపి మంత్రులు ఆదిమూలం సురేష్, మేరుగ నాగార్జునలు దళిత మూలాలు మరచి ప్రవర్తిస్తున్నారని దళితులకు నిజంగా ద్రోహం చేసింది ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డేనని టిడిపి దళిత నాయకులు మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పలువురు దళిత నాయకులు వైసిపి అనుసరిస్తున్న విధానాలను ఆ పార్టీ నీడన జోగుతున్న దళిత నాయకుల వైఖరిని ఖండించారు. ముఖ్యమంత్రి అయ్యాక దళితులను



వంచించింది వైఎస్ జగన్మోహనరెడ్డేనని అందుకు నిదర్శనం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో దళితులకు 27పథకాల ద్వారా లబ్ధి చేకూరితే జగన్ వచ్చాక వాటన్నిటిని రద్దు చేశారని ఆరోపించారు. దళిత మేధావులను ప్రశ్నించే, దళిత యువతను పొట్టన పెట్టుకున్న ఘనత కూడా వైఎస్ జగన్‌దేనన్నారు. అయినా కూడా అటువంటి వ్యక్తి దగ్గర పాదాభి వందనం చేస్తూ పబ్బడం గడుపుతున్న కొంత మంది దళిత నాయకులు చంద్రబాబుపై రాళ్ళు రువ్వడం ఆయనను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో దళితులపై చోటు చేసుకున్న అనేక దారుణ మారణ ఖాండలను దళిత నాయకులు ఎకరువుపెట్టారు. దళిత ద్రోహులైన ప్రస్తుత మంత్రులపై కేసులు పెట్టి అరెస్టులు చేసి తక్షణం మంత్రి పదవుల నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బొబిళ్ళపాటి ప్రసాద్, మండల ఎస్సీ సెల్ నాయకులు కోపల్లె శ్రీను, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అత్తోట శరత్, నలుకుర్తి రమేష్, మల్లవరపు విజయ్, గాజులవర్తి విజయ్, కొమ్మూరి వెంకటేశ్వర్లు, కారుమూరి జక్రయ్య, కంచర్ల నాగభూషణం, కఠెవరం గిరి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త

● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## దళితుల్లో జగన్‌రెడ్డిపై పెరుగుతున్న వ్యతిరేకతను మళ్లించటానికే రాళ్ళదాడి కుట్ర

**--కుట్ర,దాడులు,పోలీసు వైఫల్యాలపై గవర్నర్ చర్యలు తీసుకోవాలి**

**--కింజారపు అచ్చెన్నాయుడు**



మంగళగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : జగన్‌రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి,ప్రశాంత్ కిశోర్ కుట్రలో భాగంగానే నిన్న ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై రాళ ్ళదాడికి దిగారు.చంద్రబాబు పర్యటనలపై వైసీపీ నేతలు కుట్రలు చేసు ్తన్నారని ఏపి టిడిపి అధ ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు ఆరోపించారు.దాడులకు పాల్పడే అవకాశం ఉందని ముందుగా తెలిసిన సమాచారం మేరకు కడప ఎస్పీకి,ప్రకాశం ఎస్పీకి,పల్నాడు ఎస్పీకి,డిజిపికి లేఖద్వారా రాతపూర్వకంగా తెలియజేశాను. అదేసమయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఫోన్‌లో డిజిపికి ఫిర్యాదు చేశారు.అయినా దాడి జరిగిందంటే అది ముమ్మాటికి పోలీసులు,అధికార పార్టీ నేతలు కలసి చేసిన కుట్రే అన్నారు.ప్రతిపక్ష నేతకు భద్రత కల్పించడంలో పోలీసులు నిర్లక్ష ్యంగా వ్యవహరించడం జగన్‌రెడ్డి కుట్రలో భాగమే అన్నారు.ఎన్ఎస్‌జి కమాండోలపై కూడా రాళ్ళు దాడికి దిగి,వారిని రెచ్చగొట్టి దళితులపై కాల్పులు జరిపేలా చేసి,తద్వారా తెలుగుదేశం పార్టీ పై బురద జల్లేందుకు కుట్ర చేశారు.జగన్‌రెడ్డి రోడ్డెక్కితే పరదాలు కట్టి,కందకాలు తవి ్వ,రోడ్లపై బారికేడ్లు పెట్టి ప్రజల్ని కూడా రోడ్డెక్కనివ్వకుండా ప్రతిపక్ష నేతల్ని గృహనిర ్భందాలు చేసేపోలీసులు,రౌడీమూకలు దాడిచేయడానికి వస్తుంటే అడ్డుకోకుండా వారికి అండగా నిలవడం వెనుక జగన్‌రెడ్డి ఆదేశాలున్నాయి.చంద్రబాబు కాన్వాయ్ ఎటు నుండి వస్తుంతో మంత్రి ఆదిమూలపు సురేష్ పోలీసుల్ని కనుక్కుంటున్న తీరు చూసూ ్తంటే దాడికి ముందుగానే ప్లాన్ చేసుకున్నారని అర్ధమవుతుంది.మంత్రిగా ఉన్న వ్యక్తి వీధిరౌడీలా చొక్కా విప్పి రోడ్డుపై హల్‌చల్ చేయడం దురా ్మర్గం.జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన ప్రతిపక్ష నాయకుడి పర్యటనకు భద్రత కల్పించాల్సి ంది పోయి.ఆదేశానుసారం దాడులుచేసి వారికి రెడ్ కార్పెట్ వేయడం ప్రజాస్వామ్యాన్ని హరించడమే.వివేకా హత్యకేసు,కోడికత్తి కేసుల్లో జగన్‌రెడ్డి మెడకు ఉచ్చు బిగుసుకుంటుంది.ఆ ఫ్రస్టేషన్‌తో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఇలా ప్రతిపక్ష నాయకుడిపై రౌడీ మూకలతో దాడులు చేయిస్తున్నారు.ఈ దాడి వెనుక జగన్‌రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి,ఐ-ప్యాక్ కుట్ర ఉంది.కుట్ర ఉంది.కుట్ర,దాడి,పోలీసు వైఫల్యాలపై గవర్నర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

## తత్వజ్ఞాన మహాకవి జయరాజ్

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : శిలా నీవే,శిల్పి నీవే,శిల్పంనీవే,సందేశాత్మక తత్వగీతంతో ఆధునిక భగవద్గీతను బోధించిన గొప్ప ప్రకృతి తాత్విక కవి జయరాజ్ అని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు.సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ,స్టెప్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో అభ్యుదయ తాత్విక,ప్రకృతి కవి జయరాజ్‌తో నగరంలోని పలువురు



సాహితీవేత్తలు,ప్రజాకవులు,అభ్యుదయ రచయితలతో స్థానిక బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య కళాశాల సమావేశ మందిరంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.కవి జయరాజ్ రచించిన 26తత్వ గీతాల "శిలా నీవే, శిల్పినీవే,శిల్పం నీవే"పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ వరప్రసాద్ మాట్లాడుతూ జయరాజు సాహిత్యంలో భారతీయ తత్వం,ప్రకృతి ఆరాధన,సర్వప్రాణుల సమానత ్వం,మానవజీవిత విలువలు పెనవేసుకొని ఉంటాయని ప్రశంసించారు.సభకు అధ్యక్షత వహించిన సోషల్ సైకాలజీ అధ్యక్షులు ప్రొఫెసర్ నూతలపాటి అరవింద్ మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న విద్యాబోధనలో విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మానవీయ విలువలు,సంగీతం,సాహిత్యం,కళలపట్ల ఆసక్తికలిగేలా తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలు కృషిచేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.మండుటెండలో తనతో ఆత్మీయంగా గడిపిన రెండు వందల మంది అభిమానులకు జయరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.స్టెప్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు కార్యక్రమానికి అనుసంధాన కర్తగా వ్యవహరించగా కార్యక్రమంలో కళాశాల ప్రిని ్సపాల్ డాక్టర్ మంచాల బోసుబాబు,జన విజ్ఞానవేదిక నాయకులు కృష్ణయ్య,ప్రజా గాయకుడు పివి రమణ,తదితరులు పాల్గొ ్నన్నారు.

### నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో ్ల భాగంగా ఈవారం లివర్,జీర్ణకోశ వ్యాధులపై అవగాహన సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఏప్రిల్ 23వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహించే ఆరోగ్యసభలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ లోకేష్ ప్రధానవక్తగా ప్రసంగిస్తారన్నారు.జీర్ణకోశ సంబంధిత వ్యాధులు,ఆరోగ్య సమస్యలపై సమగ్ర అవగాహన కలుగచేస్తారని సందేహాలు నివృత్తి చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## పుడమి రక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : పర్యావరణ హితకరమైన పద్ధతులతో కూడిన జీవనశైలిని అనుసరిస్తూ పుడమి పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ధరిత్రీ దినోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకృతి ప్రేమికులు,పర్యావరణ రక్షణ ఉద్యమకారులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ



ప్రచారకులు టి.నారపరెడ్డి మాట్లాడుతూ భూతాపాన్ని నిలువరించి,పర్యావరణ సమతుల్యాన్ని కాపాడే లక్ష్యంతో ప్రపంచదేశాలు ఏళ్ళ తరబడి సమీక్షలు నిర్వహిస్తున్నా,విధానాలు రూపొందిస్తున్నా కార్యచరణ మాత్రం ఊపందుకోవడం లేదన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నీరు,విద్యుత్,ఇంధనం వంటి విలువైన వనరుల వినియోగంలో పొదుపును అలవర్చుకోవాలన్నారు.కార్యక్రమంలో జనార్ధనరరావు,ఎల్.మురళీకృష్ణ,విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య తదితరులు ప్రసంగించారు.

## అన్నార్తుల ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం వర్ణణాతీతం

తెనాలి, ఏప్రిల్ 22, ప్రభాత వార్త : ఆకలి ఉన్న సమయంలో అన్నార్తుల ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం మాటలకందని వర్ణాణాతీయమైన అంశమని అన్నా క్యాంటిన్ ద్వారా అందిస్తున్న సేవలు స్పూర్తి దాయకమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు.



మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటిన్ 2 సేవలు శనివారం 237వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక బుర్రిపాలెం రోడ్డులో కొనసాగుతున్న అన్నా క్యాంటిన్ కార్యక్రమాల్లో శనివారం ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొని అన్నార్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కొర్రపాటి నాగేశ్వరరావు జ్ఞాపకార్ధం కొర్రపాటి పూర్ణచంద్రరావు, కొర్రపాటి శ్రీనివాసరావులు అన్నదాన సేవలకు తమ వంతు సహకారాన్ని అందించారు. వందలాది మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## చెంచుపేట ఈద్గాలో ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలు


తెనాలి, ఏఫ్రియల్ 22, ప్రభాత వార్త : పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ముగిసిన క్రమంలో శుక్రవారం నెలవంకను చూసిన ముస్లిం సోదరులు చెంచుపేట ఈద్గాలో శనివారం ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణ పరిధిలోని 22మసీదులకు హాజరయ్యే



ముస్లిం సోదరులందరూ చెంచుపేట ఈద్గాలోని ప్రత్యేక ప్రార్ధనలకు హాజరవ్వడంతో ఆ ప్రాంతంలో ముస్లిం సోదరుల ఆధ్యాత్మిక వేడుక అంబరాన్ని తాకింది. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెంచుపేట ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రార్ధనలకు వచ్చిన ముస్లిం సోదరులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లను చేశారు. త్రీటౌన్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు సక్రమంగా జరిగేందుకు తమ వంతు విధులు నిర్వహించారు. ప్రార్ధనల అనంతరం అదే ప్రాంతంలోని సమాదుల వద్ద ముస్లిం సోదరులు పువ్వులు జల్లి తమ పెద్దలను స్మరించుకున్నారు. అనంతరం పరస్పరం ఒకొరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబాకర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా పండుగ ప్రాధాన్యతలో భాగమైన దానదర్మాలకు తగు ప్రాధాన్యం కల్పించి ఆ ప్రాంతంలోని నిరుపేదలకు కానుకలు, తిను బండారాలు పంపిణీ చేశారు. పట్టణంలో రంజాన్ పండుగ వేడుకలు ఎంతో ఉల్లాసంగా కొనసాగాయి.

## కొల్లిపర మండలంలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

కొల్లిపర,ఏప్రిల్ 22 ప్రభాతవార్త: రంజాన్ పర్వదిన వేడుకలను శనివారం మండల ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న మసీదుల పరిధిలోని ముస్లింలు ఉదయాన్నే నూతన వస్త్రములు ధరించి,తలపై టోపీలు పెట్టుకుని 'అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ లాఇలాహ ఇల్లల్లాహు అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ వలిల్లాహిల్‌హంద్' లనే స్తోత్రాన్ని పఠిస్తూ సంప్రదాయం ప్రకారం తీపి పదార్ధమైన సేమియా పాయసాన్ని,ఖర్జూర ఫలాలను ఆరగించి ఈద్గా మైదానాలకు చేరుకున్నారు.పెద్దలు ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి.ఈ సందర్భంగా పలువురు పెద్దలు ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ అశాశ్వతమైన ఐహిక భోగాల పట్ల



మమకారం పెంచుకుని మురిసిపోక అల్లాహ్ చూపిన సన్మార్గంలో అందరూ నడుస్తూ పేదసాదలను ఆదుకోవాలని హితవు పలికారు.నమాజ్ అనంతరం ఒకరి నొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తదుపరి పేదలకు దానాలు చేసారు. ఆ మీదట ముస్లిం స్మశానవాటికలో చనిపోయిన పెద్దల సమాధులపై పూలుచల్లి నివాళులు అర్పించారు.

## మేతకోసం వలస వచ్చిన ఆవులు,గొర్రెలు

కొల్లిపర-ప్రభాతవార్త: వారు ఎండ తీవ్రతను లెక్క చేయరు...చెట్లు నీడే వారికి ఇళ్ళు..వాకిలి..వారికి జీవణాధారమే ఈ గొర్రెలు..ఆవులు...సంవత్స కాలమంతా వాటి మేత కోసం అనేక ప్రాంతాలు తిరుగుతుంటారు...వర్షాకాలం తరువాత జూలై నెల నుంచి డిసెంబరు వరకు వారి ప్రాంతాలలోనే మేత దొరుకుతుంది..మిగిలిన 6 నెలలు జనవరి నుండి జూన్ నెల వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో మేత ఎక్కడ ఉంటే అక్కడకు వాటిని తోలుకెళతారు...వాటి గురించి వివరాలు తెలుసుకోగా వారు చెప్పిన మాటలు విందాం..ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా ఆవులు,గొర్రెలు మేత కోసం వలసలు వచ్చాం.మిర్యాలగూడ,దేవరకొండ,జడ్చర్ల నుంచి గొర్రెలు,శ్రీశైలం నుంచి ఆవులను వాటి కాపరులందరం తొలుకోచ్చినట్లు వారు చెప్పారు.జూలై మాసం ప్రారంభం నుండి వాటిని మా ప్రాంతాల నుంచి దారి పొడవునా మేపుకుంటూ ఏప్రిల్ నెలకు కొల్లిపర మండలంకు చేరుకున్నామని చెప్పారు.రాత్రి అయ్యే సరికి వాటిని ఓ చోట నిలుపుతామని,ఈ ప్రాంత రైతులతో ఒప్పందం కుదుర్చుకుని ఒక్క రాత్రికి ఎకరం



పొలంలో (ఎరువుల కోసం) నిలబెడితే ఆవులకు రూ.2000,గొర్రెలకు రూ.400 తీసుకుని జీవనం సాగిస్తున్నట్లు మిర్యాలగూడకు చెందిన ఆవులు,గొర్రెలు కాపరులు తెలిపాడు.ఈ ప్రాంతానికి గొర్రెలు..ఆవులు మేతకోసం తీసుకు రావటం జరిగిందని చెప్పాడు.ఈ 6 నెలల కాలంలో లేగ పెయ్యిదూడలను రూ.10 వేలకు,గొర్రె పిల్లలను రూ.2500 కు ఈ ప్రాంతం వారికి విక్రయిస్తున్న చెప్పాడు.అయితే తల్లి గొర్రెను మాత్రం అమ్మటం ఉండదని చెప్పాడు.గొర్రెలు,ఆవులు మేత కోసం ఈ ప్రాంతం వచ్చినప్పుడు తామే పొలాల్లోనే వంటచేసుకుని జీవనం సాగిస్తామని వారు తెలిపారు.అయితే గొర్రెలకు,ఆవులకు రోగాలు వచ్చి పడిపోతే వైద్యం అందించట సాధ్యపడక వెంటనే అయినకాడికి అమ్మటం తప్ప చేసేదిలేదని,ఒక్కోక్కప్పుడు నష్టపోవలసిందేనన్నారు.గొర్రెలు,ఆవులు మేత కోసం వలసలు వచ్చినప్పుడు వాటిని కాపాడుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ప్రభుత్వం గొర్రెలకు,ఆవులకు సబ్సి డీపై మందులను,మేతను అందిస్తే కొంత వరకు మాకు మేలు జరుగుతుందన్నాడు.మా ప్రాంతంలో గొర్రెలకు,ఆవులకు మేత సక్రమంగా లేక వాటితో పాటు మేము కూడా వలసబాట పట్టామని వారు తెలిపారు.

# చంద్రబాబుపై రాళ్లదాడి గర్హనీయం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త: ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై వైసిపి మూకలు మంత్రి ఆదిమూలం సురేష్ ఆధ్వర్యంలో చేసిన రాళ్లదాడిని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. శనివారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మంత్రి ఆదిమూలం సురేష్ తన అనుచరులతొ, పార్టీ కార్యకర్తలతో ముందస్తు ప్లాన్ ప్రకారం చంద్రబాబు నాయుడు యర్రగొండపాలెం బహిరంగసభాస్థలి వద్దకు రోడ్‌షోగా వస్తున్న సందర్భంలో ఈ రాళ్ల దాడిని చేయటాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు.



ఈ ఘటనలో చంద్రబాబుకు రక్షణగా ఉన్న ఎన్‌ఎస్‌జి కమాండోస్ అ ప్రమత్తమై చంద్రబాబుకు రక్షణగా నిలవటంతో ఆయన ప్రాణాపాయం నుంచి బైట పడ్డారని అన్నారు. అయితే ఈ దాడిలో ఎన్‌ఎస్‌జి కమాండో అధికారి తలకు రాళ్లు తగిలి తీవ్రగాయాలు అయ్యాయి. ఇంత సంఘటన జరుగుచున్నా పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారే తప్ప వారిని ఆపే కనీస ప్రయత్నం కూడా చేయకపోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే అంశం అని ప్రత్తిపాటి తెలపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న అనూహ్య ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన ఇచ్చిన ఆదేశాలతోనే వైసిపి మంత్రి ఆదిమూలం సురేష్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ప్రత్తిపాటి అన్నారు, మంత్రి ఉన్న సురేష్ చొక్కా విప్పి వీధి రౌడీలాగా ప్రవర్తించిన తీరు చూస్తుంటే సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితిలు ఎర్పడ్డాయాన్నారు. ప్రజా స్వామ్యంలో ఒక భాద్యత కలిగిన ప్రతిపక్షంగా ఎక్కడైనా సభలు, సమావేశాలు పెట్టుకొని ప్రసంగించే హక్కు రాజ్యాంగం కల్పించినా, వైసిపి మంత్రి ఆదిమూలం సురేష్, వారి అనుచరులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని రానున్న రోజులలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు తిరిగి ఇలాంటి పరిస్దితులు ఎదురైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని ప్రత్తిపాటి హెచ్చరించారు.

# పట్టణంలో వైభవంగా పవిత్ర రంజాన్ ప్రార్థనలు





చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త: పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఉన్నఈద్గా వద్ద నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనారిటి సోదరులు శనివారం ఉదయం నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ఆదేశాలతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రార్ధనలు చేసే వారికోసం కేబిరోడ్ మొత్తం టెంట్లు ఎర్పాటు చేశారు. ఆదేవిధంగా మంచినీటి సౌకర్యాన్ని కలుగచేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ వారు బందోబస్తు నిర్వహించారు. అటువైపు వచ్చే ట్రాఫిక్‌ను కళామందిర్,పోలీస్‌స్టేషన్ సెంటర్, కృష్ణమహల్ మీదుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రార్ధనలలలో నియోజకవర్గానికి చెందిన వేలాదిమంది ముస్లిం మైనారిటి సోదరులు పాల్గొని ప్రార్ధనలు చేశారు. ముస్లిం పెద్దలు రంజాన్ పండుగ గురించి వీరికి వివరించారు.

# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15వేల కుటుంబాలకు రంజాన్ తోఫా



చిలకలూరిపేట, ఎప్రిల్22, ప్రభాతవార్త: స్వచ్ఛంద సేవాసంస్థ జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 3మండలాలు, పట్టణంలోని 38 వార్డులలో 15వేల ముస్లిం మైనారిటి కుటుంబాలకు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ తోఫాను అందించినట్లు ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా శనివారం తెలిపారు. రానున్న కాలంలో నియోజకవర్గంలో పేద,బడుగు,బలహీన వర్గాల వారికి తన సహయ కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా కొనసాగుతాయని ఈ సందర్భంగా జాన్‌సైదా వివరించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌని ్సలర్ జాలాది సుబ్బారావు, ముస్లిం మైనారిటి నాయకులు పాల్గొన్నారు.

### గణపవరం సొసైటీ అధ్యక్షునిగా ఏడుకొండలు



నాదెండ్ల,ఎప్రిల్22,ప్రభాతవార్త: గణపవరం సొసైటీ నూతన అధ్యక్షుడిగా మంగి ఎడుకొండలు శనివారం భాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు సభ్యులు కూడా ప్రమాణం చేశారు. ఈ కార్య క్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కాట్రు రమేష్, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, కెల్లంపల్లి సుందరరావు, గణపవరం పార్టీ నాయకులు పాల్గ్గొని అభినందనలు తెలిపారు.

### నాదెండ్ల సొసైటీ అధ్యక్షునిగా వెంకటరెడ్డి



నాదెండ్ల,ఎప్రిల్22,ప్రభాతవార్త: నాదెండ్ల సొసైటీ నూతన అధ్యక్షుడిగా కునుకుంట్ల వెంకటరెడ్డి శనివారం భాధ్యతలు స్వీకరించారు. అతనితోపాటు సభ్యులు కూడా భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు సింగారెడ్డి కోటిరెడ్డి, నాదెండ్ల జడ్‌పిటిపి కాట్రగడ్డ మస్తాన్‌రావు, పార్టీ నాయకులు పాల్గ్గొని వెంకటరెడ్డికి, సభ్యులకు అభినందనలు తెలియచేశారు.

# చంద్రబాబుపై రాళ్లదాడి : జగన్ దుశ్చర్యలకు పరాకాష్ట : నవతరం సుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త: యర్రగొండపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి బహిరంగసభలో పాల్గొనటానికి వెళుతున్న మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై మం త్రి ఆదిమూలం సురేష్, ఆయన అనుచరులు రాళ్లదాడికి పాల్పడటాన్ని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం తీవ్రంగా ఖండించారు. ఈ దాడి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దుశ్చర్యలకు పరాకాష్ట అని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు జరగటం రాష్ట్రంలో శాంతి భద్రత పర్యవేక్షణలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. జడ్ కేటగిరిలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రాష్ట్రంలో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ప్రశ్నించారు. ఈ సంఘటనపై కేంద్రం పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా ముగిసిన రంజాన్ సామూహిక నమాజ్‌లు



యడ్లపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని శనివారం ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుక్రవారం రాత్రి నెలవంక కనిపించిందంటూ దేశరాజధాని నుంచి అన్ని మసీదులకు ఫోన్లద్వారా సమాచారం అందడంతో వాడవాడలా రంజాన్ పండుగ హడావిడి అంతటా మొదలయ్యింది. అలస్యంగనైనా వర్షాలు కురిశాయని రైతులు ఎంత అనందంగా ఖరీఫ్ పనులను ముమ్మరం చేశారో అంతే అనందంగా ముస్లింలు తమ రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడు రోజులుగా వర్షంకు తుపర్లు గ్రామాల్లోని ఈ ద్గాలు వద్ద చల్లనివాతావణంగా మారాయి. దీంతో యడ్లపాడు, కారుచోల, బోయపాలెం, కొండవీడు గ్రామల్లోని ఈద్గాల వద్ద సామూహీక ఈదుల్‌ఫితార్ నమాజ్‌ను నిర్వహించారు. ముందురోజు రాత్రే రంజాన్ పండుగ నమాజ్‌ను ఉదయం9.30గంటల సమయంలో నిర్వహిస్తున్నట్లు మతపెద్దలు మసీదుల్లో ప్రచారం చేశారు. నెలరోజుల పాటు ఎంతో కఠిన ఉపవాసదీక్షలు చేసిన ముస్లింలు నమాజ్‌తో పండుగను అనందంగా జరుపుకున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# భాజపాలో చేరిక



నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీలోకి వ్యాపారులను ఆహ్వానిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగిశెట్టి రామకృష్ణ తెలిపారు. శనివారం కోట వెంకట సత్యనారాయణ, పోతుగంటి అనీల్‌బాబులు పార్టీలో చేరినట్లు ఆయన తెలియజేశారు. వారిని బిజెపిలోకి ఘనంగా స్వాగతం పలుకుతున్నామని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుండి కృషి జరుగుతుందని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జి రంగిశెట్టి రామకృష్ణ తెలియజేశారు.

# కోటప్పకొండ అన్నదానానికి రూ.లక్ష విరాళం



నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవాలయానికి రూ.లక్ష విరాళాన్ని దాతలు శనివారం అందజేశారు. వివరాలను ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి తెలియజేశారు. త్రికోటేశ్వరస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణకు గుంటూరుకు చెందిన చాపలమడుగు కవిత రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. వారి భర్త వెంకట్రావు పేరుపై అన్నదానం నిర్వహించాని కవిత ఈ సందర ్భంగా కోరారు. రూ.లక్ష నగదును చెక్కు రూపంలో ఆలయ అధికారి నాగిరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా కవిత కుటుంబసభ్యులకు స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు, అధికారులు అందజేశారు.

# పల్నాడు జిల్లాలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి : దేవినేని ఉమా, డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీమంత్రి దేవినేని ఉమా, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 25,26,27 తేదీలలో మాజీ సిఎం, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటిస్తారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పల్నాడు పౌరుషాన్ని చూపాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అరవింద్‌బాబు పోరాట స్ఫూర్తి గొప్పదని పేర్కొన్నారు. ఆయనను ప్రతి కార్యకర్త, నాయకుడు అనుసరించాలన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన రాజ్యమేలుతుందని విమర్శించారు. వైకాపా పాలనతో పాటు విసుగుచెందారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీపై ఎంతో నమ్మకం ఉంచారని తెలిపారు. పల్నాడు జిల్లాలో చంద్రబాబు పర్యటనకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. జిల్లాలో పార్టీ పటిష్ఠత, ఐక్యత చాటి చెప్పాలన్నారు. తెలుగుదేశం జిల్లాలో సాధిస్తున్న పోరాటం గొప్పదన్నారు. అధిక ధరలు, విద్యుత్ చార్జీలతో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. పల్నాడు జిల్లాలో అన్ని సీట్లను కైవసం చేసుకోవాలన్నారు. ఒక్క సీటు కూడా మిస్ కాకుండా జిల్లా నుండి అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలుగా టిడిపి నాయకులను గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని మాజీమంత్రి దేవి ఉమా, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మన్నవ మోహనకృష్ణ, వేములపల్లి వెంకటనరసయ్య, కడియాల రమేష్, కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### గొడుగుల పంపిణీ



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : కల్పవల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గీతామందిర్ వద్ద శనివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయం అధ్యక్షులు కొత్తూరి గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సురేష్, వెంకటేశ్వరరావు, వెంకటరత్నం, నరసింహారావు, బత్తుల విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరువ్యాపారులకు బాహుబలి గొడుగులను అందించారు. అదే విధంగా గ్లూకోన్‌డి ప్యాకెట్లు, కర్జూర పండ్లు, పటికబెల్లం, బొప్పాయి పండ్లు అందజేశారు. నిర్వాహకులను కొత్తూరి గోపి అభినందించారు.

### పట్టణంలో తొమ్మిది చలివేంద్రాల ద్వారా మంచినీరు



నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. శనివారం తొమ్మిది ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో చలివేంద్రాలను పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుమారు రూ.5 లక్షల వ్యయంతో ముఖ్యమైన ప్రాంతాలలో చలివేంద్రాల ఏర్పాటు జరిగిందన్నారు. గతంలో లాగా మంచినీటిని కుండల్లో ఏర్పాటు చేయలేదని ప్రత్యేకంగా కూలింగ్ క్యాన్లు ఆ చలివేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మినరల్ వాటర్ క్యాన్లతో పాటు ఎప్పటికప్పుడు ఆ క్యానులలో మంచినీటి ఏర్పాటు చేయడం వలన ప్రజలను వేసవి భారి నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వడగాలులు, ఎండలకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

# బ్లడ్ బ్యాంక్‌కు రూ.లక్ష అందించిన రాంబాబుకు కలెక్టర్ అభినందన



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతనంగా నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్‌కు ఐటిసి డిస్ట్రిబ్యూటర్ అమరా రాంబాబు రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ రాంబాబును ఘనంగా సత్కరించి అభినందించారు. అమరా రాంబాబుతో పాటు ఆయన కుమారుడు వెంకటేష్‌ను కలెక్టర్ ప్రశంసించారు. బ్లడ్ బ్యాంక్ జిల్లా కేంద్రంలో ఎంతో అవసరమైందని తెలిపారు. ముప్పాళ్ళ వద్ద జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి బాధితులకు రెడ్‌క్రాస్ ప్రతినిధులు తక్షణమే స్పందించి ఆర్థిక సహాయాన్ని, వారికి అవసరమైన నిత్యావసర సరుకులను అందజేశారని చేశారు. అదే విధంగా 2021లో తిరుపతిలో జరిగిన వరద బాధితుల కోసం, వైజాగ్ తుఫాన్ సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ అమరా రాంబాబు ముందుకు వచ్చి తనవంతుగా లక్షల రూపాయలను అందించారని కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, గుప్తా, వెంకటేశ్వరరావు, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటుతున్న ఇంటెల్ పాఠశాల విద్యార్థి

మేడికొండూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్‌లో ఉన్న ఇంటెల్ పాఠశాల విద్యార్థి అనంతపురంలో జరుగుతున్న అండర్-17 టెన్నిస్ బాల్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నాడని డైరెక్టర్ డాక్టర్ జయకుమార్,ప్రిన్సిపాల్ అశోకరాణి విలేకరుల సమావేశంలో తెలిపారు.తమ పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న బొడ్డు భరణిశంకర్ అనంతపురంలో జరుగుతున్న రెండు మ్యాచ్‌లలో 3వికెట్లు తీసి,38పరుగులు చేసి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి టీమ్ గెలుపులో కీలకంగా మారాడని రానున్న రోజుల్లో భరణి అనేక విజయాలు పట్టుదలతో సాధిస్తాడని ,తమ యొక్క పాఠశాలకు మంచి పేరు తెస్తాడని డైరెక్టర్,ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్త ంచేశారు.

# శాంతి, దయ, తోటివారికి చేయూత రంజాన్ : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : శాంతి, దయ, తోటివారికి చేయూతను ఇవ్వడమే రంజాన్ పండుగ తెలియజేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త అందించిన సందేశం మేరకు ప్రతి ఒక్కరూ ఎదుటివారి పట్ల ప్రేమ, స్నేహభావంతో మెలగాలన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు నిర్వహించడం ద్వారా భగవంతుడు క్రమశిక్షణను జీవితంలో అలవర్చుకోవాలని తెలియజెప్తారన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లో ముస్లిం సోదరులు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రెండేళ్ళ కాలంలో కరోనా వలన దూరంగా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. రంజాన్ పండుగ ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలను నింపాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.

### రొంపిచర్లలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

రొంపిచర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలో శనివారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు చేసిన అనంతరం ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. పలు గ్రామాలలో మసీదులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. విప్పర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జి.రామిరెడ్డి రంజాన్ తోఫా సరుకులను అందజేశారు. అదే విధంగా రొంపిచర్ల, గోగులపాడు, విప్పర్లపల్లి, మునమాక, సంతగుడిపాడు, కర్లకుంట, విప్పర్ల, ఎడ్వర్డుపేట, కొత్తపల్లి గ్రామాలలో ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్ధనలు చేశారు. ప్రార్ధనలలో పాల్గొన్న వారు తమకు తోచిన విధంగా దాన ధర్మాలు చేశారు.


# రంజాన్ ప్రార్థనలు



నకరికల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా ప్రార్ధనలకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆలింగనం చేసుకొని బంధువులు, స్నేహితులను తమ ఇళ్ళకు ఆహ్వానించారు. ప్రార్ధనల అనంతరం తమకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు. ఆయా గ్రామాలలోని మసీదుల వద్ద, ఈద్గాల వద్ద విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణలు చేశారు అదే విధంగా నూతన వస్త్రాలు ధరించి పండుగ విశిష్టతను, మతసామరస్యాన్ని తెలియజేసే విధంగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఘనంగా రంజాన్







నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పట్టణ, పరిసర ప్రాంతాల్లో శనివారం రంజాన్ పర్వదినం ఘనంగా జరిగింది. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న ఈద్గా మైదానం, 12వ వార్డులో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, గుంటూరురోడ్డులో, బరంపేట, పెద్దచెరువు, సత్తెనపల్లిరోడ్డు, గుంటూరులోని నాయబ్‌బజార్ తదితర ప్రాంతాలలో ఉన్నటువంటి మసీదులతో పాటు తురకపాలెం, పమిడిమర్రు తదితర గ్రామాలలో ఉన్నటువంటి మసీదుల వద్ద, ఈద్గాల వద్ద ప్రత్యేక రంజాన్ ప్రార్ధనలను నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు ఆయా కార ్యక్రమాల్లో రంజాన్ పండుగ విశిష్టతను తెలియజేశారు. అదే విధంగా రంజాన్ అందించే సందేశాన్ని మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని తెలియజేశారు. ఉపవాసాలతో మనిషి జీవితం క్రమశిక్షణకు అలవాటుపడుతుందన్నారు. అదే విధంగా ఖచ్చితంగా తాను సంపాదించిన ధనాన్ని పేదలకు దానం చేయడం నియమంగా ఉంచుకోవాలని మత గ్రంథం తెలియజేస్తుందన్నారు. తమ కుటుంబసభ్యులతో పాటు ప్రపంచంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించడం, ప్రతి ముస్లిం ధర్మంగా రంజాన్ చెప్తుందని మత పెద్దలు తెలియజేశారు. ఆయా మసీదులలో ప్రార్ధనల కొరకు టెంట్లు, చాపలు, మంచినీరు, ఇతర మౌలిక వసతులను మసీదు కమిటీలు, పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మసీదుల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌శాఖ బందోబస్తును ఏర్పాటు చేసింది.

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు...

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి దువా నిర్వహించారు. ఈద్గా మైదానంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ప్రార్ధనలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత రెండేళ్ళలో కరోనా కారణంగా ప్రార్ధనలు నిర్వహించుకోలేకపోయామని తెలియజేశారు. రంజాన్ అందించే సందేశం అందరికీ ఆచరణీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్లజోళ్లు పంపిణీ



దాచేపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: గత నెల 12వ తేదిన చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించినఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లముల పరీక్షలు జరిపి శస్త్ర చికిత్స లు నర్వహించిన 150 మంది వృద్ధులకు శనివారం శ్రీవిజయభాస్కర కళ్యాణ మండపంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళబోళ్లు ఇచ్చి సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్‌ను వైద్య శిబిరానికి వచ్చిన వృద్ధులందరూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరంలో డా.చల్లగుండ్ల శ్రీనివాస్,శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది స్దానిక యుకకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలు



దాచేపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ముస్లీంల అతి పెద్ద పండుగైన రంజాన్‌ను శనివారం అత్యంత భక్తి శ్రద్దలు ఆనందోత్సా హలతో జరుపు కున్నారు.నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలను ముగించి పండుగను ఆనందోత్సా హాల నడుమ జరుపుకున్నారు.ఉదయం నుంచి రంజాన్ కళ ఉట్టిపడింది.ముస్లీం సోదరులు సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి ఈద్ ముబారక్ అంటూ పరస్పరం ఆలింగనాలు చేసుకొంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.స్దానిక జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో నున్న ఈద్గా వద్ద చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ముస్లీం సోదరులు అందరూ తెల్లని వస్త్రాలు ధరిచి ఈద్గా వద్ద జరిగే నమాజ్‌లో పాల్గోన్నారు.మత పెద్దలు మహ్మద్ ప్రవక్త సందేశాలను చాటారు.

# వేసవి దాహార్తి తీర్చే చర్యలు అభినందనీయం



యడ్లపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : వేసవి తీవ్రతను బట్టి దాహా ర్తి తీర్చేవిధంగా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని, రెవిన్యూ కార్యాలయం వద్ద అధికారులు చలివేంద్రాన్ని ఏర్పాటుచేయటం అభినందనీయమని ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ పేర్కొన్నారు. యడ్లపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం చలివేంద్రాన్ని తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు అధ్వర్యంలో ఏర్పాటుచేయటం జరిగింది. ఇదేవిధంగా మండల పరిధిలోని అన్ని కార్యాలయాల వద్ద త్రాగునీటి చలివేంద్రాలను ఏర్పాటుచేసేవిధంగా చర్యలు చేపట్టటం జరుగుతుందని తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర సత్తెన్న విగ్రహావిష్కరణ చారిత్రాత్మకం

**- మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు,అంబటి రాంబాబు**

సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : సత్తెన్న విగ్రహావిష్కరణ సత్తెనపల్లి నియోజకవర్గంలో చారిత్రాత్మకమని, ఈ సామాజిక వర్గాన్ని సంఘటితం చేసి ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించిన



మంత్రి అంబటి రాంబాబు కృషి అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం వడ్డెర సత్తెన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలలో చిట్ట చివరి సామాజిక వర్గానికి కూడా సామాజిక సమానత్వం అందించిన ఘనత యువ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సత్తెన్న విగ్రహావిష్కరణతో నా జన్మ ధన్యమైందని, నా హయాంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో వడ్డెర సత్తెన్న విగ్రహావిష్కరణ చేసుకోవడం భవిష్యత్తు తరాలకు చరిత్రను అందించటమేనన్నారు. ఎమ్మెల్యేగా యేసురత్నం ఓడిపోయినా జగన్ గుర్తు పెట్టుకొని వడ్డెరల గళాన్ని వినిపించేందుకు చట్టసభల్లో అవకాశం కల్పించారని వివరించారు. నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గతంలో లాగా బీసీలు బ్యాక్ వార్డ్ క్లాసెస్ కాదని జగనన్న పరిపాలనలో బ్యాక్ బోన్ మీరేనన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబురావు, సత్తెన్న విగ్రహ దాత బత్తుల రామస్వామి, కర్నాటి రాంబాబు, చల్లా శ్రీనివాసరావు, గజ్జల నాగభూషణ్‌రెడ్డి, డాక్టర్ గీతాహసంతి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, బిసి నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు





సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు సత్తెనపల్లి ఈద్గా వద్ద వేలాది సంఖ్యలో పాల్గొని భక్తి ప్రపత్తులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఏడాది అంతా ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అందరికీ ఆ అల్లా దయ ఉండాలని అంబటి పేర్కొన్నారు. మంత్రి అంబటితో పాటు పట్టణ కన్వీనర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్.నాగూర్ మీరాన్, కోఆప్షన్ సభ్యులు సహారా మౌలాలి, ఇతర నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## భక్తి భావం పొంగి పొర్లిన రంజాన్ పర్వదినం

సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : నెలవంక దర్శనంతో మొదలైన పవిత్ర రంజాన్ మాసం శుక్రవారం ఆకాశంలో మళ్ళీ నెలవంక కన్పించడంతో ముగిసింది. రంజాన్ మాసం పవిత్రతకు ప్రతీక. ఈ సందర్భంగా సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ముప్పాళ్ళ మండల కేంద్రం ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని దువా నిర్వహించారు. మత పెద్దలకు, సీనియర్ సిటిజన్‌కు





బట్టలు పంపిణీ చేసి ముస్లిం సోదరులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ముస్లిం సోదరులు వై.వి.ఆంజనేయులును ఆలింగనం చేసుకొని ఇరువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ నెల రోజుల పాటు ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలతో దైవారాధన, పవిత్ర ఉపవాస దీక్షలు, పుణ్య కార్యాలు, ధర్మ చింతనతో ఈ నెలంతా వెల్లివిరిసింది. దేవుడు కృప కోసం కఠినమైన ఉపవాసాన్ని ఆచరించడంతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం శాంతికి నాంది అని ప్రతి ఒక్కర్ని సన్మార్గంలో నడపడమే ఈ పండుగ ఉద్దేశం. వై.వి.ఆంజనేయులు ముస్లిం సోదర సోమరీమణులకు ప్రత్యేక ఈద్ ముబారక్ తెలియజేశారు. వై.వి.తో ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రావిపాటి దేవేంద్రరావు, సర్పంచ్‌లు యల్లమంద, చంద్రశేఖర్, మాజీ ఎంపిపి పచ్చల నాగేశ్వరరావు, గ్రామ ముస్లిం పెద్దలు అబ్దుల్ మజీద్, సిలారుద్దీన్, బాషా, మహబు, మీరావలి, రఫీ, అన్వర్‌బాషా, కొండవీటి సుభాని, ముస్లిం యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## ఎం.పి, ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన ఛైర్‌పర్సన్



అచ్చంపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి నూతనంగా ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన రామిశెట్టి రంగయ్య శనివారం గుంటూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నివాసంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావును, నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంగయ్య ఎమ్మెల్యే శంకరరావు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తన ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.

## రైతు భరోసాకు ఈ నెల 30 దాకా గడువు

క్రోసూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ఈ నెల 30వతేదీలోగా రైతు భరోసా కోసం రైతులు అర్జీలు దాఖలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శనివారం తెలియజేశారు. ప్రస్తుతం రైతు భరోసా తీసుకుంటున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా పొలం కొనుగోలు చేసిన రైతులు, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు, పట్టాదారు పాసు పుస్తకం ఉండి కూడా ఆన్‌లైన్‌లో నమోదు కాబడని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బందిని కలిసి నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. పొలం ఏ రెవిన్యూ గ్రామంలో ఉంటే ఆ రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదినం



రాజుపాలెం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా మసీదులను, ఈద్గాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మసీదుల వద్ద, ఈద్గాల వద్ద ప్రత్యేక రంజాన్ ప్రార్థనలను నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు ఆయా కార్యక్రమాల్లో రంజాన్ పండుగ విశిష్టతను తెలియజేశారు. అదే విధంగా రంజాన్ అందించే సందేశాన్ని మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని తెలియజేశారు. ఉపవాసాలతో మనిషి జీవితం క్రమశిక్షణకు అలవాటుపడుతుందన్నారు. అదే విధంగా ఖచ్చితంగా తాను సంపాదించిన ధనాన్ని పేదలకు దానం చేయడం నియమంగా ఉంచుకోవాలని మత గ్రంధం తెలియజేస్తుందన్నారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే ఆలింగనం చేసుకొని బంధువులు, స్నేహితులను తమ ఇళ్ళకు ఆహ్వానించారు.

## మీ ప్రేమ, అభిమానాలతోనే ఈ స్థాయిలో ఉన్నా: ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః మీ ప్రేమ, అభిమానాలతోనే ఈ స్థాయిలో ఉన్నానని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గ పరిధిలో మసీదులు, షాదీఖానాల అభివృద్ధికి రూ. 2 కోట్లు కేటాయించామన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ఖాజీ బాజీ, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, షేక్ కరిముల్లా, అబ్దుల్ జలీల్, మస్తాన్, చికెన్ బాజీ, ఉప్పలపాడు జానీ, షేక్ యాసిన్, సుభానిసాహెబ్, రెహమాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**నీటి ఎద్దడి నివారణకు చర్యలు**



మాచర్ల పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని 4వ వార్డులో మంచినీటి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన పైపులైన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వార్డుల్లో నీటి ఎద్దడి లేకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి పట్టణానికి నీటిని అందించేందుకు పైపులైన్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. అనంతరం అదే వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మంజుల మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై రాళ్లదాడి అమానుషం: తెదేపా విమర్శ



మాచర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై యర్రగొండపాలెంలో రాళ్ల దాడి అమానుషమని టీడీపీ నేతలు అన్నారు. చంద్రబాబుపై దాడిని నిరసిస్తూ శనివారం వారు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబుపై దాడి జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, సాతులూరి కుమార్, వేణు, పల్లారావు, వజ్రంనాయక్, గుండాల శ్రీనివాస్ యాదవ్, బాబుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**'చంద్రబాబును విమర్శించే అర్హత వారికి లేదు'**

రెంటచింతల, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః ఇటీవల రాజకీయాల్లోకి వచ్చి గాలివాటంగా గెలిచినోళ్లకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత లేదని టీడీపీ నేతలు అన్నారు. శనివారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పద్నాలుగేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపై రాళ్ల దాడి దుర్మార్గమన్నారు. ఎన్ఎస్‌జీ కమాండెంట్ గాయపడ్డాడంటే వైసీపీ మూకలు ఎంతటి ఆటవికంగా వ్యవహరించారో అర్థమవుతుందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, మార్కెట్‌యార్డ మాజీ డైరెక్టర్ ప్రభురాజ్ యాదవ్, శీలంనేని శివచౌదరి, నెల్లూరి వెంకటరామారావు, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, దండే శివయ్య, మామిడి రవి, మల్లయ్య యాదవ్, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

**భక్తి శ్రద్ధలతో రంజాన్**

రెంటచింతల, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః రంజాన్ పండుగను రెంటచింతల మండలంలో శనివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన రేగులమాన్యంలోని ఈద్గాలో మత పెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. ఉపవాస దీక్షతో శరీరాన్ని శుష్కింపచేస్తే ఆత్మ ప్రక్షాళన జరుగుతుందన్నారు. మండలంలోని తుమృకోటలో కూడా రంజాన్ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

**కారంపూడిలో రంజాన్ ప్రార్థనలు**

కారంపూడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః కారంపూడి మండలంలో శనివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైసీపీ పాలనలో మరో బీహార్‌గా మారుతున్న ఎపి: టీడీపీ నేతలు

కారంపూడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః వైసీపీ పాలనలో రాష్ట్రం మరో బీహార్‌గా తయారైందని టీడీపీ నేతలు మండిపడ్డారు. శనివారం మండల కేంద్రమైన కారంపూడిలో వారు విలేకరులతో మాట్లాడారు. పద్నాలుగేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేయడంతోపాటు జడ్‌ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబునాయుడుకి రక్షణ లేకపోతే సామాన్యుడికి ఏం భద్రత ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయా అనే సందేహం కలుగుతుందన్నారు. యర్రగొండపాలెంలో చంద్రబాబుపై మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యాన వైసీపీ మూకలు చేసిన రాళ్ల దాడిని వారు ఖండించారు. వైసీపీ మంత్రి, వారి రౌడీలు చంద్రబాబు కాన్వాయి వద్దకు వచ్చే వరకు పోలీసులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడిలో గాయపడిన కమాండర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, బొల్నేడి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మస్తాన్ జాని, చావా వీరాంజనేయులు, దోర్నాల బ్రహ్మారెడ్డి, కాల్వ పేరయ్య, బాలూనాయక్, మహంకాళి శ్రీను, తోట నరసింహారావు, నాగారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి బాలింత మృతి: కుటుంబీకుల ఆందోళన





దుర్గి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : వైద్యం వికటించి బాలింత మృతి చెందింది. ముటుకూరు గ్రామానికి చెందిన కుక్కమూడి స్వాతి(21) మాచర్ల ఆర్టీసి బస్టాండ్ సెంటర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పటల్‌లో ప్రసవం నిమిత్తం ఐదు రోజుల క్రితం చేరింది. వైద్యులు ఆపరేషన్ చేసి బిడ్డను తీశారు. అప్పటినుండి బాలింత పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్సకు గుంటూరుకు తీసుకెళ్లాలని సూచించారు. హుటాహుటిన కుటుంబ సభ్యులు స్వాతిని ఒక ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్ళగా వైద్య చికిత్సకు అధిక మొత్తం అడగటంతో ప్రభుత్వ ఆస్పుత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మాచర్ల ప్రైవేట్ హాస్పటల్ వైద్యులు సరైన వైద్యం చేయకపోవటం వలనే స్వాతి మృతి చెందిందని ఆరోపిస్తున్నారు. స్వాతి మృతదేహాన్ని శనివారం సొంతవూరు ముటుకూరుకు తీసుకెళ్ళకుండా మాచర్లకు తీసుకురావాలని గుంటూరు నుంచి అంబులెన్స్‌లో బయలుదేరారు. మార్గ మధ్యలో దుర్గిలో అంబులెన్స్‌ను పోలీసులు అటకాయించి ముటుకూరుకే తీసుకెళ్లాలని మాచర్లకు తీసుకెళ్లటానికి వీలులేదని వాహనాన్ని అడ్డుకున్నారు. ఇది తెలుసుకున్న మృతురాలు బంధువులు దుర్గిలో ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకు తమ గ్రామానికి వెళ్లేదిలేదని మృతదేహాన్ని మాచర్లకే తీసుకెళ్లాలని పట్టుబట్టి రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేసి మీకు న్యాయం చేస్తామని నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా ఆందోళనకు దిగారు. ఎట్టకేలకు మధ్యవర్తుల ప్రమేయంతో అంబులెన్స్‌ను పోలీసులు ముటుకూరుకు తరలించారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



పెదకూరపాడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు పెదకూరపాడులో అన్ని మసీదుల నుంచి ర్యాలీ నిర్వహించి ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లిం మైనార్టీలు వేలాదిగా పాల్గొన్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ షేక్.దిలావర్ పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఏడాది అంతా ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అందరికీ ఆ అల్లా దయ ఉండాలని ఇమామ్ పేర్కొన్నారు. ఈ ప్రార్థనలలో మత పెద్దలు తదితరులు ఉన్నారు.

## షేక్ సలీం ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ

తాడేపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఎదుట మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో 150మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తావలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆ అల్లా అందర్ని చల్లగా చూడాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లీం సోదరులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు,తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్,తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని,తాడేపల్లి మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ జల్సా,సీనియర్ నాయకులు గోలి సాంబశివరాదు,షేక్ చాంద్‌బాషా ,జల్సు,మహిళా అధ్యక్షురాలు,జంజనం శారద,తదితరులు పాల్గొన్నారు.

## జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయండి

తాడేపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : బిజెపి నిరంకుశ పాలనకు నిరసనగా ఈనెల 24న విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే జైభారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని కాం గ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం పిలుపునిచ్చారు.మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జై భారత్ సత్యాగ్రహ సభ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పార్లమెంట్‌లో అధికారపార్టీ బిజెపి వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచే విధంగా ఉందన్నారు.పార్లమెంట్‌లో నిలదీస్తున్నందుకే రాహుల్‌గాంధీపై కక్షతో కుట్రపూరితంగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేశారన్నారు.ఈనెల 24న విజయవాడలో జరిగే జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో తాడికొండ వెంకటేశ్వరరావు,రెమణశెట్టి హనుమంతరావు,కొప్పాకుల కృష్ణారావు,దర్శనపు శామ్యూల్,గండికోట వెంకయ్య,వీరప్రసాద్,గూడూరు సాంబశివరావు,ఉద్దంటే రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## కెఈఎస్‌లో పాలిసెట్ ఉచిత శిక్షణా తరగతులు

తాడేపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈనెల 17వ తేది నుంచి శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు.పాలిటెక్నిక్ చదవాలనుకున్న విద్యార్థులు శిక్షణా తరగతులుకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు 08645-293145నెంబరులో సంప్రదించాలని కోరారు.ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 1గంట వరకు శిక్షణా తరగతులు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ముస్లీం సోదరులకు మంచినీటి పంపిణీ

మంగళగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలో ఈద్గాహ్ మసీదులో నమాజ్‌లకు వచ్చిన ముస్లీం సోదరులకు వేసవికాలం దృష్ట్యా నారా లోకేష్ సహకారంతో మంచినీటి బాటిళ్ళను స్థానిక నాయకులు శనివారం పంపిణీ చేశారు.తద్వారా మత సామరస్యతకు ప్రతీకగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ అన్ని మతాలను గౌరవిస్తూ క్రిస్మస్ కానుకగా పాస్టర్లకు, ఉగాది కానుకగా పూజారులకు,రంజాన్ సందర్భంగా ఇమామ్,మౌజంలకు పండుగ కానుకలతోపాటు మంగళగిరిలో ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నరని తెలిపారు.గతంలో ఎన్నడూలేని విధంగా నియోజకవర్గంలో ఏకకాలంలో 9చోట్ల ముస్లీం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఇచ్చినట్లు తెలిపారు.నారా లోకేష్ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముస్లీం సోదరులకు మంచినీటి బాటిళ్ళను పంపిణీచేయడం అభినందించదగ్గ విషయమని ముస్లీం సోదరులు అన్నారు.నారా లోకేష్‌తోపాటు అందరికి అల్లా ఆశీస్సులు ఉండాలని ముస్లీం సోదరులు ఆకాంక్షించారు.కార్యక్రమలో గోవాడ దుర్గారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,వింజమూరి చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## ముస్లీం సోదరులకు అండగా ఉంటా: యరపతినేని

పిడుగురాళ్ళ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: పిడుగురాళ్ళ పట్టణంలోని చెరువు ప్రాంతంలో మూడు ఎకరాల స్థలంలో 50లక్షల ఖర్చుతో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు చే నిర్మాణం చేసుకొన్న ఈద్గాలో ముస్లీం సోదరులు ఆనందోత్సాహాలతో ఈదుల్ ఫితర్ నమాజ్ చదువుకొని రంజాన్ వేడుకలు శనివారం జరుపుకున్నారు.ఈ నమాజ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గురజాల మాజీ శాసనసభ్యులు ముస్లీం సోదరుల ఆత్మీయ బంధువు యురపతినేని శ్రీనివాసరావు విచ్చేసి ముస్లీం సోదరులతో కలసి ఈద్ నమాజ్ చదివారు.అనంతరం ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ఎంతో నియమనిష్టలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు తీసుకొని ముగించి ఈదుల్ ఫితర్ నమాజు చదువుకుంటున ముస్లీం సోవరసోదరీమణులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసారు.ముస్లీంలందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని అన్ని వృత్తులకు సంబంధించిన వారు చేతినిండా పని వుండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ అల్లాహు ని వేడుకుంటూ నేను ముస్లీం కుటుంబంలో పుట్టక పోయినా ముస్లీం సోదరసోదరీమణులకు సేవ చేసుకొనే భాగ్యం కలిగించినందుకు ఆనందపడుతున్నానన్నారు.రాజకీయం జీవితంలో ఉన్నన్నాళ్ళు ,తర్వాత కూడా ముస్లీం సోదరులకు అండగా ఉంటానని 1994లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా అయినప్పుడు పిడుగురాళ్ళ పట్టణంలో చాలా పేదరికంలో వున్న ముస్లీం సోదరులు షాదీఖానా సౌకర్యం కూడా లేదని చెప్పి ఆరోజు షాదీఖానా మంజూరు చేపించి నిర్మాణం చేపించి మద్యలో ఆగిపోతే 2008లో మరలా అధికారంలో లేకపోయినా స్వర్గీయ లాల్‌భాషా గారి రాజ్యసభా నిధుల నుండి 15లక్షలు ఇప్పించి షాదీఖానా పూర్తి చేపించానని అదేవిధంగా అడపిల్లలకు మదర్సా లేదని చెప్తే అదికూడా పూర్తి చేపించి ముస్లీం సోదరీమణుల కోరిక తీర్చామన్నారు. అల్లా నాకు శక్తి ఇచ్చిన మేర హజ్‌కి వెళ్ళే సోదరసోదరీమణులకు సాయం అందిస్తునే ఉంటానని పార్టీలకతీతంగా ముస్లీం సోదరుల్లో ఒకడిగా ఉంటూ మీకు సేవ చేసుకుంటానని అంటూ ఈ సంధ్బంగా కోరారు.ఈ కార్యాక్రమంలో అబ్దుల కరీమ్ నమాజ్ చదివించారు.ముఫ్తి దువా చేసారు.రాష్ట్ర ముస్లీం మైనారిటి అధ్యక్షులు షేక్ బాబావలి,పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌అలి పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ టిడిపి మస్తాన వలి తదితర ముస్లీం పెద్దలు తదితరులు పాల్గోన్నారు.



## ఉరివేసుకుని వృద్ధుని ఆత్మహత్య



దుర్గి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఉరివేసుకొని వృద్దుడు మృతి చెందిన సంఘటన ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లో శనివారం జరిగింది. తేరాల గ్రామానికి చెందిన కుర్చేటి కోటయ్య(53) కుటుంబ కలహాల నేపథ్యంలో గత మూడ్రోజుల క్రితం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌కు చేరాడు. మూడ్రోజుల నుంచి ఆ ప్రదేశంలోనే తిరుగుతున్న కోటయ్య శనివారం వేపచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టానికి మాచర్లకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఈద్గా ప్రహరీగోడ నిర్మాణ పనులకు రూ.లక్ష విరాళం



రాజుపాలెం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో గల ఈద్గాలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీ నేతలకు, మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. అలాగే ఈద్గా చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్‌కుమార్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కరిముల్లా, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి అల్లాభక్షు, క్లస్టర్ ఇన్‌చార్జి మార్కెట్ రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి నల్లపనేని శ్రీనివాసరావు, పచ్చ సుధీర్, మందడి కాశీప్రసాద్, వడ్డెంపూడి వెంకటరావు, నర్రా ఆంజనేయులు, బొద్దెంపూడి లక్ష్మీనారాయణ, ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో

# 2.5 కోట్ల శ్రీవారి సొమ్మును ఖజానాకు చేర్చాలి

## శ్రీవారి ఆస్తులకు మీరు కాపలాదారులు మాత్రమే!

## టిటిడి బోర్డు తీర్మానాలు వెబ్‌సైట్‌లో పెట్టాలి

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** కొన్నేళ్ల క్రితం భక్తుల సౌకర్యార్థం 80 కోట్ల వ్యయంతో తిరుచానూరులోని శ్రీ పద్మావతి నిలయాన్ని టిటిడి నిర్మించింది.అనంతరం 2022 ఏప్రిల్ 22న కొత్తగా తిరుపతి జిల్లా ఏర్పడిన నేపథ్యంలో ఆ భవనాన్ని టిటిడి నెలకు 21 లక్షల రూ॥ల అద్దె ప్రాతిపదికన కలెక్టర్‌గా కార్యాలయంగా వినియోగించుకోవడనికి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.అయితే గత ఏడాది కాలంగా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం చెల్లించలేదు.ఇప్పటి వరకు అయిన అద్దె దాదాపు 2.5 కోట్లని,దీనిని తక్షణం శ్రీవారి ఖజానాకు జమచేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో టిటిడికి చెందిన శ్రీదేవి కాంప్లెక్స్‌లోని దుకాణదారులు ఒక్క నెల అద్దె చెల్లించకపోయినా వెంటనే నోటీసులు పంపిస్తారు.మరి ఏడాదైనా ఒక్క రూపాయి కూడా ఇవ్వని కలెక్టర్ కార్యాలయం నుండి ఎందుకు అద్దె వసూలు చేయలేదని అధికారులను ప్రశ్నించారు.వడ్డీతో సహా 30 రోజుల్లో ఖజానాకు జమ చేయాలన్నారు.తాజాగా 100 కోట్లిచ్చి పద్మావతి నిలయాన్ని ప్రభుత్వం తీసుకోవచ్చని టిటిడి అధికారులు రాష్ట్ర ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారన్నారు.టిటిడి అధికారులకు,పాలకమండలి సభ్యులకు శ్రీవారి ఆస్తులను విక్రయించే అధికారం లేదని,వీరు కేవలం టిటిడి ఆస్తులకు కాపాలాదారులు మాత్రమేనని,విక్రయదారులు కాదని ఆయన స్పష్టం చేశారు.గతంలో తాను బోర్డు సభ్యుడిగా ఉన్న సమయంలో పాలకమండలిలో ఏ నిర్ణయం తీసుకున్నా,వెంటనే వాటిని టిటిడి అధికారిక వెబ్ సైట్‌లో ఉంచేవారమన్నారు.అయితే ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఎందుకు వెబ్ సైట్‌లో ఉంచలేదన్నారు.ధార్మిక క్షేత్రంలో దాపరికమెందుకని ఆయన నిలదీశారు.విక్రయించాలన్న నిర్ణయం ఒక్క పద్మావతి నిలయంతోనే ఆగుతారా..లేక ఆనందం నిలయం వరకు వస్తారా అని ఒక శ్రీవారి భక్తుడిగా ప్రశ్నిస్తున్నానని అన్నారు.రాబోవు రోజుల్లో శ్రీవారి సొత్తుకు ఎవరు గ్యారంటీ అన్నారు.పద్మావతి నిలయం అమ్మకంపై చీఫ్ సెక్రటరీకి రాసిన లేఖ ఎవరి ప్రోద్భలంతో రాశారు?ఎవరు చెబితే రాశారు?ఎందుకోసం రాశారన్న విషయం శ్రీవారి భక్తులకు తెలియచేయాల్సిన బాధ్యత టిటిడి ఉన్నతాధికారులకు ఉందన్నారు.ఈ విషయం 72 గంటల్లో ప్రజల ముందుంచాలని,లేని పక్షంలో టిటిడి పరిపాలనా భవనాన్ని తాము శ్రీవారి భక్తులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్,నాయకులు అజయ్‌కుమార్,వరప్రసాద్, డా॥శ్రీహరిరావు,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు మారణహోమం సృష్టించారు

## - రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్



**యర్రగొండపాలెం, ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యర్రగొండపాలెంలో మరో మారణహోమం సృష్టించాడని, రోడ్‌షో సందర్భంగా తన వెంట వచ్చిన అల్లరి మూకలను రెచ్చకొట్టి రాళ్ళతో దాడి చేయించాడని రాష్ట్ర పురపాలక శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. శనివారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు శాంతి యుతంగా నిరసన తెలియజేస్తుంటే, దళితులకు క్షమాపణలు చెప్పడం పోయి చంద్రబాబు అహంకారంతో మీకు క్షమాపణ చెప్పడం ఏమిటని, మరో మారణహోమమైన సృష్టించి ఇక్కడి నుంచి వెళ్ళిపోతాను కానీ క్షమాపణ చెప్పను అనే ధోరణితో తన క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చిన కాన్వాయ్‌ను ఆపి కారులో నుంచి బయటికి వచ్చి దళితులను, తమ కార్యకర్తలను బెదిరిస్తు టిడిపి అల్లరిమూకలను ఉసికొల్పి రాళ్ళతో దాడి చేయించాడని ఆయన ఆరోపించారు. మేము నిరసన తెలియజేస్తు, క్షమాపణ కోరితే మా మీద రాళ్ళదాడి చేసి మారక్తం కళ్ళ చూస్తారు. దళితులకు నిరసన తెలిపే అధికారంలేదు, మీకు నేను క్షమాపణ చెప్పేదేంటి అనేనైజం, అహంకారంతో చంద్రబాబు హావాభావాలతో ఆయన వ్రేలు ఎత్తి చూపుతూ ఇక్కడ అనవసరంగా ఇక్కడ ఆగటానికి వీలులేకున్నా, తన కాన్వాయ్‌ను ఆపి రెచ్చకొట్టాడని ఆయన అన్నారు. మరలా ఒక కారంచేడు, ఒక చుండూరు లాంటి మారణ హోమం సృష్టించి మరొకసారి దళితులను అణగదొక్కే కార్యక్రమం చేస్తున్నాడంటే ఆయనలో మార్పు ఎప్పుడు వచ్చిందో అందరు గమనించాలన్నారు. ఆయన మార్పు రాలేదని, చంద్రబాబు కుట్రను ఒక పథకం ప్రకారం అమలుచేసి ముందుగా తన కాన్వాయ్ చుట్టూ అల్లరి మూకలను పోగుచేసుకుని కాన్వాయ్‌ను ఒక గంట సేపు ఆపి నా ఆఫీసుపై రాళ్ళదాడి చేయించారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా దళితులు తగిన బుద్ధిచెబుతారని మంత్రి సురేష్ అన్నారు.

# క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే జీవితం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



నూతన షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం చుడుతూ ప్రభుత్వ ఉత్తర్వును ముస్లిం పెద్దలకు అందజేస్తున్న ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** నెల రోజులపాటు అత్యంత నియమ, నిష్టలతో కఠిన ఉపవాసం ఆచరించే పుణ్య రంజాన్ ముస్లింలకు పరమ పవిత్రమైనదని, క్రమశిక్షణ ధాతృత్వం ధార్మిక చింతనల కలయికే జీవితమని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఈద్గా వద్ద శనివారం జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలుచేశారు. కాగా 74 సెంట్ల స్థలంలో నూతన షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం చుడుతూ ప్రభుత్వం నుండి స్థల మంజూరు ఉత్తర్వును ముస్లిం పెద్దలకు అందించారు. పట్టణంలోని కోదాడ రోడ్‌లో జిల్లా పరిషత్ స్థలం ఎన్‌ఎస్‌పి కార్యాలయానికి సమీపం లోగల జిల్లా పరిషత్ స్థలంలో 74 సెంట్లలో సువిశాలమైన షారీఖానా నిర్మించుకోవచ్చుని అన్నారు. కాగా రంజాన్ సందర్భంగా ముస్లిలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుండగా రంగుబజార్ షాదీఖానాలో సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు కేరళ నుండి తెప్పించిన రూ.1.75 లక్షల విలువైన జనే మజ్ చాపలను ప్రభుత్వవిప్ ఉదయభాను-విమలాభాను దంపతులు బహూకరించారు. ఈద్‌గాలో నమాజ్ చేసుకునేందుకు వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, మాజీ వైస్‌చైర్మన్ మహ్మద్ అక్బర్, ఈద్గా కమిటి అధ్యక్షులు షేక్ మోహిద్దీన్, జుబేర్, జలీల్, ఎక్బాల్ బాషా, అక్బర్‌ఖాన్, సయ్యద్ అలీ, పలువురు కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# దళితుల్లో జగన్‌రెడ్డిపై పెరుగుతున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే రాళ్లదాడి కుట్ర

## - కుట్ర,దాడులు,పోలీసు వైఫల్యాలపై గవర్నర్ చర్యలు తీసుకోవాలి - కింజారపు అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి,ప్రశాంత్ కిశోర్ కుట్రలో భాగంగానే నిన్న ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై రాళ్ళదాడికి దిగారు.చంద్రబాబు పర్యటనలపై వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు ఆరోపించారు.దాడులకు పాల్పడే అవకాశం ఉందని ముందుగా తెలిసిన సమాచారం మేరకు కడప ఎస్పీకి,ప్రకాశం ఎస్పీకి,పల్నాడు ఎస్పీకి,డిజిపికి లేఖద్వారా రాతపూర్వకంగా తెలియజేశాను.అదేసమయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఫోన్‌లో డిజిపికి ఫిర్యాదు చేశారు.అయినా దాడి జరిగిందంటే అది ముమ్మాటికి పోలీసులు,అధికార పార్టీ నేతలు కలసి చేసిన కుట్రే అన్నారు.ప్రతిపక్ష నేతకు భద్రత కల్పించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జగన్‌రెడ్డి కుట్రలో భాగమే అన్నారు.ఎన్‌ఎస్‌జి కమాండోలపై కూడా రాళ్ళు దాడికి దిగి,వారిని రెచ్చగొట్టి దళితులపై కాల్పులు జరిపేలా చేసి,తద్వారా తెలుగుదేశం పార్టీ పై బురద జల్లేందుకు కుట్ర చేశారు.జగన్‌రెడ్డి రోడ్డెక్కితే పరదాలు కట్టి,కందకాలు తవ్వి,రోడ్లపై బారికేడ్లు పెట్టి ప్రజల్ని కూడా రోడ్డెక్కనివ్వకుండా ప్రతిపక్ష నేతల్ని గృహనిర్భందాలు చేసేపోలీసులు,రౌడీమూకలు దాడిచేయడానికి వస్తుంటే అడ్డుకోకుండా వారికి అండగా నిలవడం వెనుక జగన్‌రెడ్డి ఆదేశాలున్నాయి.చంద్రబాబు కాన్వాయ్ ఎటు నుండి వస్తుంతో మంత్రి ఆదిమూలపు సురేష్ పోలీసుల్ని కనుక్కుంటున్న తీరు చూస్తుంటే దాడికి ముందుగానే ప్లాన్ చేసుకున్నారని అర్థమవుతుంది.మంత్రిగా ఉన్న వ్యక్తి వీధిరౌడీలా చొక్కా విప్పి రోడ్డుపై హల్‌చల్ చేయడం దురాగ్మం.జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన ప్రతిపక్ష నాయకుడి పర్యటనకు భద్రత కల్పించాల్సింది పోయి.ఆదేశానుసారం దాడులుచేసి వారికి రెడ్ కార్పెట్ వేయడం ప్రజాస్వామ్యాన్ని హరించడమే.వివేకా హత్యకేసు,కోడికత్తి కేసుల్లో జగన్‌రెడ్డి మెడకు ఉచ్చు బిగుసుకుంటుంది.ఆ ఫ్రస్టేషన్‌తో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఇలా ప్రతిపక్ష నాయకుడిపై రౌడీ మూకలతో దాడులు చేయిస్తున్నారు.ఈ దాడి వెనుక జగన్‌రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి,ఐ-ప్యాక్ కుట్ర ఉంది.కుట్ర ఉంది.కుట్ర,దాడి,పోలీసు వైఫల్యాలపై గవర్నర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

# చంద్రబాబు దళితులకు క్షమాపణ చేప్పే వరకు ఎక్కడిక్కడ నిలదీస్తాం: జూపూడి ప్రభాకర్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబునాయుడిని దళితులు ఏనాడో బహిష్కరించారని రాష్ట్రప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జుపూడి ప్రభాకర్‌రావు వ్యాఖ్యానించారు. చంద్రబాబుది.ఆయన కొడుకు నారా లోకేష్‌ది దళిత వ్యతిరేక డీఎన్ఏ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు దళితుల పట్ల చులనభావనతో వ్యవహరిస్తున్నారన్నారు. అందుకే వారిపై దాడులకు తన క్యాడర్‌ను ప్రోత్స హిస్తున్నారన్నారు. యర్రగొండపాలెంలో దళితులపై చంద్రబాబు దుర్మాగంగా దాడి చేయించారన్నారు.ఈ ఘటనకు ఆయన క్షమాపణ చేప్పేవరకు ఆయనను అడ్డుకుంటామన్నారు. పేదలకు 30లక్షల ఇళ్ళ పట్టాలు ఇచ్చినా,ప్రభుత్వ పాఠశాలలో ఒల్ల ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టినా ప్రతిదానిని అడ్డుకున్నది చంద్రబాబేనన్నారు. న్యాయస్థానాల ద్వారా కేసులు వేయించింది ఆయనే అన్నారు.తన పార్టీలో కొంత మంది దళితులను చంద్రబాబు పేటీఎం బ్యాచ్‌గా పెట్టుకున్నారన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో ఆర్థిక సమానత్వం వైపు తమ వర్గాలన్ని ముందుకు వెళుతున్నాయన్నారు. చంద్రబాబు దళితులను ఎదగనిచ్చారా ? అని ప్రశ్నించారు.ఏ దళితుడినైనా డిప్యూటీ సీఎంని చేసావా అని అడిగారు.

సీఎం జగన్‌కు తామంతా అండగా ఉంటామన్నారు.

# యర్రగొండపాలెం ఘటనపై కేంద్రానికి ఫిర్యాదు చేయాలి

## సమావేశంలో చంద్రబాబు వెల్లడి

**విజయవాడ,ఏప్రిల్22, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు పర్యటన సందర్భంగా యర్రగొండ పాలెంలో జరిగిన దాడి ఘటనపై కేంద్రానికి ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయించింది.టెలీ కాన్ఫరెన్స్ ద్వారా టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం ఘటనను సీరియస తీసుకోవాలని ఆయన నాయకులకు సూచించారు. ఇప్పటికే ఈ ఘటనపై రాజ్‌భవన్‌కు ఈమెయిల్ చేయడం ద్వారా గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.మొత్తం ఘటన వివరాలు ఈ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ప్రస్తావించారు.వైకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పార్టీనేతలు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు పరిధి దాటి ఉంటున్నాయని చంద్రబాబు నేతలతో వ్యాఖ్యా నించారు.

ఈ మొత్తం వివరాలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లామని ఆయన సమావేశానికి సూచిం చారు. ఇందుకు సమావేశంలో పాల్గొన్న నేతల ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు.

# ప్రతిపక్షనేత చంద్రబాబుపై రాళ్ల దాడి తాడేపల్లి ప్యాలస్ కుట్రే

## దాడులు, పోలీస్ వైఫల్యాలపై గవర్నర్ చర్యలు తీసుకోవాలి

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనందసాగర్



**అంబాజీపేట. ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు,ఏపీ ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో చేపట్టిన ర్యాలీలో జరిగిన రాళ్లదాడి తాడేపల్లి ప్యాలస్ కుట్రలో బాగమేనని,కుట్రలు,దాడులు,పోలీస్ వైఫల్యాలపై గవర్నర్ చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో ఆనందసాగర్ 'ప్రభాతవార్త' తో శనివారం మాట్లాడారు.ఎస్‌జీపీ రక్షణ వలయంలోని నాయకుడిపై దాడి జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.చంద్రబాబు పర్యటన రూట్ మ్యాప్ తెలుసుకుని వైసీపీ నాయకులు దాడికి దిగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని,ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టే బహిరంగ సమావేశాల్లో ప్రతిపక్షనాయకుల నిరసనకు పోలీసులు అనుమతిస్తారా,రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ రౌగీ మూకల్ని ముందస్తుగా ఎందుకు అరెస్ట్ చేయలేదని,ప్రతిపక్ష నేత పర్యటన జరుగుతుంటే నిరసన మూకలను ఎందుకు అనుమతించారంటూ పలు ప్రశ్నలను సంధించారు.టీడీపీ నాయకుడు వర్ల రామయ్య చంద్రబాబు పర్యటనపై ముందుగా ప్రకాశం జిల్లా ఎస్పీకి తెలియజేసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు.ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి పర్యటన జరుగుతుంటే ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్ట్ చేస్తున్నారని,అదే విదంగా చంద్రబాబు పర్యటన సందర్బంగా రాష్ట్ర మంత్రి, అతని రైడీ మూకలను ఎందుకు అరెస్ట్ చేయలేకపోయారని నిలదీసారు.ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనకు అనుమతిచ్చిన పోలీసులకు రక్షణ కల్పించే బాద్యత లేదా అంటూ ప్రశ్నించారు.తాడేపల్లి ప్యాలెస్ కుట్రలో దళితులను పావులుగా వాడుకుంటున్నారని,వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనలో దళితులపై ఎన్నో వ్యతిరేక చర్యలకు పూనుకుందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం దళితులకు అమలు జరిపిన 27 పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని,12 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.రూ.33 వేల కోట్లు ఎస్సీ,ఎస్టీ రాజ్యాంగబద్ద నిధులను దారిమళ్ళించి,కార్పోరేషన్లను నిర్వీర్యం చేసారని ఆనందసాగర్ ఆరోపించారు.అంబేద్కర్ విదేశీ విద్యను రద్దు చేసి,అంబేద్కర్ విదేశీ విద్యలో అంబేద్కర్ పేరును తొలగించి.జగన్ విదేశీ విద్యగా మార్చుకున్నారన్నారు.50 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి దళితులపై ఎన్నో అకృత్యాలు,దుశ్చర్యలకు పాల్పడిందని,వారిలో సామాన్యులనుండి ఉన్నత హోదా కలిగిన వ్యక్తులు,వైద్యులు,న్యాయవాదులు లాంటి వారున్నారన్నారు.

### మంత్రి సురేష్ అర్ధనగ్న ప్రదర్శనతో దళితుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారు

వైసీపీ ప్రభుత్వంలో దళితులకు అన్యాయం జరిగినప్పుడు ఏరోజూ స్పందించని మంత్రి సురేష్ ఎర్రగొండపాలెంలో బట్టలిప్పి అర్ధనగ్న ప్రదర్శన చేసి దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆనందసాగర్ ఎద్దేవా చేసారు.అదిమూలపు సురేష్,అయన భార్య ఐఆర్ఎస్ అధికారులుగా పనిచేస్తున్న సమయంలో అక్రమాస్తులు కూడబెట్టారని 2016లో సీబీఐ కేసు నమోదు చేసిందన్నారు.సురేష్ అక్రమాస్తుల కేసు త్వరగా విచారించాలని సుప్రీంకోర్ట్ ఆదేశించడంతో దీన్ని బూసిగా తీసుకున్న వైసీపీ ప్రభుత్వం సురేష్‌ను పావుగా వాడుకుందని ఆరోపించారు.సకలశాకామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి,తాడేపల్లి ప్యాలెస్,ఐ-ప్యాక్ కుట్రలో సురేష్ బాగమయ్యారన్నారు.టీడీపీ దళిత ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామిపై కూడా వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారని, వీరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆనందసాగర్ డిమాండ్ చేసారు.

# విజిలెన్స్ ప్రత్యేక దృష్టి!

≫ మేడవరకు అనుమతినిస్తుంటారు. ఈ బ్రేక్ దర్శనాలకు తిరుమలలో అంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ దర్శనాలకోసం తమకు తెలిసిన మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎమ్మె ల్యేలు చివరకు టిటిడిబోర్డు సభ్యులు కూడా భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు ఇస్తుంటారు. ఈ లేఖలను వారికి సంబంధించిన వ్యక్తిగత అసిస్టెంట్, పిఆర్‌ఒ ఇలా వ్యక్తులు నిర్వహిస్తుంటారు. ఇలా ఎవరికైనా సిఫార్సు చేసిన ప్రజాప్రతినిధులు లేఖలపై తప్పిదాలు జరిగితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది.అంతేగాక చిన్నపొరబాట్లకు,తప్పిదాలకు ఆయన నియమించుకున్న వ్యక్తిగత సిబ్బంది కారణమవుతారు. తాజాగా ఏలూరుకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ స్వయంగా దర్శనాలకు హాజరవుతున్నట్లు ఆయన పేరున సిఫార్సు లేఖను పిఎ వేణుగోపాల్ తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలో సమర్పించారు. ఈ లేఖపై 10విఐపి బ్రేక్‌దర్శన టిక్కెట్లు మంజూరుచేశారు. దరఖాస్తులో పేర్కొన్న హైదరాబాద్ భక్తులుగాక మరికొందరిని బెంగుళూరు వాసులు ఇతర భక్తులను ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు తీసుకురావడం, ఆలయంలోపల విజిలెన్స్ వింగ్ టిక్కెట్ల తనిఖీ సమయంలో ఆధార్‌కార్డుల మార్ఫింగ్ జరిగి ఇతరులను దర్శనానికి తీసుకెళ్ళడం నేరంగా మారింది. దీనిపై ఏకంగా విజిలెన్స్ వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని ఆరా తీశారు. విచారణలో పిఎ, డ్రైవర్ తప్పిదాలకు పాల్పడినట్లు గుర్తించారు. దీంతో ముగ్గురిపై పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదైంది. అయితే ఎమ్మెల్సీనే స్వయంగా శుక్రవారం ప్రోటోకాల్ బ్రేక్ సమయంలో భక్తులను దర్శనాలకు తీసుకురావడం, మార్ఫింగ్ చేసి ఇతరులకు అవకాశం కల్పించడంతో పట్టుబడ్డాడు. ఇదే కోవలో మరో 16మంది వరకుప్రజాప్రతినిధులు ఇదే తరహాలో తరచూ వ్యక్తిగతంగా తిరుమలకు వస్తుండటం, వారివెంట భారీసంఖ్యలోనే భక్తులను తీసుకువచ్చి దర్శనాలు చేయిస్తుండటంపై కూడా టిటిడి అధికారులు నిఘా ఉంచారు. ఆ 16మంది ఎవరనేది ఇప్పుడు టిటిడిలోనేగాక ప్రజాప్రతినిధుల్లో, బోర్డు మెంబర్లలో కూడా కలవరం పుట్టిస్తోంది. ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ కుటుంబసభ్యులతోగానీ, తమ బంధువులతోగానీ తిరుమలకు వచ్చి స్వామివారి ప్రాధాన్యత దర్శనాలు చేసుకోవాల్సిన కొందరు ప్రజాప్రతినిధులు ఇలా అక్రమమార్గాల్లో వసూళ్ళకు దందాలు చేస్తున్నారనేది టిటిడి నిఘా వర్గాల సమాచారం. ఇదే నేపథ్యంలో సామాన్యభక్తులకు మరింత సత్వరం దర్శనం చేయించేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సిఫార్సు లేఖలను కుదించి దర్శనాలు మంజూరుచేస్తున్నారు. దర్శనాల దళారులను ఏరివేసి భక్తులు మోసపోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే కొందరు ఇలా అక్రమమార్గంలో దందాకు తెరలేపడంతో ఇఒ కూడా సీరియస్‌గా తీసుకున్నారు. కొందరు సిఫార్సు లేఖలపై పొందిన దర్శనాల టిక్కెట్లు మార్ఫింగ్ చేసి భక్తులకు విక్రయిస్తున్న దళారుల కోసం టిటిడి విజిలెన్స్ వింగ్ వేటమొదలుపెట్టింది. దళారులను పట్టుకోవడానికి విజిలెన్స్ అధికారులు, సిబ్బంది ఏకంగా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో తిష్టవేసి తనిఖీలు చేస్తుండటం సంచలనంగా మారింది. ఈ తనిఖీలలో ఇలా అక్రమాలకు సంబంధించి కొంత కీలక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలమండలి సభ్యుల పేరుతో వారి వ్యక్తిగత సిబ్బంది ఇలాంటి పొరబాట్లకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పుడు ఆ 16మంది ఎవరనేది హాట్‌టాఫిక్‌గా మారింది.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

# తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సామాజిక దార్శనికత,దేశ విదేశాల మేధావులు సీనియర్ సీనియర్ రాజకీయ వేత్తల నుంచి ప్రశంసలను అందుకుంటున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. భారతదేశం గర్వించే రీతిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని ఇటీవలే ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల సర్వత్రా అభినందనలు వెల్లువెత్తాయి. భారత రాజ్యాంగాన్ని రూపొందించి సర్వమానవ సమానత్వాన్ని ఆకాంక్షించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పూర్తిని కొనసాగించే దిశగా, వారి ఆశయాలను నిజం చేస్తూ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సామాజిక ఆర్థిక ప్రగతి కార్యాచరణ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటున్నది. ఇందులో భాగంగా యు.కె(బ్రిటన్)కు చెందిన పార్లమెంట్ సభ్యుడు(ఎంపీ) ముఖ్యమంత్రి కెసిఆర్ మహోన్నత దార్శనికతను కొనియాడుతూ స్వయంగా లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. యుకెలోని సౌతాల్ ఈలింగ్ నుంచి పార్లమెంట్ సభ్యుడుగా ప్రస్తుతం పనిచేస్తున్న బ్రిటీష్ ఇండియన్ సంతతికి చెందిన 76 ఏండ్ల సీనియర్ రాజకీయ నాయకుడు వీరేంద్ర శర్మ... ముఖ్యమంత్రి ఈ మెయిల్ ద్వారా అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు.

### యుకెలో మీ ప్రసంగాన్ని వినాలని కోరుకుంటున్నా

### యుకె ఎంపి వీరేంద్రశర్మ సిఎం కెసిఆర్‌కు లేఖ

**లేఖ సారాంశం వారి మాటల్లోనే..**

'డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ మహా విగ్రహాన్ని నిర్మించి ఆవిష్కరించడం గొప్ప విషయం, ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. డాక్టర్ అంబేద్కర్ పుట్టుక వారు చేసిన కృషి వారి చరిత్రే భారత దేశం గురించి వివరిస్తుంది. అటు యుకెలోనూ ఇటు ఇండియాలోనూ నాటి పరిస్థితుల్లో అంబేద్కర్ ప్రదర్శించిన సహనం, సమానత్వం కోసం వారి పట్టుదల,వారి ఆలోచనలు, కార్యాచరణ,విరామమెరుగని వారి రచనా వ్యాసంగం మహోన్నతమైనవి. నాడు కొనసాగుతున్న కాలం చెల్లిన సాంప్రదాయ మూస ధోరణులను పక్కకు తోసి, ఎటువంటి వివక్షకు తావులేకుండా అన్ని వర్గాలను, సమానత్వంతో కూడిన సమ్మిళితాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ,బహుళత్వం దిశగా సమాజాన్ని నడిపించేందుకు... వారి ఆలోచనలకు రూపమిచ్చి నవీన భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, పితామహుడుగా భారత దేశ పురోగమనానికి కొనసాగింపుగానే వారు రాజ్యాంగాన్ని నిర్మించారు. భవిష్యత్తు తరాల కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దార్శనికతను మనం ఇంకా కూడా పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నాం. మూఢవిశ్వాసాలకు తావు లేకుండా,భారత ప్రజల అభివృద్దే ధ్యేయంగా వారు రాజ్యాంగాన్ని రచించారు. యుకె లోని తెలంగాణకు చెందిన సామాజిక సంస్థలతో కలిసి పని చేయడం నాకు గర్వంగా భావిస్తున్నాను.' అని తన లేఖలో తెలి పారు. 'మిమ్మల్ని యుకెలో త్వరలోనే చూడాలను కుంటు న్నాము. మీ స్పూర్తిదాయక ప్రసంగాన్ని వినాలని కోరుకుంటు న్నాము' అని పేర్కొంటూ వీరేంద్రశర్మ తన లేఖలో ముగించారు.

**వీరేంద్ర శర్మ గురించి** పంజాబ్‌కు చెందిన 76 యేళ్ల వీరేంద్రశర్మ తన చిన్ననాడే యుకె వలస వెళ్లారు. జీవనభృతి కోసం అక్కడ బస్ కండక్టరుగా ఉద్యోగం కూడా చేశారు. తర్వాత కాలం లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన వీరేంద్రశర్మ పలు సామాజిక సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజాదరణ పొందుతూ అలా అంచెలంచలుగా ఎదుగుతూ లేబర్ పార్టీ తరఫున 2007లో ఎంపిగా గెలిచి యుకె సౌతాల్ ఈలింగ్ నుంచి పార్లమెంట్‌సభ్యునిగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.

# అకాల వర్షం, వడగళ్లతో రైతుల కడగండు దెబ్బతిన్న పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలంగాణలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు అన్నదాతలకు కడగండ్లను మిగుల్చుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం కురిసన వర్షాలు, వడగండ్ల వానలకు వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి తోటలు తదితర పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను చూసి రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. చేతికంది వచ్చిన పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నిజామాబాద్, సిద్దిపేట్, హన్మకొండ, కామారెడ్డి, భూపాలపల్లి, కరీంనగర్, జగిత్యాల తదతర జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఆయా జిల్లాల్లో కురిసిన వర్షాలకు పంట చేలల్లోకి నీరు చేరడంతో ధాన్యం తడిసి ముద్దయింది. కోసిన వరి ధాన్యం కళ్లాల మీద ఉండగానే తడిసి పోయింది. రోడ్లు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, కళ్లాల మీద ఆరబోసిన ధాన్యం నీటి పాలయ్యింది. అలాగే ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు వర్షార్పణం అయ్యాయి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క ఈదురు గాలులకు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. అంతంత మాత్రంగా ఉన్న కాయలు మళ్లీ రాలిపోగా, పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి.

# 'కస్టడీ' నుంచి సెకండ్ సింగిల్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ. మే 12న థియేటర్లలోవిడుదల కానుంది.. ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. పోలీసుల గొప్పతనాన్ని తెలిపే ఫస్ట్ సింగిల్ సూపర్‌హిట్ అయ్యింది..తాజాగా ఈచిత్రంసెకండ సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. టైమ్ లెస్ లవ్ అనే పాటను ఈ నెల 23న విడుదల



చేయనున్నారు.. ఇళయరాజా, ఆయన కుమారుడు యువన్ శంకర్ రాజా ట్రాక్ స్కోర్ అందించారు. పోస్టర్ సూచించినట్టుగా ఇది రెట్రో స్టయిల్ నంబర్‌గా ఆకట్టుకుంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈచిత్రానికి ఎస్ఆర్ కతీర్ సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు.

**అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ స్టైలిష్ స్పై యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఈనెల 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకరప్రతిష్టాత్మకగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యలోహీరో అఖిల్ అక్కినేని చిత్ర విశేషాలను తెలిపారు.**



# 'ఏజెంట్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి

**ఏజెంట్ జర్నీ ఎలా మొదలైంది?**
నాకు లార్జన్ దేన్ లైఫ్, యాక్షన్ సినిమాలు అంటే ఇష్టం. మోస్ట్‌ఎలిజిబుల్ బ్యాచిలర్ చేస్తున్నపుడు ఎక్కడోవిన్న వెలితి.. ఆ సినిమా చాలా మంచి విజయం అందుకుంది.. నాకు యాక్సెప్టెన్స్ చాలా వరకు పెరిగింది. అయితే పర్సనల్‌ఘా నాకు ఇష్టమైన జోనర్ యాఓన్ లాక్ డౌన్ సమయంలో ఏంచేద్దామనే ఆలోచనలోఉననపుడు దర్శకుడు సురేందర్‌రెడ్డిగారినికలవటం జరిగింది.. అప్పటికే కథ ఇంకా తెలీదు.. కానీ ఏదైనా కొత్తగా ఫ్రెష్‌గా చేయాలని మాత్రం నిశ్చయించుకున్నాను.. ఒక కొత్తతరహా యాక్షన్ సినిమా చేసి ఫ్రెష్ కంటెంట్‌ని ఇవ్వాలనే ప్రయత్నంతో స్పై జోనర్‌ను ఎంపిక చేసుకుని ఏజెంట్ జర్నీమొదలైంది.


**మీ కుటుంబానికి ప్రేమకథలు బాగా నప్పుతాయి.. కానీ మీరు మాత్రం మాస్ యాక్షన్‌సినిమాలను ఇష్టపడటానికి కారణం?**
కారణం అంటే ఏం చెప్తాం... పలానా కలర్ ఎందుకు ఇష్టం అంటే ప్రత్యేకించి కారణాలు చెప్పలేం కదా.. చిన్నప్పటి నుంచియాక్షన్ సినిమాలే ఇష్టం.. రాజమౌళి గారిసినిమాలు అంటే పిచ్చి

**బాలనటుడిగా సిసింద్రీ అనే యాక్షన్ సినిమాచేశారు కదా?**
అపుడు నాకు 16 నెలలు.. అసలుఏం గుర్తులేదు(నవ్వుతూ).. ఇపుడు కూడ కొందరు సిసింద్రీ అని పిలుస్తారు.

**మీ నాన్నలా మంచి పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నారా?**
ఇప్పటికే నా ఆలోచన దృక్పథం ఏమిటంటే. అఖల్ సినిమాకు థియేటర్‌కి వస్తే ప్రేక్షకులకు ఎక్స్ట్రీమ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి.. చాలా హార్డ్‌వర్క్‌చేసి , సినిమాకు ఏడాది రెండేళ్లు పట్టినా.. ప్రేక్షకులకు థియేటర్‌లోగొప్ప అనుభూతి ఇచ్చే చిత్రాలు చేయాలని ఉంది..

**ఇది వరకు కొన్ని యాక్షన్ సినిమాలు వచ్చాయి.. వాటికి ఏజెంట్ కొత్తగా ఉంటుందా?**
ఏజెంట్ చాలా ప్రత్యేకమైన చిత్రం.. మమ్ముట్టి గారు లాంటి స్టార్‌ను ఎందుకు తీసుకున్నామో విడుదల తర్వాత మీకే తెలుస్తుంది.. ఇది కేవలం ఒక్క హీరో వైపు నుంచే నడిచే సినిమా కాదు. మూడు పాత్రలు మధ్య ఇంటెన్స్ డ్రామా జరిగే సినిమా ఇది.. మమ్ముట్టిగారి పాత్రతో నేనుప్రేమలోపడిపోయాను.. అంత అద్భుతంగా వచ్చింది కథ ఓ కొత్త ప్రపంచంలో జరుగుతుంది.. కంప్లీట్‌గా న్యూ సెటప్ . కచ్చితంగా ఏజెంట్‌కు ఓ కొత్త అనుభూతి ఇస్తుంది..

**అనిల్ సుంకర నిర్మాణంలో చేయటం ఎలా అన్పించింది?**
అనిల్‌గారు చాలా ప్యాషనేట్ , డేరింగ్ ప్రొడ్యూసర్.. చాలా సపోర్ట్ ..అలాంటి నిర్మాతలు చాలా అదరుగా ఉంటారు. తప్పకుండా ఆయనతో మరో సినిమా చేస్తాను.



# అక్షయ తృతీయ సందర్భంగా పవర్‌ఫుల్ పోస్టర్

అక్షయ తృతీయ సందర్భంగా అందరికీ శ్రేయస్సులు కలగాలని కోరుకుంటూ ఆదిపురుష్ మూవీ నుంచి జై శ్రీరామ్ నామం ప్రతిధ్వనించేలా ఒక లిరికల్ ఆడియో క్లిప్‌ను మేకర్స్ విడుదలచేశారు. సంగీత ద్వయం అజయ్ అతుల్ స్వర పరిచిన ఈ గీతాన్ని హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేశారు. భక్తి పాటలు కంపోజ్ చేఉయటంలో ది బెస్ట్ అన్పిం చుకున్న ఈ మ్యూజిక్ ద్వయం మరోసారి అద్భుతమైన ట్యూన్‌తో ఆకట్టుకున్నారు. ఈపాట సినిమాకే కాకుండా ఏళ్ల తరబడి విన్పించేలా, జై శ్రీరామ్ అనే నినాదం మార్మో గేలా ఉండబోతోంది.. ఈ ట్రాక్‌కు అనుగుణంగా రాఘవ్‌గా ప్రభాస్ అద్భుత పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీరాములు శౌర్యం, శక్తి బలం కన్పిస్తోంది.. ఓం రౌత్ దర్శకత్వం వహిం చారు. ఈచిత్రం ఈఏడాది జూఇన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'మాయా మశ్చీంద్ర' టీజర్‌ను లాంచ్ చేసిన సూపర్‌స్టార్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మాయా మశ్చీంద్రలో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్, ఫిల్మ్‌మేకర్ హర్షవర్ధన దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిశ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్‌రామ్మోహనరావు నిర్మించారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు. టీజర్‌లో సుధీర్‌బాబు మూడు పాత్రలు, వాటి క్యారెక్టరైజేషన్‌ను పరిచయంచేసేలా ఉంది.. దుర్గ జీవితంలో గర్ల్‌ఫ్రెండ్ కావాలని తపిస్తుంటాడు.. డీజే ఏవో కారణాల వల్ల అమ్మాయిలను వద్దనుకుంటాడు. పరశురామ్ ఈ ఇద్దరినీ చంపాలనుకునే



డెడ్లీ ఓల్డ్ డాన్, టీజర్ అసాధారణంగా అదే సమయంలో వినోదాత్మకంగా ఉంది.. మిర్నాళిని రవి, ఈషారెబ్బా గ్లామరస్‌గా కన్పించారు.. హర్షవర్ధన్ యూనిక్ కథతో పాత్రలను ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.

# 'రామబాణం' థర్డ్‌సింగిల్

గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్నహ్యాట్రిక్ మూవీ రామబాణం... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీవిశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రంలో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది. తాజాగా మేకర్స్ ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ థర్డ్ సింగిల్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 24న నువ్వే నువ్వే పాటను విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు అనౌన్స్ మెంట్ పోస్టర్‌ను విడుదలచేశారు. జగపతి బాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తు న్నారు. మే 5న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది



# ఐశ్వర్య రాజేష్ 'ఫర్హానా' టీజర్



డ్రీమ్ వారియర్‌పిక్చర్స్ మరో యూనిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్యరాజేష్ ప్రధాన పాత్రలో డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ నిర్మించిన చిత్రం ఫర్హానా.. తమిళంలో సూపర్‌హిట్ చిత్రాలను అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన్న ఈచిత్రం టీజర్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో ఐశ్వర్యరాజేష్ కాల్ సెంటర్‌ఉద్యోగిగా నటిస్తోంది.. విమన్ సెంట్రిక్ సినిమాలో ఫర్హానా సరికొత్తగా కన్పిస్తోంది.. ఈచిత్రంలో సాధారణ మహిళల అనుభవాలు, వారి దృష్టి కోణం ప్రజెంట్ చేసేలా ఉంటుంది.. ఈ కథ ఐశ్వర్యపాత్ర చుట్టూ తిరుగుతుందని మేకర్స్ తెలిపారు.ఆమె ఆ పాత్రను అద్భుతంగా చేశారన్నారు. మే 12న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఫర్హానా విడుదల కానుంది.

# 'భీమదేవరపల్లి బ్రాంచి' ఎల్లమ్మ పాట



ఎబి సినిమాస్ , నిహాల్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్లగమాన్ ప్రధానపాత్రల్లో నటించారు. రమేష్‌చెప్పాల దర్శకత్వం వహించారు. డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ,సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించటం విశేషం.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఇటీవల ప్రముఖులకు ప్రివ్యూషోను ప్రదర్శించారు.. నిర్మాత మాట్లాడుతూ, మంచి కథను కామెడీ వేలో చెప్పటం వల్ల ప్రేక్షకులకు రీచ్ అవుతుందని అన్నారు.

# 'విరూపాక్ష'కు మెగాస్టార్ అభినందన



సుప్రీమ్ హీరోసాయిధరమ్‌తేజ్ నటించిన తాజా చిత్రం విరూపాక్ష.. ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ బజ్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన అవుతోంది.. బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ప్రేక్షకుల అభినందనలతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న ఈచిత్రంలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటించింది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించారు.. యువనిర్మాత బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి ,సుకుమార్ రైటింగ్స్ సంస్థల సంయుక్త నిర్మాణంలో సక్సెస్‌ఫుల్ నిర్మాత బివిఎస్ ఎన్‌ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈచిత్రం విజయాన్ని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి, హీరో సాయిదరమ్‌తేజ్‌కు, చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. విరూపాక్ష చిత్రానికి వస్తున్న అద్భుతమై స్పందన చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. సాయిధరమ్‌తేజ్‌మళ్లీ ఓ బ్లాక్‌బస్టర్ విజయంతోప్రేక్షకుల ముందుకు రావటం హ్యాపీగా ఉందన్నారు.. టోటల్ యూనిట్‌కు హృదయపూర్వక అభినందనలు అంటూ మెగాస్టార్ తన ఆనందాన్ని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు.

# 'నాంది' కంటే 10రెట్లు ఇంటెన్స్ ఉంటుంది: అల్లరి నరేష్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్ , విజయ్ కనకమేడల మరోయూనిక్ , ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు. షైన్‌స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. ఇప్పటికేప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచింది.. మే 5న ఈచిత్రం విడుదల కానుంది.. కాగా ట్రైలర్‌ను ఖమ్మంలో ఘనంగా విడుదల చేశారు.. ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం తన కెరీర్‌లో 60వ చిత్రమన్నారు.. ఈచిత్రం టీం మొత్తం



హార్డ్‌వర్క్‌చేసిందన్నారు.. నిర్మాతలు పెద్ద బ్యానర్‌లో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందనానరు. మే 5న ఈచిత్రం మీముందుకు రాబోతోందని అన్నారు.. ఉగ్రంలో మిస్సింగ్ కేసుల గురించిచెప్పటం జరిగిందన్నారు. చాలా రీసెర్చ్ చేసిన కథ అన్నారు. నాంది కంటే పది రెట్లు ఇంటెన్స ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, దర్శకుడు విజయ్ కనకమేడల, నిర్మాత హరీష్ పెద్ది, అబ్బూరి రవి, తూమ్ వెంకట్ తదితరులు మాట్లాడారు.

# 'సెల్ఫిష్' నుంచి చైత్రగా ఇవానా పరిచయం

తొలిచిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్నయంగ్ హీరో అశిష్‌రెడ్డి, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్..తో వస్తున్నారు. ఇందులో ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. గతంలో విడుదల చేసిన పోస్టర్లలో రెక్లెస్ యాటిట్యూడ్ చూపించారు.. ఇపుడు ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇవానాను చైత్ర పాటలో పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇవానా ఏదో ఆందోళనలో ఉన్నట్టుగా కన్పించగా, ఆశిష్ ఆమెను తదేకంగా చూస్తున్నట్టు కన్పించారు.. ఐడీ కార్డ్ సూచించినట్టుగా ఇవానా ఇందులో ఫైనాన్షియల్ ఎనలిస్ట్‌గా కన్పిస్తోంది.. ఈ కథ హైదరాబాద్‌లోని పాతబస్తీలో జరుగుతుంది.. ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తిగా కన్పిస్తారు.. అతను జీవితంలో తీపిని మాత్రమే కోరుకునే వ్యక్తిగా ఉంటాడు. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.



# హారర్ కామెడీ కాన్సెప్ట్‌తో ఓ మంచి ఘోస్ట్

తెలుగు తెరపై మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎన్నో సినిమాలకు పనిచేసి,మరెన్నో విలువైన పాట లను అందించిన అనూప్ రూబెన్స్ సమర్పణలో మార్క్‌సెట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డాక్టర్ అభినికా ఐనబా తుని నిర్మాతగా శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఓ.ఎం.జి ( ఓ మంచి ఘోస్ట్) హారర్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఈమేరకు ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్స్‌ను ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ చేతులమీదుగా ప్రారంభించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. తన చేతుల మీదుగా పోస్టర్‌ను రివీల్ చేయటం సంతోషంగా ఉందన్నారు.. సినిమా పోస్టరే చాలా ఆసక్తికరంగా ఉందని చెప్పారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, దర్శకుడు శంకర్ మార్తాండ , మాట్లాడుతూ, ఇది కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.



# ఈనెలాఖరున రాబోతున్న 'విద్యార్థి'

చేతన్ చీను, బన్నీ వోక్స్ జంటగా నటించిన చిత్రం 'విద్యార్థి'.. మధు మ దాసు దర్శకత్వంలో మహాస్ క్రియేషన్స్ పతాకంపై ఆళ్ల వెంకట్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. నిర్మాత డిఎస్ రావు ఆధ్వర్యంలో ఈనెల 29న ఈచిత్రం విడుదలచేస్తున్నారు.. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోడిఎస్ రావు మాట్లాడారు.. ఈచిత్రంఆద్యంతం ఉత్కంఠగా ఉందన్నారు.. దర్శకుడికి ఇదితొలిచిత్రమైనా చాలా లావిష్‌గా తీశారన్నారు.చేతన్ మంచి స్టార్ అవుతాడని అన్నారు. ఈసినిమాపై నమ్మకంతో విడుదల చేయటానికి ముందుకొచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు మధు మాదాసు, హీరో చేతన్ చీను తదితరులు మాట్లాడారు. త్వరలో ప్రీరిలీజ్ వేడుక జరిపి ఈచిత్రాన్నిఈనెల 29న విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.



# వేసవిలో మామిడి..



## మ్యాంగో లస్సీ

మామిడి పండు చూడగానే నోరూరుతుంది. అయితే మండు వేసవిలో మామిడి పండుతో చల్లని చల్లని లస్సీ చేసుకొని తాగితే ఎంతో ఉపశమనంగా అనిపిస్తుంది.

**కావలసినవి :** తాజా మామిడి గుజ్జు– ఒక కప్పు, యోగర్ట్– ఒక కప్పు, చల్లని పాలు లేదా నీళ్లు– సగం కప్పు, చక్కెర– రెండు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి – పావు టీస్పూన్, అలంకరణ కోసం కొద్దిగా పిస్తా.

**తయారీ:** మిక్సీలో మామిడి పండు గుజ్జు వేసి మెత్తని పేస్టులా చేసుకొని ఒక పెద్ద గిన్నెలోని తీసుకోవాలి. ఇప్పుడు అదే గిన్నెలో యోగర్ట్ తరువాత చల్లని పాలు లేదా నీళ్లు పోయాలి. చక్కెర, యాలకుల పొడి కూడా వేసి బాగా కలపాలి. మ్యాంగో లస్సీని గ్లాసులో పోసి పిస్తాతో అలంకరించి సర్వ్ చేయాలి.

## మ్యాంగో ఐస్‌క్రీమ్



**కావలసినవి :** పాలు– ఒకకప్పు, క్రీమ్– మూడు కప్పులు, మామిడిపండు గుజ్జు – ఒక కప్పు, మామిడిపండు ముక్కలు – ఒక కప్పు, కస్టర్డ్ పౌడర్ – ఒక టేబుల్‌స్పూన్, వెనీలా – ఒక టేబుల్ స్పూన్, పంచదార–ఒక కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో పావు కప్పు పాలు తీసుకొని, అందులో కస్టర్డ్ వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. మిగిలిన పాలను మరొక పాత్రలో తీసుకొని పంచదార వేసి వేడి చేయాలి. పంచదార కరిగి, పాలు మరుగుతున్న సమయంలో కస్టర్డ్ మిశ్రమం వేసి కలుపు కోవాలి. కాసేపు మరిగిన తరువాత స్టవ్‌పై నుంచి దింపుకొని చల్లారనివ్వాలి. తరువాత మ్యాంగో ప్యూరీ, మామిడిపండు ముక్కలు క్రీమ్, వెనీలా వేసి కలుపుకోవాలి. మూత గట్టిగా ఉండే పాత్రలోకి మిశ్రమాన్ని మార్చుకుని ఫ్రిజ్‌లో పెట్టాలి. కాసేపయ్యాక ఫ్రిజ్‌లో నుంచి తీసి బాగా కలియబెట్ట మళ్లీ ఫ్రిజ్‌లో పెట్టి మ్యాంగో ఐస్‌క్రీమ్ సర్వ్ చేయాలి. ❑

## ఆమ్ పన్నా



పచ్చి మామిడి కాయలతో చేసే ఈ డ్రింక్‌ను ఒకసారి రుచిచూస్తే మళ్లీ మళ్లీ తాగుతారు. ఆమ్ పన్నాను ఎలా తయారు చేయాలంటే..

**కావలసినవి :** పచ్చి మామిడికాయలు–రెండు, పంచ దార–కొద్దిగా, ఉప్పు–ఒక టీస్పూన్, బ్లాక్ రాక్ స్టాల్, జీలకర్ర పొడి– రెండు టీస్పూన్లు, పుదీనా ఆకులు– కొన్ని, ఐస్‌క్యూబ్స్ – తగినన్ని.

**తయారీ విధానం :** మామిడికాయల లోపలి భాగం మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. చల్లారిన తరువాత మామిడికాయల తొక్కతీసి, లోపలి భాగాన్ని గుజ్జుగా చేయాలి. ఇప్పుడు మిక్సీలో మామిడికాయ గుజ్జు వేసి, పంచదార, ఉప్పు, బ్లాక్ రాక్‌సాల్ట్, జీలకర్రపొడి వేసి బ్లెండ్ చేసుకోవాలి. పుదీనా ఆకులతో గార్నిష్ చేసుకుని ఐస్‌క్యూబ్స్ వేసి చల్లగా ఉండగానే తాగాలి.

# తనను తాను త్యాగం చేసుకొని..

**ఇంట్లో ఒక ఐఎఎస్ అధికారం ఉంటేనే గొప్ప అలాంటిది ఆ ఇంట్లో ఇద్దరున్నారు. ఇద్దరూ అమ్మాయిలు. వాళ్లని కలెక్టరమ్మలని చేయడం కోసం వాళ్లమ్మ చేసిన త్యాగం కూడా చిన్నదేం కాదు. ఆమె కూడా యూపిఎస్సీ విజేతనే. ఇంతకీ ఆ తల్లీ కూతుళ్లు ఎవరు? ఆమె చేసిన త్యాగం ఏంటి? టీనా దాబీ, రియాదాబీ.. వాళ్లమ్మ హిమానీకాంబ్లే.. ఇప్పుడు ఎంతోమందికి స్ఫూర్తిగా మారారు.**



రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది టీనాదాబీ. అదే రాష్ట్రంలోని.. అల్వార్‌కి కలెక్టర్ రియాదాబీ. టీనా 2016 టాపర్‌గా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించింది. అప్పటికి రియా హైస్కూల్ విద్యార్థిని. అక్క సాధించిన విజయం. అమెలోనూ ఐఎఎస్ సాధించాలన్న స్ఫూర్తిని రగిల్చింది. అలా రియా కూడా 2020లో సివిల్స్ సాధించింది. ఈ అక్కాచెల్లెళ్లిద్దరికీ యువతలో ఎంత ఫాలోయింగ్ ఉందంటే.. ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్లలో లక్షలమంది వీళ్లని అనుసరిస్తుంటారు. టీనాకి ఇన్‌స్టాలో 16 లక్షలు, ట్విట్టర్‌లో నాలుగు లక్షలమంది అనుసరిస్తున్నారు. చెల్లెలు రియాకి ఇన్‌స్టాలో ఐదున్నరలక్షల మందికి పైగా అభిమానులున్నారు. అందుకే వీళ్లని అభిమానంగా సెలబ్రిటీ కలెక్టరమ్మలంటారంతా! వీళ్లిద్దరినీ తీర్చిదిద్దిన గొప్పతనం తల్లి హిమానీ కాంబ్లేదే. ఇందుకోసం ఆమె తన కెరియర్‌నే వదులుకున్నారు.

**తన కలని త్యాగం చేసి..** టీనా, రియాలు చదువుల్లో చురుగ్గా ఉండటం చూసి తన కెరియర్‌నే త్యాగం చేశారు హిమానీ కాంబ్లే. భూపాల్‌లోని మౌలానా అజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టాపర్ ఆమె. యూపిఎస్సీ రాసి ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఆఫీసర్ అయ్యారు. ఎన్నో కలలు, ఆశయాలతో ఐఈఎస్ అయిన ఆమె పిల్లల లక్ష్యాలకు ప్రాధాన్యమిచ్చారు. ఉద్యోగం చేస్తూ కూడా పిల్లలను చదివించొచ్చు. కానీ వాళ్ల కోసం తన పూర్తి సమయాన్ని కేటాయించాలనుకున్నారు. యూపిఎస్‌సి కొట్టడం ఎంత కష్టమో నా కంటే ఎక్కువగా ఎవరికి తెలుసు? అందుకే పిల్లల కలలని నిజం చేయడం కోసం నా ఉద్యోగం వదలుకున్నా అంటారామె. నాన్న బిఎస్ఎన్ఎల్‌లో జనరల్ మేనేజర్. అమ్మ మా చదువుల కోసం వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంది. ఆడపిల్లలు మగ పిల్లలకన్నా తీసిపోరని పదేపదే చెప్పింది. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి, ఆ దిశగా అడుగులేయడా నికి పూర్తి స్వేచ్ఛనిచ్చింది.



ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవడమెలాగో మాకు అమ్మే నేర్పింది. తనను తాను త్యాగం చేసుకొని మమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దన అమ్మకంటే మాకెవరూ ఎక్కువకాదు'ని చెబుతుంది టీనా.

**టాపర్‌గానే కాదు..** గూగుల్‌లో అత్యధికంగా వెతికే సెలబ్రిటీల జాబితాలో టీనా కూడా ఒకరు సివిల్స్ టాపర్‌గా నిలిచే నాటికి ఆమెకు 22 ఏళ్లే. మొదటి సారి ఓ దళిత అమ్మాయి టాపర్ అయ్యిందంటూ ప్రశంసలు వెల్లువెత్తాయి. అది మొదలు ఐఎఎస్ కావాలని కలలు కనే లక్షలాదింది ఆమెని అనుసరించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఆమె వివాహం. రెండో పెళ్లి కూడా పెద్ద సంచలనమే. అయినా ఆమెని అనుసరించేవారి సంఖ్య ఏ మాత్రం తగ్గలేదు. కలెక్టర్‌గా ఆమె నిర్ణయాలనినే కాదు తన స్టైల్‌ని అభిమానించే వాళ్లూ ఎక్కువే . ఆమె పెట్టే ఒక్కో వీడియోకి లక్షల వీక్షణలుంటాయి.

**చెల్లితో కలిసి...** పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం ప్రధానాంశాలుగా సాగే అమృతసేన్ రచనలంటే టీనాకి చాలా ఇష్టం. ఆ పుస్తకాల ప్రభావంతోనే ప్రజాసేవలో అడుగుపెట్టానంటుంది టీనా. పుస్తకాలు చదివే సైఆమాజికపరమైన ఎన్నో అంశాలపై అవగాహన, స్ఫూర్తి పొందా. విధుల్లో పారదర్శకంగా ఉండటానికి అవే కారణం. మనల్నిచూసి మరికొందరు స్ఫూర్తి పొదాలనుకుంటా' అని చెప్పే టీనా సమయం ఉన్నప్పుడల్లా మధుబని చిత్రాలని వేసి ఒత్తిడిని దూరం చేసుకుంటుందట. ఇక అక్క ప్రభావంతో ఐఎస్ అయిన రియా రాజస్థాన్ గ్రామాల్లో ఎంతోమది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. పిల్లల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నందుకు ఆ అధికారులని సస్పెండ్ చేసి సామాజిక మాధ్యమాల్లో లక్షలమంది అభిమానులని సంపాదించుకుంది. ❑

## చెలి చిట్కా

గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑



# అందమైన కళ్ల కోసం క్రీమ్



**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుంటుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్లు ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్స హిస్తుంది. ❑

# నాన్‌వెజ్ పచ్చళ్లు

## చికెన్ పచ్చడి..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్: కిలో, కారం: కప్పు, ఉప్పు: ముప్పావు కప్పు, గసగసాలు: 3 టేబుల్‌స్పూన్లు, అల్లం:50 గ్రా, వెల్లుల్లి: పావుకిలో, నిమ్మరసం, అరకప్పు, జీలకర్ర పొడి– టీస్పూను, మెంతిపొడి, టీస్పూను, జీలకర్ర:2 టీస్పూన్లు, ఆవాలు:2 టీస్పూన్లు, పసుపు: టీస్పూను, నూనె:సరిపడా, మసాలా కోసం: ధనియాలు: 3 టేబుల్‌స్పూన్లు, లవంగాలు: ఆరు, దాల్చినచెక్క, రెండు అంగుళాలముక్క, యాలకులు: టీస్పూను, అనాసపువ్వు: ఒకటి 'ఇవన్నీ బాణలిలో ఓ రెండు నిమిషాలు వేయించి చల్లారాక పొడి చేయాలి), నూనె అరకిలో

**తయారుచేసే విధానం :** ● గసగసాలు వేయించాలి. మిక్సీలో వేసి మెత్తగా అయ్యాక అల్లంవెల్లుల్లి కూడా వేసి తిప్పాలి. ●. చికెన్ ముక్కల్ని ఉప్పు, పసుపు వేసికడిగి పక్కన ఉంచాలి. బాణలిలో నూనె వేసి ముక్కల్ని కొంచెంకొంచెంగా వేసి మీడియం మంటమీద బాగా వేయించాలి. తరువాత బాణలిలో నాలుగైదు టేబుల్‌స్పూన్ల నూనె మాత్రమే ఉంచి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. తరవాత అల్లంవెల్లుల్లిముద్ద, పసుపు, గరంమసాలా వేసి బాగా వేయించి చల్లారనివ్వాలి. ● ఇప్పుడు వెడల్పాటి గిన్నెలో కారం, ఉప్పు, జీలకర్రపొడి, మెంతిపొడి వేసి కలపాలి. ఆరిన తరవాత వేయించిన పోపు, వేయించి పక్కన ఉంచిన చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం సరిపోలేదనుకుంటే మరికాస్త నిమ్మరసం పిండుకుంటే సరి.

## మటన్ పచ్చడి



**కావలసినవి :** మటన్‌ముక్కలు : పావుకిలో, ఉప్పు:తగినంత, మంచినీళ్లు: అరకప్పు, అల్లం తురుము: టేబుల్‌స్పూను, వెల్లుల్లి రెబ్బలు: 50 గ్రా.. గసగసాలు: టేబుల్‌స్పూను, జీలకర్రపొడి: అరటీస్పూను, మెంతిపొడి, అరటీస్పూను, కారం: పావుకప్పు, నూనె: సుమారుగా కప్పు, మసాలాకోసం: ధనియాలు: టేబుల్‌స్పూను, యాలకులు: రెండు, లవంగాలు: రెండు, అనాసపువ్వు: కద్దిగా, దాల్చిచెక్క, అంగుళం ముక్క.

**తయారు చేసే విధానం :...** ● మసాలాకోసం తీసుకున్నవన్నీ వేయించి పొడిచేసి ఉంచాలి. ● మటన్‌ముక్కల్ని కడిగి ఉప్పు, పసుపు జోడించి కుక్కర్‌లో వేసి నీళ్లు పోసి ఉడికించాలి. ● తరవాత బాణలిలో నూనె వేసి మటన్ ముక్కలు బాగా వేయించి తీయాలి. అందులోనే అల్లం వెల్లుల్లి, గసగసాల ముద్ద వేసి వేగనివ్వాలి. తరవాత మసాలాపొడి, పసుపు వేసి వేగాక వేయించి దించి చల్లారనివ్వాలి. ● ఓ గిన్నెలో ఉప్పు, కారం, మెంతిపొడి, జీలకర్రపొడి వేసి కలపాలి. తరవాత వేయించిన మటన్ ముక్కలు వేసి కలపాలి. ఇప్పుడు వేయించిన అల్లంవెల్లుల్లి గసాలముద్ద, మసాలా మిశ్రమం వేసికలపాలి. చివరగా నిమ్మరసం పిండితే సరి.

## చేప పచ్చడి



**కావలసినవి :** చేపముక్కలు:అరకిలో, పసుపు: టీస్పూను, కారం : 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు :తగినంత, నూనె: అరకప్పు, ఆవాలు : అరటీస్పూను, మెంతులు : అరటీస్పూను, అల్లంవెల్లుల్లి : 2 టేబుల్‌స్పూన్లు, మిరియాలపొడి : టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి : ఐదు, కరివేపాకు రెబ్బలు : ఎనిమిది.

**తయారుచేసే విధానం ....** ● చేపముక్కలకు టీస్పూను కారం, అరటీస్పూను మిరియాలపొడి, పావుటీస్పూను పసుపు, కొద్దిగా ఉప్పు పట్టించి సుమారు అరగంటసేపు నాననివ్వాలి. ●. బాణలిలో నూనె వేసి చేపముక్కల్ని వేయించి తీయాలి. అడుగున కాస్త నూనె ఉంచి అందులో ఆవాలు, మెంతులు, కరివేపాకు వేసి వేయించాలి. మిగిలిన కారం, మిరియాలపొడి, పసుపు ఉప్పు వేసి కలపాలి. తరవాత అందులో వేయించిన ఏపముక్కలు వేసికలపాలి.

## రొయ్యల పచ్చడి



**కావలసినవి :** పొట్టు తీసిన రొయ్యలు : పావుకిలో, ఉప్పు: తగినంత, కారం : 2 టేబుల్‌స్పూన్లు, పసుపు : అరటీస్పూను, నూనె: సరిపడా, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి : రెండు కరివేపాకు : 2 రెబ్బలు, ఆవాలు : టీస్పూను, మెంతులు: టీస్పూను, గరంమసాలా : టీస్పూను.

**తయారు చేసే విధానం :** ● రొయ్యల్ని శుభ్రంగా కడిగి, కొద్దిగా ఉప్పు, టేబుల్‌స్పూను కారం, చిటికడు పసుపు పట్టించి ఓ గంటసేపు నాననివ్వాలి. ● నాన్‌స్టిక్‌పాన్‌లో ఆవాలు, మెంతులు వేసి వేయించాలి. చల్లారాక మిక్సీలో వేసి పొడి చేసి పక్కన ఉంచాలి. ● బాణలిలో నూనె వేసి కాగాక రొయ్యలు వేసి అందులోని నీరంతా ఆవిరైపోయేవరకే వేయించాలి. తరవాత వాటిని పక్కకు తీసి పూర్తిగా చల్లారనివ్వాలి. ● మరో బాణలిలో కప్పు నూనె వేసి చిటపట న్నాక అల్లంవెల్లుల్లి వేసి వేయించాలి. తరవాత పచ్చిమర్చి, కరివేపాకు కూడా వేసి వేగాక మిగిలిన పసుపు, కారం, గరంమసాలా వేసి ఓ నిమిషం వేయించి చల్లారనివ్వాలి. తరవాత అందులో వేయించి తీసిన రొయ్యలు వేసి బాగా కలిపి నిమ్మరసం

# కీడుకు ప్రతికీడు చేయకు..

'బాధపడువారికి చేయబడిన బలాత్కారమును బట్టియు దరిద్రుల నిట్టూర్పులను బట్టియు నేనిప్పుడే లేచెదను రక్షణను కోరుకొనువారికి నేను రక్షణ కలుగజేసెదను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు' (కీర్తన 12:5). విశ్వాసులకు అనేక శ్రమలు, హింసలు, బాధలు కలుగుతుంటాయి. అయితే ప్రతీకారానికి మనం పూనుకోకూడదు. 'కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు, మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటిని గూర్చి ఆలోచన కలిగి యుండుడి. శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి–పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది. కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటె అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము..కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:17–21). మన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో, మన సహపనివారితో, తోటివిశ్వాసులతో ఇబ్బందులు ఎదురవుతుంటాయి.



మనల్ని ఆత్మీయంగా బలపరిచేందుకు దేవుడే వారిని మనకు వ్యతిరేకంగా మార్చవచ్చు. అవును సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడే మనం దేవుడి శక్తిని ఆశ్రయించగలం. ఆయన సన్నిధిలో భారంగా ప్రార్థించగలం. అయితే మనలోని భావోద్వేగాలు కొన్నిసార్లు దేవుడి నిర్ణయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేలా ప్రేరేపిస్తుంటాయి. తద్వారా తోటివారితో వాదోపవాదాలకు దిగడమేకాకుండా కోపాన్ని ప్రదర్శించవచ్చు. లేదా వారిపై ప్రతీకారచర్యలకు పూనుకోవచ్చు. కాబట్టి తొందరపడి మనం ఎలాంటి కీడుకు ప్రతికీడుకు పూనుకోకుండా, సమస్తం చేయగల సమర్థవంతుడైన దేవుడికే వదిలివేయాలి. కొన్నిసార్లు మనం నిందల్ని, అవమానాలను సైతం భరించాల్సి రావచ్చు. అయినా పర్వాలేదు. సహనంతో దేవుడిపై విశ్వాసంతో మౌనంగా ఉండడమే అన్నింటికంటే ఉత్తమమైనది. విదేశాల్లోని కొన్ని దేశాల్లో ఎవరికైనా కోపం వస్తే వెంటనే బెడ్‌రూమ్‌లోకి వెళ్లి కొద్దిసేపు మౌనంగా, ఒంటరిగా గడిపేపి రావాలి. ఈ అలవాటును తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పుడే నేర్పిస్తుంటారు. ఇది మంచిది కూడా. ఇదే విధానాన్ని మనం అన్ని స్థలాల్లో పాటిస్తే ఇంకా మంచిది. అయితే మనల్ని ద్వేషించేవారి రక్షణ గురించి తప్పనిసరిగా మనం ప్రార్థించాలి. మనం కూడా ఒకప్పుడు దేవుడికి వ్యతిరేకంగా ఎన్నో పొరపాట్లను చేశాం. మనల్ని క్షమించిన దేవుడు కూడా క్షమించబడాలనే ఆశయం మనకుండాలి. అప్పుడే మనల్ని దేవుడు దీవిస్తాడు.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# బుజ్జాయికి దెబ్బతగలకుండా..



పిల్లలు పాకుతున్నప్పుడు వాళ్లని ఎంతని ఆపుతాం. ఇల్లంతా తిరిగేస్తుంటారు. అలా ఏ మూలకో వెళ్లినప్పుడు కబోర్డ్, తలుపులు, కిటికీల కొనలు తగిలే ప్రాదం ఉంది. వెనక్కి పడినా తలకి బలమైన గాయమవుతుంది. అలాకాకండుడా చిన్నారుల తలకు ఈ హెడ్ ప్రొటెక్టర్‌ని పెడితే ఏ మూలకు వెళ్లినా దెబ్బ తగలకుండా కాపాడుతుంది.

# లక్నోసూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం



## ఏడుపరుగుల తేడాతో లక్నో జట్టు ఓటమి

**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఊహించని రీతిలో విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో కేవలం 136 పరుగుల లక్ష్యాన్ని అద్భుతరీతిలో కాపాడుకోగలిగింది. ఏడు పరుగుల తేడాతో గుజరాత్‌జట్టు గెలిచింది. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి 12 పరుగులు అవసరం కాగా మోహిత్‌శర్మ వేసిన లాస్ట్ ఓవర్‌లో రెండో బంతికి కెఎల్‌రాహుల్, మూడో బంతికి స్టొయినిస్‌లు ఔట్ అయిపోగా నాలుగో బంతికి బదౌని,ఐదో బంతికి దీపక్‌హుడాలు రనౌట్‌గా వెనుదిరిగారు. దాంతో ఓవరాల్‌గా చివరి ఓవర్‌లో లక్నో నాలుగుపరుగులే చేయగలిగింది.

సీజన్‌లో ఆరోమ్యాచ్ ఆడిన గుజరాత్‌కు ఇది నాలుగో గెలుపు కాగా ఏడో మ్యాచ్ ఆడిన లక్నో జట్టుకు ఇది వరుసగా మూడో ఓటమి కావడం గమనార్హం. 136 పరుగుల లక్ష్యఛేదనలో లక్నో సూపర్‌జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్ 68 పరుగులుచేసాడు. ఆతనికి ఓపెనర్ కెయిల్ మేయర్స్ 24పరుగులతో తోడుగా నిలిచాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకువచ్చిన కృనాల్ పాండ్య 23 పరుగులు చేసాడు. దాంతో 14.3 ఓవర్లు ముగిసే సమయానికి లక్నోటీమ్ రెండు వికెట్లనష్టానికి 106 పరుగులుచేసింది. కానీ అక్కడినుంచే గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ వచ్చారు. దాంతో కెఎల్‌రాహుల్ కనీసం స్ట్రైక్ కూడా రొటేట్ చేయలేకపోయాడు. అలాగే నికొలస్ పూరన్ ఏడు బంతుల్లో ఒకే ఒక్కపరుగుచేసాడు. సిక్స్‌కోసం వెళ్లి మళ్లీ మూల్యం చెల్లించాడు.

చివరి ఓవర్‌లో బదోని ఎనిమిది, స్టొయినిస్,దీపక్ హుడాలు నిరాశపరిచారు. కెప్టెన్ రాహుల్‌కూడా ఒత్తిడికి గురయి తొందరపడ్డాడు. దాంతో గెలిచే మ్యాచ్‌ని చేజేతులా లక్నో టీమ్ చేజార్చుకుంది. అంతకుముందు హార్ధిక్ పాండ్య 66 పరుగులు చేసాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్‌టీమ్ ఆరువికెట్ల నష్టానికి 135 పరుగులుచేసింది. కెప్టెన్ హార్ధిక్‌తోపాటు వికెట్‌కీపర్ వృద్ధిమాన్‌సాహా 47 పరుగులుచేసి చెప్పుకోదగిన స్కోర్లుచేసారు. లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్లలో స్టొయినిస్, కృనాల్ రెండేసి వికెట్లు తీస్తే మిశ్రా, నవీన్ ఉల్ హక్ చెరో వికెట్‌తీసారు.

# ఆర్సీబీని కలవరపెడుతున్న గోగ్రీన్ జెర్సీ

## నేడు చిన్నస్వామి స్టేడియంలో రాజస్థాన్‌తో పోటీ



**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో పడుతూ లేస్తూ ముందుకుపోతున్న రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మరో రసవత్తరపోరుకుసిద్ధం అవుతోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం సొంతమైదానంలో మ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. పంజాబ్‌కింగ్స్‌పై అద్భుత విజయం అందుకున్న ఆర్సీబీ అదేజోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించాలనుకుంటోంది. గోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఆర్సీబీ ఈమ్యాచ్‌లోగ్రీన్ జెర్సీలతో బరిలోకి దిగుతోంది. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, చెట్లపెంపకంపై అవగాహన కల్పించేందుకు ఆర్సీబీ గడచిన దశాబ్దాకాలంగా కృషిచేస్తోంది. 2011 సీజన్‌నుంచి ప్రతి ఏడాది ఒకమ్యాచ్‌ను గ్రోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ జెర్సీలతో ఆడుతుంది. టాస్‌సందర్భంగా ప్రత్యర్థి జట్టుకు ఒక మొక్కను బహుమతిగా ఇస్తుంది. మూడు సీజన్ల తర్వాత ఆర్సీబీ సొంత మైదానంలో గ్రీన్‌జెర్సీతో దిగుతోంది. 100శాతం రీసైక్లింగ్ చేసిన జెర్సీలనే ఆర్సీబీ ఈమ్యాచ్‌లో ధరిస్తోంది. ఈ గ్రీన్‌జెర్సీలతో ఆడిన మ్యాచ్‌ల్లో ఆర్సీబికి మంచి రికార్డులేదు. ఇప్పటివరకూ 12 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. 2015లో ఢిల్లీకేపిటల్స్‌తో జరిగిన ఒకమ్యాచ్ వర్షంతో రద్దయింది. 2011లో కొచ్చి టస్కర్స్‌తోజరిగిన తొలిగ్రీన్‌జెర్సీ మ్యాచ్‌లో ఆర్సీబి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. 2012లో ముంబయి ఇండియన్స్‌తో ఐదువికెట్ల తేడాతో ఓడింది. 2013లో పంజాబ్‌తోను, 2014లో చెన్నైతోను ఓటమి పాలయింది. 2016 సీజన్‌లో గుజరాత్ లయన్స్‌పై 144పరుగులతేడాతో గెలిచింది. 2017లో కెకెఆర్‌చేతిలోఓడిన ఆర్సీబీ 2018లో రాజస్థాన్, 2019లో ఢిల్లీకేపిటల్స్, 2020లో సిఎస్కే, 2021లో కెకెఆర్‌చేతిలో ఓటమి పాలయింది. గత ఏడాది సన్‌రైజర్స్‌తో జెరిగిన మ్యాచ్‌లో 67 పరుగుల తేడాతో గెలిచింది. రాజస్థాన్‌రాయల్స్‌తో ఆదివారం జరిగే మ్యాచ్‌లో గెలుస్తుందా లేక ఓటమి పాలవుతుందా అని ఫ్యాన్స్ కంగారుపడుతున్నారు.

## అరుదైన రికార్డు

# రాహుల్ సొంతం



**లక్నో:** ఐపిఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో 14 పరుగుల వ్యక్తిగ తస్కోర్‌వద్ద లక్నో సూపర్‌జెయింట్స్ కెఎల్‌రాహుల్ ఒక అరుదైన క్లబ్‌లోచేరాడు. రాహుల్ తన టీ20 కెరీర్‌లో ఏడువేల పరుగుల మార్కును అందుకున్నాడు. తన 210 మ్యాచ్‌ల కెరీర్‌లో రాహుల్ 42.42 సగటున ఆరుసెంచరీలు, 66 అర్థసెంచరీలసాయంతో ఈమార్కు సాధించాడు. ప్రపంచ క్రికెట్‌చరిత్రలో రాహుల్‌కు ముందు 40 మంది మాత్రమే టి20ల్లో ఏడువేల పరుగుల మైలురాయి అధిగమిం చారు. వీరిలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 44.14 సగటుతో ఒక్కడే రాహుల్‌కంటే మెరుగైన సగటుతో ఉన్నాడు. ప్రస్తుతం లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరుగు తున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్లుకోల్పోయి 135 పరుగుల నామమాత్రపు స్కోరుచేసింది. ఈమ్యాచ్ లోనే రాహుల్ అరుదైన రికార్డును సొంతంచేసుకున్నాడు. అలాగే ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నో కెప్టెన్ అరుదైన ఫీట్‌నుకూడా సాధించాడు. ఓపెనర్‌గా 50 ప్లస్‌స్కోరును ఎక్కువసార్లు నమోదుచేసిన మూడో ఆటగాడిగా రాహుల్ నిలిచాడు. రాహుల్ ఓపెనరుగా 34 సార్లు 50కిపైగా స్కోరు నమోదుచేసాడు. ఈ క్రమంలో గౌతమ్ గంభీర్ 34 సార్లు నమోదుచేస్తే ఆయన ప్లేస్‌ను బ్రేక్‌చేసి మూడోస్థానంలోకి వచ్చాడు. కాగా గంభీర్ ఇపుడు ఎల్‌ఎస్‌జికి మెంటార్‌గా ఉన్నాడు. మొదటిస్థానంలో ఢిల్లీక్యాపిటల్స్ డేవిడ్ వార్నర్ 57 సార్లు ఫిఫ్టీప్లస్‌స్కోరుచేసాడు. వార్నర్ తర్వాత 48సార్లు 50కిపైగా స్కోర్లుసాధించి రెండోస్థానంలో శిఖర్‌ధావన్ నిలిచాడు.



# వన్డేలపైనే ఫోకస్‌పెంచాలి

## మాస్టర్‌బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్

**ముంబయి:** వన్డే క్రికెట్‌లో బ్యాటర్ల పెత్తనమే నడుస్తోందని, బ్యాట్, బంతికిమధ్య సమతూకంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ పేర్కొన్నాడు. సోమవారం నాటికి 50వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా మాస్టర్ బ్లాస్టర్ విలేకరులతో మాట్లాడారు. టి20 మ్యాచ్ వేగంగా ముగుస్తోందని,మూడురకాల ఫార్మాట్లు భిన్నమైనవేనని కానీ ఇపుడు వన్డేలపై దృష్టిసారించాలని అన్నాడు. ఇందులో బ్యాట్ బంతికి మధ్య సమతూకం లేదని, ప్రస్తుత నిబంధనలు బ్యాటర్లకే మేలు చేసేలా ఉన్నాయని, రెండు కొత్త బంతులవల్ల రివర్స్ స్వింగ్ అనేదే లేకుండాపోయిందని బంతిరంగు మారడం, మృదువుగా మారడం లాంటిదీ లేదని, గతంలో బంతి రంగుమారడం వల్ల బౌలర్లకు లాభించేదని, మరోవైపు వలయం లోపల ఐదుగురు ఫీల్డర్లను మొహరించడంవల్ల స్పిన్నర్లు లైన్‌మార్చలేకపోతున్నారని ఓ ఆఫ్‌స్పిన్నర్ మిడిల్ స్టంప్‌లైన్‌లోనే బంతి వేయాల్సి వస్తోందన్నాడు. బౌలర్లు రక్షణాత్మకంగా మారిపోతున్నారని, కొన్ని సర్దుబాట్లు జరగాల్సి ఉందని సచిన్ అనానడు.

ఓ వన్డే మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున నాలుగు ఇన్నింగ్స్‌గా విభజించాలనే సూచనను ఆతడు మరోసారి ప్రస్తావించాడు. వన్డేను నాలుగు ఇన్నింగ్స్‌గా విభించాలని గతంలో పరిష్కారంసూచించానని, 50 ఓవర్ల ఈమ్యాచ్‌లో మొదట ఓ జట్టు 25 ఓవర్లు బ్యాటింగ్ చేయాలని, అనంతరం మరోజట్టు 25 ఓవర్లు బ్యాటింగ్ చేయాలని, ఆ తర్వాత ఎక్కడయితే మొదటిజట్టు బ్యాటింగ్ ఆగిందో అక్కడినుంచి తర్వాత 25 ఓవర్లను ఆటను కొనసాగించాలన్నాడు. చివరిగా రెండోజట్టు మళ్లీ బ్యాటింగ్‌చేయాలని ఇలా అయితే టాస్‌కు పెద్దగా ప్రాధాన్యం ఉండదని, మంచు ప్రభావం కూడా పెద్దగా ఉండదని సచిన్ చెప్పాడు. టెస్టు క్రికెట్‌పై అభిమానులకు మరింతగా ఉత్కంఠ పెంచాలంటే అన్నిరకాల పిచ్‌లపై మ్యాచ్‌లు ఆడాలని సచిన్‌సూచనలుచేసాడు.

# రిటైర్మెంట్ దిశగా ధోనీ సంకేతాలు



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహీంద్రసింగ్ దోనీకి ఆటగాడిగా ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ కావచ్చని చాలామంది ఫ్యాన్స్, క్రికెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఈసీజన్ ముగిసిన తర్వాత ధోనీకి బిసిసిఐ పెద్ద బాద్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనికూడా ప్రచారంఉంది. ఈనేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సిఎస్కే గెలిచిన తర్వాత ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. కెరీర్ చివరిదశలో తానుఉన్నానని అన్నాడు. ఆటను ఆస్వాదిస్తున్నానన్నాడు. ఈ సీజనే తనకు చివరిది అనేదిశగా ధోనీ సంకేతాలిచ్చాడు. ఈమధ్యనే రిటైర్మెంట్‌పై ధోనీ స్పందిస్తూ నిర్ణయం తీసుకోడానికి చాలా సమయం ఉందని, సిఎస్కే ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉందన్నాడు. నేను ఏదైనా చెబితే కోచ్‌ఒత్తిడికి లోనవుతాడని మహీ చెప్పాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ అనంతరం వ్యాఖ్యాత హర్షాభోగ్లేతోమాట్లాడిన ధోనీ తన వయసు గురించి ఆసక్తికరంగా మాట్లాడాడు. తనకు వయసు మీదపడిందన్నాడు. సన్‌రైజర్స్ కెప్టెన్ ఐడెన్‌మార్‌క్రమ్ క్యాచ్ అందుకున్నందుకుగాను తనకు బెస్ట్ క్యాచ్ అవార్డు ఇవ్వకపోవడంపై మహీ నిరాశచెందాడు.

# వాణిజ్య రంగంలో భారత్ భేష్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రపంచ దేశాల్లో భారత్ సత్సంబంధాలు పెరుగుతున్న వేళ వ్యాపార లావాదేవీలు కూడా భారీగానే జరుగుతున్నాయి. ఈ కారణాంగానే ప్రపంచ బ్యాంకు లాజిస్టిక్ పెర్ఫామెన్స్ ఇండెక్స్ 2023 జాబితాలో భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. 139 దేశాల ఈ సూచికలో 2018లో 48వ ర్యాంకులో ఉన్న భారత్, ఆరు స్థానాలు ఎగబాకి తాజా సూచికలో 38వ ర్యాంకుని సొంతం చేసుకుంది. సాఫ్ట్ అండ్ హార్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు టెక్నాలజీలోనూ గణనీయమైన పెట్టుబడులు పెట్టడం వల్ల భారత్ ర్యాంకులు మెరుగుపడేందుకు దారితీసింది. అంతర్జాతీయ షిప్‌మెంట్ 2013లో కూడా భారత్ ర్యాంకింగ్ గణనీయంగా మెరుగుపడింది. 2018లో 44వ స్థానంలోని భారత్, ఇప్పుడు 22కి చేరుకుంది. అలాగే లాజిస్టిక్స్ సామర్థ్యం, సమానత్వంలో కూడా 4 స్థానాలు ఎగబాకి 48వ ర్యాంక్‌కు చేరింది. ఇంకా టైమ్‌లైన్ల ర్యాంకింగ్స్ పరంగా కూడా భారత్ 17 స్థానాలు ఎగబాకి గణనీయమైన మెరుగుదలని సాధించింది. అదనంగా ట్రాకింగ్ అండ్ ట్రేసింగ్‌లో కూడా 3 స్థానాలను మెరుగుపరుచుకుని 38వ స్థానంలో నిలిచింది. దేశంలో ఒక దాని తర్వాత మరొకదాని డిజిటలైజేషన్, ముఖ్యంగా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో 70శాతం కంటే వేగంగా పోర్టులు అందుబాటులోకి వస్తుంటాయి. అలాగే భారత్‌లో గ్రీన్ లాజిస్టిక్స్ కోసం డిమాండ్ పెరుగుతోంది. వీటితో పాటు 75 శాతం షిప్పర్లు వెతుకుతున్న పర్యావరణ అనుకూలమైన పరిస్థితులు ఇండియాలో ఉన్నాయని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది.



# కొత్త వ్యాపారంలోకి రిలయన్స్!

**ముంబై, ఏప్రిల్ 22:** కొన్ని నెలలుగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ అనేక కొత్త వ్యాపారాల్లోకి వేగంగా విస్తరిస్తోంది. గతంలో ఎన్నడూ చూడని వేగంతో కొత్త వ్యాపారాలను కొనుగోలు చేస్తోంది. అయితే ఇప్పుడు అంబానీ తీసుకున్న నిర్ణయం టాటాలకు పెద్ద పోటీగా నిలవనుంది. బిలియనీర్ అంబానీ దేశంలో టాటాలు నిర్వహిస్తున్న స్టార్‌బక్స్‌తో పోటీ పడటానికి సిద్ధమవుతోంది. వివరాల్లోకి వెళితే బ్రిటిష్ శాండ్‌విచ్ అండ్ కాఫీ చైన్ 'ప్రెట్ ఎ మాంగర్' తాజాగా భారత మార్కెట్లోకి అడుగు పెట్టింది. టీ ఎక్కువగా తాగే దేశంలో కాఫీ వ్యాపారానికి చెందిన మొదటి స్టోర్‌ను ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లోని మేకర్ మ్యాక్సిటీలో ప్రారంభించింది. అయితే రిలయన్స్ రిటైల్ అనుబంధ సంస్థ రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్ ఫ్రాంచైజీ భాగస్వామ్యం కోసం గత యేడాది బ్రిటిష్ యజమానితో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తొలి యేడాది దేశంలో 10 'ప్రెట్ ఎ మ్యాంగర్' స్టోర్‌లను ప్రారంభించనున్నారు. తాజా ముడిపదార్థాలు, ప్రత్యేక రుచులను అందించాలని నిర్ణయించినట్లు రిలయన్స్ ప్రతినిధి వెల్లడించారు. ఈ బ్రాండ్ భారతదేశంలోని విమానాశ్రయాలపై దృష్టిపెడుతుందని గత యేడాది చెప్పారు. ఒప్పందం ప్రకారం రానున్న ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 100 ప్రెట్ ఎ మ్యాంగర్ స్టోర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే పోటీదారుగా ఉన్న టాటా స్టార్‌బక్స్ 30 నగరాల్లో 275 స్టోర్‌లను కలిగి ఉంది. 50శాతం వాటాతో అమెరికన్ కాఫీ చైన్ స్టార్‌బక్స్‌ను దేశంలో టాటాలు నడుపుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో టాటాలు కొత్తగా రికార్డుస్థాయిలో 50 స్టోర్లను ప్రారంభించారు. రిలయన్స్ తాజా నిర్ణయం దీర్ఘకాలంలో టాటాలకు పెద్ద పోటీని ఇవ్వనుంది.



# వాణిజ్యం

## 45% క్షీణించిన ఎస్ బ్యాంకు లాభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రైవేట్ రంగ ఎస్ బ్యాంకు శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 2023 జనవరి-మార్చి త్రైమాసికంలో నికరలాభం యేడాది ప్రాతిపదికన దాదాపు 45శాతం తగ్గిందని ఎస్ బ్యాంకు తెలిపింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో లాభం రూ.367.46 కోట్ల నుంచి రూ.202.43 కోట్లకు పడిపోయింది. ఇది యేడాది ప్రాతిపదికన 45శాతం క్షీణతను సూచిస్తుంది. ప్రస్తుత కాలంలో మొండి బకాయిలకు కేటాయింపులు పెరగడంతో లాభం తగ్గినట్లు బ్యాంకు పేర్కొంది. అయితే త్రైమాసికానికి నికర లాభం డిసెంబర్ 31, 2022తో ముగిసే మూడు నెలల కాలానికి రూ.51.52 కోట్లతో 293 శాతం పెరిగింది. నికర వడ్డీ ఆదాయం కూడా రూ.2,105 కోట్లకు పెరిగింది. ఇది క్రితం యేడాదితో పోలిస్తే 15.7 శాతం ఎక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బ్యాంకు మొత్తంఆస్తులు రూ.3,54,786.13 కోట్లుగా ఉన్నాయి. ఇది 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.3,18,220.23 కోట్ల నుంచి దాదాపు 11.49 శాతం పెరిగింది. బ్యాంకు ఆపరేటింగ్ కార్యకలాపాల ద్వారా నికర నగదు రూ.25,626.01 కోట్లుగా ఉంది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 8.47 శాతం ఎక్కువ. ఈ మార్చి త్రైమాసికంలో వడ్డీయేతర ఆదాయం 1,082 కోట్ల రూపాయలుగా ఉంది.

# బ్లూ టిక్ చందా నేను కడతా: మస్క్




**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** బ్లూ టిక్ కావాలంటే చందా కట్టాలనే విధానాన్ని ట్విట్టర్ అమల్లో పెట్టడంతో మన దేశంలో ఎంతో మంది సెలబ్రిటీలు బ్లూ టిక్ కోల్పోయారు. వీరంతా బ్లూ టిక్ కోసం ట్విట్టర్ నిర్దేశించిన మేర చందా చెల్లించలేదు. మన దేశంలోనే అని కాదు, ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలోనే యూజర్లు ట్విట్టర్ బ్లూ టిక్ చందాపై స్పందించలేదు. బిల్‌గేట్స్ కూడా బ్లూ టిక్ కోల్పోయారు. మన దేశంలో అయితే షారూక్ ఖాన్, విరాట్ కోహ్లీ ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద జాబితాయే ఉంది. అయితే కొందరు వ్యక్తులకు మాత్రం బ్లూ టిక్‌ను ట్విట్టర్ తొలగించలేదు. సరికదా వారి తరపున చందాని ట్విట్టర్ యజమాని అయిన ఎలాన్‌మస్క్ స్వయంగా చెల్లిస్తానని ప్రకటించారు. అమెరికా రచయితలు అయిన స్టీఫెన్ కింగ్, లెబ్రాన్ జేమ్స్ ఈ జాబితాలో ఉన్నారు. తాను ట్విట్టర్ బ్లూ టిక్ చందా కట్టబోనని జేమ్స్ లోగడే ప్రకటించారు. దీంతో కొందరు ప్రముఖులు ట్విట్టర్‌లోనే ఉండాలని కోరుకుంటున్న మస్క్ తాను వారి తరపున చందా చెల్లించాలని నిర్ణయించారు. నా ట్విట్టర్ అకౌంట్ బ్లూ టిక్‌కు సబ్‌స్క్రైబ్ అయినట్లు సూచిస్తోంది. కానీ నేను ఎలాంటి చందా చెల్లించలేదు. నేను ఫోన్ నంబర్ ఇచ్చినట్లు ట్విట్టర్ అకౌంట్ చెబుతోంది. కానీ నేను ఇవ్వలేదు అంటూ స్టీఫెన్ కింగ్ పోస్ట్ చేశారు. దానికి మీకు ఆహ్వానం, నమస్తే అని మస్క్ రిప్లయ్ ఇచ్చారు.

# క్యాంపస్ నిర్మాణం నిలిపివేసిన గూగుల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** ఆదాయాలు తగ్గుతున్న తరుణంలో ఖర్చుల కట్టడికి గూగుల్ విశ్వప్రయత్నాలే చేస్తోంది. గూగుల్ తాజాగా శాన్ హోసే నగరంలో తలపెట్టిన ఓ భారీ క్యాంపస్ నిర్మాణాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ కాంట్రాక్ట్ చేజిక్కించుకున్న సంస్థకు గూగుల్ నుంచి ఎటువంటి సమాచారం అందకపోవడంతో నిర్మాణం ప్రస్తుతానికి అటకెక్కినట్లే అని ఈ వ్యవహారంతో గూగుల్ భారీ క్యాంపస్ నిర్మాణం నిలిపివేత సంబంధం ఉన్న వర్గాలు వ్యాఖ్యానించాయి. డౌన్ టౌన్ వెస్ట్ పేరిట గూగుల్ భారీ క్యాంపస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం 82 ఎకరాల్లో నేలను చదును చేసి నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేసింది. ఈయేడాది చివర్లో పనులు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ భవంతి నిర్మాణపనులను చేజిక్కించుకున్న నిర్మాణసంస్థకు తదుపరి చర్యలపై గూగుల్ నుంచి ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం అందలేదు. కాగా గతేడాది చివరి త్రైమాసికంలో గూగుల్ ఆదాయం, రాబడులు సంస్థ అంచనాల కంటే తక్కువగానే నమోదయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో గూగుల్‌కు ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంలో కోత పడింది. ఈ క్రమంలోనే ఖర్చులు తగ్గించుకునేందుకు గూగుల్ నానా యాతనా పడుతోంది. ఉద్యోగులను తొలగించడంతో పాటూ మిగిలిన వారికిఆఫీసుల్లో ఇచ్చే అనేక సౌకర్యాలకు కత్తెరవేసింది. ఈ యేడాది నియామకాల్లోనూ ఆచితూచి వ్యవహరిస్తామని కూడా ప్రకటించింది.




# సుందర్ పిచాయ్‌కి రూ.1850 కోట్ల పారితోషికం




**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ 2022 సంవత్సరానికి గానూ 226 మిలియన్ డాలర్లు అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1850 కోట్లకు పైమాటే పారితోషికం అందుకున్నారు. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. కంపెనీలో సగటు ఉద్యోగి వేతనంతో పోలిస్తే ఇది 800 రెట్లు ఎక్కువగా ఉండడం విశేషం. ఇక గత మూడేళ్లుగా పిచాయ్ స్థిరంగా 2 మిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుకుంటున్నట్లు కంపెనీ తెలిపింది. అయితే ఆర్థిక మాంద్యం భయాలతో గూగుల్‌లో పెద్ద సంఖ్యలో లేఆఫ్‌లు చేపడుతున్న వేళ, పిచాయ్ ఈ స్థాయిలో పారితోషికం అందుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఖర్చు నియంత్రణలో భాగంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఆల్ఫాబెట్ ఈ యేడాది జనవరిలో ప్రకటించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంస్థలో ఉన్న మొత్తం ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఆల్ఫాబెట్ ఈ యేడాది జనవరిలో ప్రకటించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంస్థలో ఉన్న మొత్తం ఉద్యోగుల్లో ఇది 6 శాతం కావడం విశేషం. దీంతో ఉద్యోగులు నిరసన బాటపట్టారు. ఈ నెల ఆరంభంలో లండన్ కార్యాలయం నుంచి గూగుల్ ఉద్యోగులు వాకౌట్ చేశారు.

# దేశంలోనే మొట్టమొదటి లిథియం ఇయాన్ ప్లాంట్ ప్రారంభం..

**బెంగళూరు, ఏప్రిల్ 22:** లాగ్ 9 మెటీరియల్స్, బెంగళూరుకు చెందిన నానోటెక్నాలజీ కంపెనీ జక్కూర్‌లో వారి మొట్టమొదటి స్వదేశీ లిథియం-ఇయాన్ బ్యాటరీ సెల్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సదుపాయం ఎలక్ట్రిక్ వాహనాల కోసం అలాగే యుపిఎస్, బ్యాకప్ పవర్ సిస్టమ్స్ వంటి స్టాటిక్ అప్లికేషన్‌ల కోసం సెల్‌లను ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ వారి సెల్‌లు మెరుగైన శక్తి సాంద్రతలు, తగ్గిన సామర్థ్య నష్టాలు, తక్కువ ప్రాసెసింగ్ సమయాలను కలిగి ఉంటాయని పేర్కొంది. సెల్‌లు ఇతర పోల్చదగిన కణాల కంటే 52శాతం చిన్నవిగా ఉంటాయని, ప్యాకేజింగ్ సామర్థ్యాలను కూడా మెరుగుపరుస్తాయని వివరించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో లాగ్ 9 వారి సెల్ పోర్ట్‌ఫోలియోలో రెండు రకాల సెల్‌లను వివిధ కెమిస్ట్రీలతో కలిగి ఉంది. ఎల్‌టిఏ (లిథియం టైటానెట్ ఆక్సైడ్), ఎల్ఎఫ్‌పి (లిథియం ఫెర్రో ఫాస్ఫేట్) ప్రదర్శించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14